ఆంధ్రసచిత్రవారపత్రిక



31-3-72

50 పైసలు



19 ఏళ్ల అందాల టెలివిజన్ తార జూలీక్రాస్త్‌వెయిట్

ఉత్తరాలు

కథలు

మందపాటి సత్యం వ్రాసిన 'జీరో' కథ బాగుంది. 'ఈ దేశం చదువుకున్న వాళ్లకీ, విజ్ఞానవేత్తలకీ కాదు మాస్టారూ—' నిజం.

జక్కంపూడి కృష్ణమూర్తి, (వేడంగిపాలెం.)

*

మీరు 10—3—72 ఆంధ్రసచిత్రవార పత్రికలో ప్రచురించిన సత్యం మందపాటి గారి 'జీరో' కథచదివాము. ఒకచోట రచయిత 'ఆకాశవాణి తెలుగు ప్రోగ్రాం లాంటి బ్రతుకూ—జీవితంలో దెబ్బలూ' అని వ్రాయుటలో వారి ఉద్దేశ్యము?

గోపీకాంత్, (రేపల్లె)

* * *

'సఖికి సలహాలు' కథ బాగా వుంది. ఒక ప్రక్క సలహాలిస్తూ, మరొకప్రక్క కుటుంబ నియంత్రణ జ్ఞాపకం చేస్తూ రచయిత గారు చాలా బాగా వ్రాసేరు.

రాక అప్పారావు, (బొబ్బిలి)

* * *

నిజంగానే ప్రజలలో, ప్రభుత్వోద్యోగులలో కుత్సిత భావాలున్నంత కాలం రామానుజంలు, ఘోరానాలు, విశ్వనాథాలు (జీరో) మరెందరోవిజ్ఞాన ఖనులు పొట్ట చేత పట్టుకొని సరిహద్దులుదాట వలసినదే. ఇది ఇలాగే కొనసాగితే మనం సాధించా లనుకున్న ప్రగతికి అర్థంలేదు. ఆ ప్రగతి కాస్తా తిరోగమిస్తుందేమో కూడా!

—వై. నగధరశర్మ. (చేగొమ్మ.)

* * *

ఇచట మనుష్యులను కొనవచ్చు అన్న కథలో రామలింగంలాంటివాళ్ళకు, నరసయ్య మాష్టారు లాంటి వాళ్ళు తమకేమాత్రం (వ్యా, వ్యా) పనికి రాని వాళ్ళలా కనిపిస్తారు కాని వారి పనితనంవల్లనే తామీరోజు ఇలా ప్రయోజకులమయ్యామన్న జ్ఞానం వుండదు

—వేమవరపు డి. యస్. వి. ప్రసాదు (తల్లంపాడు.)

* * *

10—3—72 పత్రికలో ప్రచురించిన జీరో కథ చదివాను. రచయిత శ్రీ మందపాటి సత్యంగారికి సాధన్య వాదాలు. నేను ఎప్పుడూ ఇంతవరకు ఉత్తరాలు శీర్షికకి ఉత్తరాలు రాయ లేదు. ఇదే మొదటిసారి. కారణం శ్రీ సత్యంగారికథే. ఆయన రోజుల్లో చదువుకున్నవారు ఉద్యోగం కోసం పడేపాట్లు కథలో వర్ణిస్తుంటే అది అంతా నాకు ఎక్కడా కథలాగా తోచలేదు. పూర్తిగా యదార్థం అనిపించింది. నాకసలు నిజంగా కథలు చదివే అలవాటు గూడా లేదు. ఇంట్లో మా అమ్మగారు చూసి నన్ను చదవమని కోరింది.

ఇకముందు కూడా సత్యం గారిలాంటి యువ రచయితలకు మీ పత్రిక ప్రోత్సాహం ఇస్తుందని తలుస్తాను.

—యస్. వి. యస్. యం. శాస్త్రి, (ఎం.ఎస్.సి.) + ఎడిషనల్ క్వాలిఫికేషన్ నిరుద్యోగి (మచిలీ పట్టణం.)

ముఖచిత్రం

ఉగాది సంచికకి గోనిశెట్టిగారు వేసిన వర్ణ ముఖచిత్రము కళ్ళకు కట్టినట్టు ఉంది.

—లతీఫుద్దీన్ అహమద్ (సుల్తానాబాద్)

* * *

శ్రీ గోనిశెట్టి గారి అందమైన ముఖచిత్రంతో వెలువడిన ఈవారం పత్రిక నన్నెంతో ఆకర్షిం చింది. ఈ ఏడాది సినిమా బాలట్ ఫలితాలు సంతృప్తి కరంగాను వున్నాయి.

—ఎస్. రామచంద్రరావు (బరంపురం.)

* * *

ఉగాది సంచిక ముఖచిత్రం చాలా ఆకర్షణీ యంగా వుంది. 71 సినిమా బాలట్ ఫలితాలు న్యాయంగా వున్నాయి.

——యస్. కనకారావు, (పర్లాకిమిడి.)

ఉగాది సంచిక

'ఉగాది సంచిక' అనివేశారు కాని ఏమీ ప్రత్యేకత కనుపించలేదు. ముఖచిత్రంలో మాత్రం ఉగాది శోభ ఉట్టిపడుతోంది.

ఎస్. ఎస్. కె. ప్రసాదరావు, (చిట్టివేలి)

* * *

మీ ఉగాది 'పచ్చడి' అతి సాదాగా ఉంది.

——ఉదయ్ (కాకినాడ.)

సినిమా బాలెట్

మీరు నిర్వహిస్తున్న సినిమా బాలట్‌లో ఈ సంవత్సరం (71) కూడా, ఉత్తమ నటుడుగా ఎన్నికయిన పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారికి మీ పత్రిక ద్వారా నా హృదయపూర్వక అభినందన ములు తెలియచేసుకుంటున్నాను.

సుంకర రామారావు, (యలమంచిలి)

* * *

మా బాలట్‌లో విజేతలందరికీ నా అభినందనలు.

—కె. రంగనాథకుమార్ (గుల్బర్గా.)


* * *

ఉగాది ప్రత్యేకసంచిక కోసం ఎదురు చూచిన మాకు నిరాశ కలిగించారు. కథలు ఎక్కువగా వెయ్యలేదు వేసినవి చప్పగా వున్నవి. సంచికలో తృప్తిని కలిగించినది ఒక్క ఫిలిం బ్యాలట్ మాత్రమే. అక్కినేని గారు ఉత్తమనటుడుగా రావడం మాకు చాలా సంతోషం కలిగింది

—సి. మేరి అంజలినా, టి. మేరి సుశోభన, టి. మరియ సుశీల, టి మరియ జ్యోతి, (కర్నూలు)

ఉతికే బిళ్ల
డెటర్జెంట్ శక్తితో నిండినది





డెట్ డెటర్జెంట్ ఉతికే బిళ్ల

సబ్బు కంటె 50%
ఎక్కువ బట్టలను ఎక్కువ
తెల్లగా ఉతుకుతుంది
—మంచి నీళ్లు లేక ఉప్పు నీళ్లతో

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు :

ప్రచురణకి స్వీకరింపబడని తమ వ్రాతప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాతప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులుమాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతోగాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాత ప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు ·

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పిపంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీల పయిన ఉన్న వ్రాతప్రతులే నవలల కింద పరిగణింప బడుతాయి.

కార్టూన్లు:

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము. కాని, వాటి విషయమయి ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్లు పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

ఉత్తరాలు

71 సినిమా బాలట్ ఫలితాలు అన్నీ బాగున్నవి కాని కొన్ని చిత్రాల్లో నాయకుడుగా వేసిన శోభన్‌బాబు ఇంకా సహాయ నటుడుగా ఉండడము విచారించ దగ్గ విషయమే.

——మిస్ లత, మిసెస్ విజయ్, మిస్ విద్యా, మిస్ సుశీల. (పార్వతీపురము)

* *

ప్రేక్షకులకో చాలెంజ్, విశ్వనాథం మధుసూదనరావు!
కూర్చిన బాణీలతో రంజిలజేయు కే. వి. మహాదేవన్!
వైవిధ్య నటసామ్రాట్—నాగేశ్వరరావు!
విద్దెలరాణి—ఆ 'వాణి,' నటనలోరాణి ఈ వాణిశ్రీ!
తగ్గినా చిత్రాలసంఖ్య, పాపులారిటీ పెంచుకొనే శోభన్ బాబు!
సింగికి అందం—చంద్రుని కళ, తెరకు అందం—చంద్రకళ!
ఏనవ్వినా, ఏడ్చినా—కనపడగానే అందర్నీ నవ్వించే రాజబాబు!
తెలుగుదనం నిండిన రంగుల వనంలో విహరించిన దసరా బుల్లోడు!

—ఎ. వి. ఆర్. ప్రసాద్ రెడ్డి (గుంటూరు)

సినిమా

25—2—72 ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రముఖ నటుడు నాగేశ్వరరావుగారు విజయవాడ అప్సర థియేటర్ ప్రారంభోత్సవ మీటింగులో సెక్సు చిత్రాలను, దంద్వార్థ పాటలను విద్యావంతులు పెద్దలు ప్రోత్సహించుచున్నారని అన్నారని మీరు ప్రచురించారు.

"సుడి గుండాలు", "మరో ప్రపంచం" ఈయన నిర్మించిన సందేశాత్మక చిత్రాలను పెద్దలు, విద్యావంతులు ఆదరించారని ఈయన మరిచారేమో! "తడిసీ నీ తెల్లకోక తపా తపా మన్నది' "లా లా నా రాజా!" "మొదట పెగ్గులో మజా" మొ. పాటలతో అర్ధనగ్న దృశ్యాలతో ఈయన నటించారు! వాటిని ఈ నటుడు ప్రోత్సహించుచున్నారు. సెక్సు చిత్రాలను, వాటిలోని పాటలను బహిష్కరించమని ప్రజలకు చెపుతూ అలాంటి సన్నివేశాలలోనే ఈ నటుడు నటిస్తున్నారు!

మల్లెల విజయకుమార్, పెండెం కోటయ్య, షేక్ సర్దార్, (విజయవాడ).

ఊమెన్ కార్టూన్

ఆంధ్ర సచిత్రవారపత్రికలో పాఠకులందరూ చదవాల్సిన శీర్షికలు రెండే రెండు వున్నాయి. వాటిలో మొదటిది ,ఊమెన్ కార్టూన్, రెండవది ,ఉత్తరాలు. ఈ ఉత్తరాలు చదువుతే మా పత్రిక విలువ తెలిసిపోతుంది. చాలాకాలానికి మోహన్ కుమార్‌గారి 'సిగ్నేచర్' పత్రికలో కనిపించింది.

టిల్లా సూర్యప్రకాశ్, (మద్రాసు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 31-3-72
శ్రీ విరోధినామ సం॥ చైత్రమాసం॥ బ॥ విదియ

సంపుటము : 65 సంచిక : 32

స్థాపితము:
1908

సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి. మద్రాసు - 1


విడిప్రతి వెల 50 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	31·20
6 మాసముల చందా	15·60
3 మాసముల చందా	7 80

విషయసూచిక

ముఖచిత్రం. నటి జమున



బ్రేకులులేని కారా! ఇదీ ప్రతిపక్షం లేని మన ప్రజాస్వామ్యాన్ని గుర్తుకి తెసున్నది!
అదోగే పోయిందే కానీ అంతం కాలేదు
వోటరు
ఇక నుంచి మనం మూడవ తరగతిలో ప్రయాణం చేద్దాం
పైతరగతుల రైలు చార్జీల పెంపు
మళ్లీ మీకు వోట్లు వేశాము.
ఇక మీ వాగ్దానాలని
మీరు నిలబెట్టుకోవాలి

1972 ఎన్నికలు: ఫలితాలు

దేశంలో 16 రాష్ట్రాలలోను, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోను ఎన్నికలు ముగిసి, దాదాపు ఫలితాలు గూడా తెలిశాయి. శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం క్రింద కొత్త కాంగ్రెస్ దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రబలం అయిపోయింది కొత్త కాంగ్రెస్ పరిస్థితి అనుమానగ్రస్తంగా వున్న రాష్ట్రాలలో గూడా ఆ పార్టీ సంపూర్ణమైన మెజారిటీ సాధించింది. బీహార్‌లోను, మైసూర్‌లోను, గుజరాత్‌లోను, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లోను కొత్త కాంగ్రెస్ విజయం సంశయగ్రస్తం అని విశ్లేషకులు భావిస్తూ వచ్చారు పంజాబు విషయంలో గూడా ఇదేవిధంగా మాట్లాడారు మధ్యప్రదేశ్ కష్టమైన రాష్ట్రం అన్నారు ఇప్పుడు ఈ అన్ని రాష్ట్రాలలోను కొత్త కాంగ్రెస్‌ది పైచేయి అయిపోయింది. ఒక్క గోవాలోమాత్రం కొత్త కాంగ్రెస్ ఏమీ చేయలేకపోయింది.

కొత్త కాంగ్రెస్ బలంగావున్న రాష్ట్రాల సంగతి సరే ప్రతిపక్షాలు బలంగావున్న రాష్ట్రాలలో ఆ పార్టీలు ఈ కొత్త కాంగ్రెస్ ప్రవాహం ముందు కొట్టుకుపోవడమే కొంత విచిత్రంగా కన్పిస్తుంది కొత్త కాంగ్రెస్ నాయకత్వం దేశస్థితిని, వేరు వేరురాష్ట్రాలలో పరిస్థితిని మదింపు చేసినట్లు, ఎన్నికలలో తగిన ఉపాయాలను నిర్ణయించుకోవడంలో, పార్టీ ప్రణాళికలను రచించుకోవడంలో, ఆ పార్టీలవారు తూగలేకపోయినారా? దళిత వర్గాల ఉద్ధరణం విషయం అన్ని పార్టీలలో సామ్యంగానే వుంది అభ్యర్థుల విషయంలో గూడా పెద్దగా ఉన్న కొత్త విశేషాలు ఏమీ లేవు. కాబట్టి కొత్త కాంగ్రెస్ ఈ విజయానికి, ప్రతిపక్షాల అపజయానికి కారణం ఎక్కడో ప్రస్తుతం అంతు పట్టడంలేదు ఈ విషయాన్ని రాజకీయ విశారదులు చర్చించవలసి వుంటుంది.

అయితే ఇక్కడ ఒక్క విషయంమాత్రం చెప్పుకోవలసివుంది ఈ ఎన్నికలకుముందు దేశం ఒక తీవ్ర యుద్ధాన్ని ఎదుర్కొన్నది. ఆ యుద్ధంలో దేశం అంతా ఒక్కటియై ప్రభుత్వానికి అండగా నిలిచింది. ఆ యుద్ధంలో దేశానికి విజయం లభించింది. కేంద్రంలో అధికారంలోవున్న ప్రభుత్వానికి ఆ విజయం సాధించిన గౌరవం దక్కడం పరిపాటి. ప్రతిపక్షం వారు గూడా యుద్ధ సమయంలో కేంద్ర నాయకత్వాన్ని వేనోళ్ళ పొగడివున్నారు. ఆ వెంటనే ఈ ఎన్నికలు జరగడంతో అంతమేరకు తక్కిన పక్షాలు కుతిలపడిపోయినాయి. ఈ విషయాన్ని అంగీకరించక తప్పదు.

అదీగాక కొన్ని కొన్ని ప్రతిపక్షాలు అధికారంలోనికి వచ్చిన సందర్భాలలో వాని పరిపాలన తీరుగాని, వారిమధ్య కలయిక, సంఘటనలుగాని సరిగ్గా పనిచేయలేకపోయినాయి. ఏ పార్టీకి ఆ పార్టీలో తగాదాలే గాక, ఆ సంఘటనలలో పార్టీలు గూడా వివాదాలు పడటం పరిపాటి అయిపోయింది. ఈ స్థితిలో కొత్త కాంగ్రెస్ నాయకులు స్థిర ప్రభుత్వవాదాన్ని, ఏకపక్ష ప్రభుత్వవాదాన్ని లేవదీయడానికి, జనంలో దానిని అవిరళంగా ప్రచారం చేయడానికి వీలు చిక్కింది. అంటే, అందుకు ప్రతిపక్షాలలో ఏ పక్షానికి ఆ పక్షం తమను తామే నిందించుకోవలసి వుంటుంది.





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తిరిగి ఎన్నికైన శ్రీ పి. వి. నరసింహారావు

అయితే ఈ ఫలితాలు విజ్ఞులలో కొంత ఆందోళనను కలిగిస్తున్నాయంటే అందుకు గూడా కారణం కన్పిస్తున్నది. ఎందుచేతనంటే కొత్త కాంగ్రెస్‌లో కొత్తవారి సంగతి ఎట్లావున్నా, ఇతర పార్టీలనుంచి వచ్చి ఈ పార్టీలో చేరినవారు బహుళంగా వున్నారు. పార్టీ మార్పిడులు కొత్త కాంగ్రెస్‌కు అనుకూలంగా పని చేసినంతగా ఇంకో పార్టీకి పని చేయలేదు. అనగా అదివరకు ఇతర పార్టీలలోవుండి, ఎన్నికలలో నెగ్గుతూ వచ్చిన వారే, ఇప్పుడు కొన్ని సందర్భాలలో ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు కావడమూ, నెగ్గడమూ జరిగింది. అంత మేరకు కొన్ని అవతలి పార్టీలు దెబ్బతినిపోయినాయి.

ఈ విషయాన్ని ఇట్లా వుంచినా, కొత్త కాంగ్రెస్ ఆలోచనా వ్యవస్థలో వచ్చినమార్పు కూడా ఆందోళన కల్గించేదిగా వుంది. అది పార్టీ వ్యవహారాలలో ప్రజాస్వామ్యధోరణి తగ్గి, ఏకపక్ష ఏకాకార ధోరణి పెరగడం. ఈ ఎన్నికలకుముందు, ఎన్నికలలో ఒక్క విషయం స్పష్టమై కన్పిస్తున్నది. అది ఏమనగా కాంగ్రెస్‌లో రాష్ట్ర నాయకత్వం యొక్క, స్థానిక నాయకత్వంయొక్క ప్రాముఖ్యం, ప్రాబల్యం అంటూ రహితం అయిపోయినాయి. పార్టీ కేంద్ర నాయకత్వం అత్యంతము ప్రబలమవుతూ, పార్టీ రాష్ట్ర నాయకత్వం, ముఖ్యమంత్రులుగూడ వట్టి ఉత్సవ విగ్రహాలవటుగా పరిణమించడం జరుగుతుందా అని అనిపిస్తున్నది. అనగా ఇక్కడ కేంద్ర, రాష్ట్ర నాయకత్వ ప్రాబల్య నిష్పత్తి అన్నది రహితం అయి, ఏకాకారపు నాయకత్వంపైనుంచి క్రిందికి వ్యాపిస్తూ, అక్కడ రాష్ట్ర, కేంద్ర సమస్యల అంతరాన్ని, సీమలను చెరిపివేస్తున్నది. ఇది కొత్త కాంగ్రెస్ అగ్ర నాయకత్వమూ రాష్ట్ర నాయకులూ గూడా ఆలోచించుకో వలసిన విషయమేగాక, దేశం గూడా ఆలోచించుకోవలసిన విషయం అవుతున్నది.

(ఆంధ్రపత్రిక 15—3—72)







నెం. 94 : 16 క్లూలు (తెలుగు తర్జుమా)

1. విజ్ఞానంయొక్క అన్వేషణ సత్యాన్వేషణయై వున్నది. మరియు ఆ యన్వేషణకు పూనుకొన్న జనులకు ఏ ప్రవృత్తి / వాస్తవితయొక్క ఏ క్షేత్రమున్ను సర్వదా గుప్తమై యుండజాలదు.

2. ఏ సభ్యతయొక్క మంచి మోటు ప్రమాణం దాని గౌరవ గ్రంథములు / ఒప్పందములు యొక్క స్పష్టత మరియు పవిత్రతయై వున్నది.

3. తమ పురాణవాదత / ప్రక్రియను ధ్వంసపరచే యోచనలను ఎదుర్కొనే రక్షణ గోడను మానవ హృదయం సృష్టించును.

4. చట్టశాసనము సర్వాధిక్యతను గలిగియుండవలెనంటే అది సామాజిక సమానత / సురక్షారంగమందు అధికోత్సాహంతో పనిచేయవలెను.

5. జనులవలెనే ప్రభుత్వములు బహుశా అస్తిత్వమును, శాంతిని చాలా ప్రియంగా కొనవచ్చును.

6. మనము విజ్ఞానమయ జగత్తునందు నివసిస్తున్నాము మరియు యథార్థత / ధర్మంయొక్క నిరంకుశాధికారంవల్ల పాలింపబడుచున్నాము.

7. దాన్ని ప్రేరేపించే ఏ విశ్వాస భవిష్యత్తును పొందకుండా మనము 20వ, శతాబ్దము వరకు చేరుకున్నాము.

8. మనము ఇప్పుడున్న రీతిగా మనలను మన మానవత/సమాజం పెద్ద పరిధిలో నియమించింది. దానిని మార్పుగా మనము అంతా సంయుక్తరూపంగా సృష్టింతుము.

9. విధ్వంసనానికి అసమంజసమైన ఇచ్ఛ వున్నప్పటికీ మానవజాతి ఎన్నటికీ ధ్వంసపరచజాలని విషయం ఒకటున్నది మరియు ఇది దాని అస్తిత్వమందలి ఐక్యభాగమైనటువంటి స్వంత ఆదర్శవాదత/ఆశావాదతయై వున్నది.

10. తర్కముకంటె ఇంకా ఎక్కువగా మనము ప్రవృత్తి/అంతర్జ్ఞానము వల్ల జీవించుచున్నాము.

11. స్మరణ / ధన నష్టం నిజంగా కేవలం ఒక్కటే. స్వయం చెడ్డ కష్టం కాదు చాని ఇతరమైన వాటన్నిటికీ జనకం కూడా.

12. అన్ని విధములైన మర్యాదలు రివాజు అను పారమైన నైతిక/సామాజిక శాసనములై యున్నవి.

13. ప్రపంచం సభ్యత్వమైనదని మనము నమ్ము/నటించుచున్నాము. మరియు ఇంకనూ అప్పుడప్పుడు ధ్వంసక యుద్ధములు సంభవించుచున్నవి.

14. ఏ ఇతర ప్రపంచమేగాక మన సంకల్పాను నిజం [illegible] ప్రపంచం కూడ ఏ మాత్రమూ యథార్థతా / పవిత్రతా పూర్ణం కానేరదు.

15. మనుష్యుడు కేవలం అంధకారం వల్లనే జీవించజాలడు. మోక్షం/అస్తిత్వం నిమిత్తం అతనికి వెలుగు (జ్ఞానం) యొక్క ఒక కిరణం కావలసియే యుండవలెను — అంటే ఒక్క కిరణం.

16. జనులు అన్యోన్యంగా నిష్కాపట్యంతో సంభాషింప సాహసించే యడల ప్రపంచంలో నూరు సంవత్సరాలు నేడు మొదలుకొని చాలా తక్కువ దుఃఖం / మాధుర్యం వుంటుంది.

16 CLUES

(1) The quest for certainty is the quest of science, and no domain of ACTIVITY/ACTUALITY whatever can be permanently shut off from those who pursue that quest.

(2) One fair rough criterion of any civilization is the clearness and sanctity of its CLASSICS/CONTRACTS

(3) The human mind forms a defensive wall against thoughts which would destroy its CONSERVATISM/MECHANISM.

(4) If law is to rule supreme, it must work more enthusiastically in the sphere of social EQUALITY/SECURITY.

(5) Governments, like men, may buy EXISTENCE/PEACE too dear.

(6) We live in a world of science and are ruled by a dictatorship of FACT/FAITH.

(7) We've reached the twentieth century without finding a FAITH/FUTURE to inspire it.

(8) We are largely made what we are by our HUMANITY / SOCIETY, which in turn is shaped by all of us collectively.

(9) There is something that mankind can never destroy in spite of an unreasoning will to destruction, and this is its own IDEALISM/OPTIMISM, that integral part of its very being.

(10) We live even more by INSTINCT/INTUITION than by logic

(11) Loss of MEMORY/MONEY indeed is not only the worst pain in itself but it is the parent of all others.

(12) Manners of all kinds are MORAL/SOCIAL disciplines built upon custom.

(13) We PRESUME / PRETEND the world's civilized, and yet every now and again some murderous war breaks out.

(14) No other world but the world which our will builds up can have REALITY/SANCTITY at all.

(15) Man could not live by darkness alone, one point of light he must have for SALVATION / SURVIVAL. one point of light.

(16) If people would dare to speak to one another unreservedly, there would be a good deal less SORROW/SWEETNESS in the World a hundred years hence.

ఎంచుకొనే స్వేచ్ఛ

మీరు 3 కూపనులు మాత్రమే పంపిన యెడల, మీ యిచ్ఛమేరకు మీరు గ్రూప్ 'ఏ' (మినిక్విజ్) గాని, గ్రూప్ 'బి' (ఛాయిస్‌క్విజ్) గాని యెన్నుకొనవచ్చును. మీరు 3 కంటే యెక్కువ కూపనులు పంపినయెడల, మీరు మీ యిచ్ఛమేరకు అన్నీ మినిక్విజ్ (గ్రూప్ 'ఏ') లేక అన్నీ ఛాయిస్‌క్విజ్ (గ్రూప్ 'బి') లేక మీరుకోరు దామాషాన మినిక్విజ్ (గ్రూప్ 'ఏ') మరియు ఛాయిస్‌క్విజ్ (గ్రూప్ 'బి') యెన్నుకోవచ్చును. ఉదాహరణకు మీరు 12 కూపనులు పంపిన యెడల, అందులో మీరు 4 మినిక్విజ్ (గ్రూప్ 'ఏ') లేక 4 ఛాయిస్‌క్విజ్ (గ్రూప్ 'బి') లేక 1 మిని + 3 ఛాయిస్ లేక 2 మిని + 2 ఛాయిస్ లేక 3 మిని + 1 ఛాయిస్ మీ యిష్టప్రకారము యెన్నుకొనవచ్చును. వేరు వేరు ఎంట్రీ ఫారములను ఉపయోగించుచూ, ఉపయోగింపని కూపనులనురద్దుచేయండి.

గమనిక

ఇవి కొటేషనులు. రచయితల పదములే యిందుకు సరియైన సొల్యూషనులు. రచయితల పేర్లు, పుస్తకములు, పేజీ నెంబర్లు తేదీ 9—4—72 గల లిట్‌క్విజ్ వీక్లీలో ప్రచురింపబడును. ఇందుకు సంబంధించిన అధికారపూర్వకమైన సొల్యూషన్ కూడా తేదీ 9—4—72 గల ఆంధ్రప్రభ మరియు సండే స్టాండర్డు నందు ప్రచురింపబడును. బహుమతిపట్టీ లిట్‌క్విజ్ వీక్లీలో ప్రచురింపబడును. అడ్వాన్సు 16—4—72, ఫైనల్ 23—4—72, సంగ్రహం— సండే స్టాండర్డ్ 23—4—72. ఇందుకై 10 పైసలు, స్వంత అడ్రసు గల పోస్టుకార్డు మీ ఎంట్రీలతో పంపిన ప్రకటింపబడిన వెంటనే సొల్యూషన్ మీకు పంపబడును.

ప్రస్తుతపు లిట్‌క్విజ్ వీక్లీ కాపీ అడిగి, ఉచితంగా పొందండి.

ఏజంట్లు : క్యాష్ రసీదులు, ఎంట్రీ ఫారములు లిట్‌క్విజ్ వీక్లీ ఈ ఏజెంట్లువద్ద లభిస్తున్నవి :

మద్రాసు : స్టార్ న్యూస్ ఏజన్సీ, 186, బ్రాడ్వే కార్నర్.

విజయవాడ : శ్రీనివాస్ ఏజన్సీస్, ఏలూరు రోడ్డు, గవర్నరుపేట.

హైదరాబాద్ : సెవెన్ సీస్, (ఫోన్· 48180) 25, బహదూర్ పుర కాలనీ.

లిట్‌క్విజ్ నెం. 94 అధికార ఎంట్రీ ఫారము

మొత్తము బహుమతి: రు. **1,15,000/—** ఆఖరు ముగింపు తేదీ **5—4—72** బుధవారం

ADDRESS: LITQUIZ No. 94, ALANKAR, BALARAM STREET, BOMBAY-7.

గమనిక:—1. ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. 2. ఒక కూపను మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి. 3. ఎంట్రీ రుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండి పొందిన M. O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. 4. I.P.O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 94, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

(A)

MAIN	Re. 1	1	Re. 1	2	Re. 1	3
1	ACTIVITY	ACTUALITY	ACTIVITY	ACTUALITY	ACTIVITY	ACTUALITY
2	CLASSICS	CONTRACTS	CLASSICS	CONTRACTS	CLASSICS	CONTRACTS
3	CONSERVA-	MECHANISM	CONSERVA-	MECHANISM	CONSERVA-	MECHANISM
4	EQUALITY	SECURITY	EQUALITY	SECURITY	EQUALITY	SECURITY
5	EXISTENCE	PEACE	EXISTENCE	PEACE	EXISTENCE	PEACE
6	FACT	FAITH	FACT	FAITH	FACT	FAITH
7	FAITH	FUTURE	FAITH	FUTURE	FAITH	FUTURE
8	HUMANITY	SOCIETY	HUMANITY	SOCIETY	HUMANITY	SOCIETY
9	IDEALISM	OPTIMISM	IDEALISM	OPTIMISM	IDEALISM	OPTIMISM
10	INSTINCT	INTUITION	INSTINCT	INTUITION	INSTINCT	INTUITION
11	MEMORY	MONEY	MEMORY	MONEY	MEMORY	MONEY
12	MORAL	SOCIAL	MORAL	SOCIAL	MORAL	SOCIAL
13	PRESUME	PRETEND	PRESUME	PRETEND	PRESUME	PRETEND
14	REALITY	SANCTITY	REALITY	SANCTITY	REALITY	SANCTITY
15	SALVATION	SURVIVAL	SALVATION	SURVIVAL	SALVATION	SURVIVAL
16	SORROW	SWEETNESS	SORROW	SWEETNESS	SORROW	SWEETNESS

(B)

MAIN	Re. 1	1	Re. 1	2	Re. 1	3	FREE
1	ACTIVITY	ACTUALITY	ACTIVITY	ACTUALITY	ACTIVITY	ACTUALITY	
2	CLASSICS	CONTRACTS	CLASSICS	CONTRACTS	CLASSICS	CONTRACTS	
3	CONSERVA-	MECHANISM	CONSERVA	MECHANISM	CONSERVA-	MECHANISM	
4	EQUALITY	SECURITY	EQUALITY	SECURITY	EQUALITY	SECURITY	
5	EXISTENCE	PEACE	EXISTENCE	PEACE	EXISTENCE	PEACE	
6	FACT	FAITH	FACT	FAITH	FACT	FAITH	
7	FAITH	FUTURE	FAITH	FUTURE	FAITH	FUTURE	
8	HUMANITY	SOCIETY	HUMANITY	SOCIETY	HUMANITY	SOCIETY	
9	IDEALISM	OPTIMISM	IDEALISM	OPTIMISM	IDEALISM	OPTIMISM	
10	INSTINCT	INTUITION	INSTINCT	INTUITION	INSTINCT	INTUITION	
11	MEMORY	MONEY	MEMORY	MONEY	MEMORY	MONEY	
12	MORAL	SOCIAL	MORAL	SOCIAL	MORAL	SOCIAL	
13	PRESUME	PRETEND	PRESUME	PRETEND	PRESUME	PRETEND	
14	REALITY	SANCTITY	REALITY	SANCTITY	REALITY	SANCTITY	
15	SALVATION	SURVIVAL	SALVATION	SURVIVAL	SALVATION	SURVIVAL	
16	SORROW	SWEETNESS	SORROW	SWEETNESS	SORROW	SWEETNESS	

BIG-MINI ONE COUPON **FREE** WITH EACH MAIN COUPON

94	FREE	1	FREE	2	FREE	3
1	ACTIVITY	ACTUALITY	ACTIVITY	ACTUALITY	ACTIVITY	ACTUALITY
2	CLASSICS	CONTRACTS	CLASSICS	CONTRACTS	CLASSICS	CONTRACTS
3	CONSERVA-	MECHANISM	CONSERVA-	MECHANISM	CONSERVA-	MECHANISM
4	EQUALITY	SECURITY	EQUALITY	SECURITY	EQUALITY	SECURITY
5	EXISTENCE	PEACE	EXISTENCE	PEACE	EXISTENCE	PEACE
6	FACT	FAITH	FACT	FAITH	FACT	FAITH
7	FAITH	FUTURE	FAITH	FUTURE	FAITH	FUTURE
8	HUMANITY	SOCIETY	HUMANITY	SOCIETY	HUMANITY	SOCIETY
9	IDEALISM	OPTIMISM	IDEALISM	OPTIMISM	IDEALISM	OPTIMISM
10	INSTINCT	INTUITION	INSTINCT	INTUITION	INSTINCT	INTUITION
11	MEMORY	MONEY	MEMORY	MONEY	MEMORY	MONEY
12	MORAL	SOCIAL	MORAL	SOCIAL	MORAL	SOCIAL

BIG-MINI ONE COUPON **FREE** WITH EACH MAIN COUPON

94	FREE	1	FREE	2	FREE	3
1	ACTIVITY	ACTUALITY	ACTIVITY	ACTUALITY	ACTIVITY	ACTUALITY
2	CLASSICS	CONTRACTS	CLASSICS	CONTRACTS	CLASSICS	CONTRACTS
3	CONSERVA-	MECHANISM	CONSERVA-	MECHANISM	CONSERVA-	MECHANISM
4	EQUALITY	SECURITY	EQUALITY	SECURITY	EQUALITY	SECURITY
5	EXISTENCE	PEACE	EXISTENCE	PEACE	EXISTENCE	PEACE
6	FACT	FAITH	FACT	FAITH	FACT	FAITH
7	FAITH	FUTURE	FAITH	FUTURE	FAITH	FUTURE
8	HUMANITY	SOCIETY	HUMANITY	SOCIETY	HUMANITY	SOCIETY
9	IDEALISM	OPTIMISM	IDEALISM	OPTIMISM	IDEALISM	OPTIMISM
10	INSTINCT	INTUITION	INSTINCT	INTUITION	INSTINCT	INTUITION
11	MEMORY	MONEY	MEMORY	MONEY	MEMORY	MONEY
12	MORAL	SOCIAL	MORAL	SOCIAL	MORAL	SOCIAL

FREE AFTER 3 MAIN (&3 BIG-MINI) COUPONS

MINIQUIZ

ACTIVITY	ACTUALITY	PRESUME	PRETEND
CLASSICS	CONTRACTS	REALITY	SANCTITY
CONSERVA-	MECHANISM	SALVATION	SURVIVAL
EQUALITY	SECURITY	SORROW	SWEETNESS

FREE AFTER 3 MAIN (&3 BIG-MINI) COUPONS

ChoiceQuiz

Pick any **4** clues you feel you have correctly solved in your **3**rd coupon and indicate them in the adjacent corresponding blank spaces with 'yes' tick-marks (✓). If all your **4** choices prove correct you share the Choicequiz prize of **Rs. 10,000.**

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/— ఈ పూర్తి ఎంట్రీ ఫారము ఫీజు రు. 6/— M. O. రసీదు / I.P.O. / లిట్‌క్విజ్ క్యాష్ రశీదు ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం........

నెం. 95 ఫారములు పొందుటకై దీనిని పూర్తి చేయండి.

FULL NAME..

....

ADDRESS..

....

....

POST..............................DIST..................................

94 (AsVP)

ఇంగ్లీషులో పెద్ద అక్షరాలలో వ్రాయండి.

FULL NAME..

....

ADDRESS..


....

....

POST..............................DIST..................................

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

చెర



దమ్మత మరిసంజీవరావు

న్యాయం సాయం కోరింది. బలం అన్యాయంవేపు మొగ్గు చూపింది. ఆ గర్వంతో అన్యాయం అక్రమాలను కొన సాగిస్తున్నది. అసహాయుల ఆక్రందనలు గాలిలో కలిసిపోతున్నాయి.

ప్రజాస్వామ్యం టాంకుల క్రింద పడి నలిగి పోతున్నది. తూటాలు రాజ్యం ఏలు తున్నాయి. గుళ్ళు గుండెల గుండా దూసుకు పోతున్నాయి.

ప్రతిఘటనలు లేకపోలేదు. ప్రతి పాదనలు రోజురోజుకూ ఎక్కువవుతూనే ఉన్నాయి. అయినా— రాక్షసత్వం పెరిగి పోతూంది. అమాయకుల నిండు ప్రాణాలు బలి అవుతూనే ఉన్నాయి.

అందరికీ గుండెల్లో భయం. మన సుతో కసి. కానీ— అసహాయత.

నియంతకూ ప్రజలకూ మధ్య భీకర పోరాటం సాగుతుంది. ఇది అనాదిగా వస్తు న్నదే.

పల్లెలు కూలి పోతున్నాయి. పట్ట ణాలు ధ్వంసం అయిపోతున్నాయి. మంచీ - చెడూ అన్న విచక్షణ ఏనాడో చచ్చి పోయింది.

వీరులూ . . . .

విజ్ఞులూ . . . .

విద్యార్థులూ . . .

అందరూ ఆహుతై పోయారు.

పరువంలోఉన్న పడతులు పరువు పోగొట్టుకొంటున్నారు. భీరువులు ఓకరా కారం పాదాల క్రింద తలదాచుకుని అడుగు లకు మడుగులొత్తుతూ జీవచ్ఛవాల్లా బ్రతుకు తున్నారు. పౌరుషం ఉన్నవారు పంజాదెబ్బ తిని నేల కొరుగుతున్నారు.

ఇదీ ఆ దేశ పరిస్థితి.

అదే బంగ్లాదేశ్.

అది బంగ్లాదేశ్‌లో మారు మూలపల్లె. పట్నానికు వందమైళ్ల దూరంలో ఉంది. ప్రకృతి రామణీయకతకు ప్రసిద్ధి గాంచిన ప్రదేశం అది. విషవాయువులు ఇంకా ఆ పల్లెను సోకలేదు. ప్రళయానికిముందు ప్రశాంతతలా ఉందక్కడి పరిస్థితి.

సుదూరంనుంచి తుపాకులు పేల్చిన శబ్దం వినబడుతూనే ఉంది. అప్పుడప్పుడు విమానాలు పెద్ద శబ్దం చేస్తూ పోతు న్నాయి. ప్రకారవ్యూగం ఆ గ్రామం దరి

దాపుల కెప్పుడు వస్తుందో నని ప్రాణాలర చేతో పట్టుకుని ఉన్నారు. ఏ క్షణాన ఏ మవుతుందో ఎవరూ వూహించలేక పోతున్నారు.

కొందరప్పుడే ఇల్లు విడిచి పారిపోయారు. మిగిలినవారు దేవుడిమీద భారం వేశారు. ధన్ . . . . . దూరంగా పెద్ద శబ్దం. బాంబు పడ్డ శబ్దం వెనువెంటనే మరికొన్ని చప్పుళ్ళు. ఇవన్నీ ఒక్కసారిగా ఆమె ఆలో చనల కంతరాయం కలిగించాయి. ఉలిక్కి పడిందామె. బయటకు వచ్చి చూసింది. అందరూ భయాందోళనలతో బయటకు వచ్చారు. ఎవరూ మాట్లాడ లేదు. మొహాలు చూసుకున్నారు. కాసేపు గడిచింది. శబ్ద మణిగింది. అందరూ లోపలి కెళ్ళిపో యారు.

ఒకసారి చుట్టూ పరికించి చూసిం దామె. జరుగుతున్న ఘోరానికి సాక్ష్యు లుగా దూరాన కొండలు. పచ్చిక పచ్చి నెత్తురు చవి చూస్తోంది. చీకటి ఇంకా పూర్తిగా పరుచుకో లేదు. మసక మసగ్గా ఉంది. పది రోజుల క్రితం సందడితో లొక్కిసలాడిన గ్రామం ఈనాడు నిర్జ నంగా పడి ఉంది. జరుగరానిది ఎప్పుడు జరుగుతుందో అని ఎదురు చూస్తున్నారు.

'ఇక్కా ఎలా ఉందో? అసలు రెండు రోజులుగా తన దగ్గర ఉన్న ట్రాన్సిస్టర్ పలకట్లేదు. తన భర్త, కొడుకు ఏమ య్యారో?' తన వాళ్ళు జ్ఞాపకం వచ్చే సరికి ఆమె కళ్ళు నీళ్ళతో నిండాయి.

'తనను ప్రాణపదంగా ప్రేమించే భర్త తన కోసం ఎంత ఆందోళన పడుతున్నాడో.. కొడుకు. నాలుగేళ్ళ పసివాడు. ఎప్పుడూ అమ్మా అని వెంట తిరిగేవాడు. తనకోసం ఎంత తల్లడిల్లి పోతున్నాడో? అసలు ఉన్నాడో . . . . ఛ . . . . ఛ . . ఎంత పాడు ఆలోచన. అందరూ క్షేమంగా ఉంటారు. తనులేదూ?

ఆమె కారోజు జ్ఞాపకం వచ్చింది. అవుట్‌డోర్ షూటింగ్‌కని పదిరోజుల క్రితం తనీ వూరు వచ్చింది. ఇక్కడి ప్రకృతిని చూసి తను ఎంతగానో మురిసి పోయింది. సినిమాతార వచ్చిందని పల్లె ప్రజంతా సంబర పడింది. మధ్యాహ్నం పన్నెండు గంటల వేళ షూటింగు జరుగు తోంది. చూడ్డానికి చాలా మంది వచ్చారు.

తను పచ్చికలో పాట పాడుతూ గెంతు తోంది. ఇంతలో పెద్ద గొడవ జరిగింది. అందరూ పరుగెత్త సాగారు. ఒకరి స్థితి మరొకరికి అవసరం లేకుండా గమ్యం తెలీకుండా పరుగెడు తున్నారు. ఏం జరి గిందో ఎవరూ మాట్లాడట్లేదు. భయ ముతో బిక్కచచ్చిపోయారు. డైరెక్టర్ మొదలుకొని క్లాప్‌బాయ్ వరకూ అందరూ పారిపోయారు. తన సంగతి ఎవరూ పట్టించు కోలేదు. ఎవరికివారే యమునాతీరే అన్న ట్టుంది పరిస్థితి. ఆఖరికి ఒకర్ని అడి గింది. అతను పరుగెత్తుతూ జవాబు చెప్పాడు. "వస్తున్నారు . . . ఆ దుర్మా ర్గులు . . ఆ పాక్ . . ము . . కొడు కులు. . . . ఛూ . . . మీరూ పారి పొండి". గుండె ఆగినంత పనయింది తనకి. ఎవరెవరు ఎటు పోయారో తెలీదు. తను ఊరివేపు పరుగు తీసింది.

పరుగెత్తి . . . అలిసిపోయి . . తలుపు తెరిచిఉన్న ఇంట్లోకి జొరబడింది. లోపల ఎవరూ లేరు. ఆశ్చర్యం వేసింది. మళ్ళీ తనలో తనే అనుకుంది. అందరూ పారి పోయారేమో. అవును . . . పారిపోయుం టారు. తను ఇక్కడ ఉండవచ్చు కొన్ని రోజుల వరకూ . . . . కానీ . .— వాళ్ళు వస్తే . . . దాని . . . అందరితోపాటే తనూ . . . కొద్దిగా ధైర్యం వచ్చింది. ఇల్లంతా పరీక్షగా చూసింది. రెండే గదులు . . . అందులో ఒకటి వంటగది. వంట పాత్రలు అన్నీ ఉన్నాయి. తీసిచూసింది. వంట చేసింది చేసినట్టే ఉంది. జరిగిన గొడవకి అందరూ తినకుండా పారిపోయా రేమో. అదృష్టవశాత్తూ ఎవరూ రాలేదు. డబ్బాలన్నీ తీసి చూసింది. బియ్యం, పప్పూ, ఉప్పు . . . అన్నీ ఉన్నాయి. అప్పటికి

ఆకలి తెలిసి వచ్చింది. మిగిలినవేవీగుర్తుకు రాలేదు వీధి తలుపు వేసివచ్చి కంచం పెట్టుకుని అవురావురుమని తినేసింది. ఆ తర్వాత ఒళ్ళు తెలీకుండా నిద్రపోయింది. మళ్ళీ రాత్రి అయింతర్వాత ఎప్పుడో మెలుకువ వచ్చింది. మిగిలిన అన్నం మళ్ళీ ఆకలిని తినేసింది. మళ్ళీ నిద్ర. ఈ పది రోజులిలా ఇదే కార్యక్రమం.

ఒకసారి నిట్టూర్చింది. లోపలికి వచ్చి తలుపు వేసింది. విరిగిపోయిన అద్దంలో మొహం చూసుకుంది. మొహం వాడిపోయి ఉంది. తైల సంస్కారంలేని జుట్టు. మాసిపోయిన చీర. షూటింగ్ మేకప్ ఏనాడో పోయింది. ఇప్పుడు తనని ఈవిధముగా చూస్తే 'తార' అని ఎవరూ అనుకోరు. ఆ . . . అదే కావాలి తనకు. తనను నటి అని ఎవరూ గుర్తు పట్టకూడదు. మామూలు పల్లె పడుచులా ఉండాలి. మట్టి చేత్తో ఒకసారి మొహం మీద రాసుకుంది. మొహంమీద, చెంపల మీద మట్టి. తృప్తిగా నవ్వుకుంది.

మళ్ళీ ఆలోచనలు.

ఇంతలో తలుపు మీద దబదబమని చప్పుడు. భయపడుతూ తలుపు తీసింది. ఎదురుగా ఎవరో స్త్రీ. ఒగురుస్తూ ఉంది. "అమ్మా . . . వాళ్ళు వచ్చారు . . . అప్పుడే పదిమందిని . . . ." వెళ్ళిపోయింది.

భయంతో గుండె దడదడ లాడింది. తను వాళ్ళకు దొరికిపోతే . . . అబ్బ . . . ఇంకేమయినా ఉందా . . . . వూహించుకోలేక పోయింది. . . . అంతకంటే చావు నయం . . . కానీ . . . ఎలా . . . వాళ్ళు ప్రతి యిల్లూ వెతుకుతారు. ఇంతలో ఏదో ఆలోచన స్ఫురించింది. తలుపు దగ్గరగా వేసి గడియ పెట్టింది. మూలనున్న సునపం తీసుకుని వెనుకవేపు గోడను బద్దలు కొట్టసాగింది. మట్టి గోడ కావటం మూలాన ఎక్కువ కష్టపడకుండా ఆమె బయటకు వెళ్ళ గలిగినంత దారి ఏర్పడింది. మెల్లిగా అందులోంచి బయట పడింది. . . . వెనుక నీరులేని కాలువ. అవతల అంతా ఎండిపోయిన జొన్నచేలు.

తుపాకీల మోత . . . బూట్ల చప్పుళ్ళు. వెర్రిగా కేకలు . . . హాహాకారాలు . . . ఆర్తనాదాలు అన్నీ వినిపిస్తున్నాయి.

కాలువదాటి జొన్నచేలో కనపడకుండా దాక్కుంది. కొద్దిగా తలెత్తినా ఆమెకంతా కనిపిస్తుంది. . . . ఆ యింటి తలుపు బద్దలు కొట్టారు. లోపలంతా వెదికారు. "ఛ . . . పిరికి వెధవలు పారిపోయారు . . వీళ్ళ రాజ్యం ఏలాత్రట!" వెళ్ళిపోయారు పిచ్చిగా నవ్వుతూ. వాళ్ళు వచ్చింది నలుగురు. నలుగురి చేతుల్లోనూ ఆయుధాలు. గంట గడిచింది. సద్దు మణిగింది. మెల్లిగా లేచింది. ఇక తనీ వూళ్ళో ఉండి లాభం లేదు. ఎక్కడి కెళ్ళాలి? గమ్యం లేకుండా కాలిదారంబడి నడవసాగింది. చీకటి చిక్కపడింది. దారి సరిగ్గా కనిపించడంలేదు. మెల్లగా . . . అడుగులో అడుగువేస్తూ . . . . చప్పుడు కాకుండా నడవసాగింది. . . . భయం లేదని నిర్ధారణ చేసుకున్న తర్వాత చెట్టుకింద గడ్డి మీద పడుకుంది. అలసిపోయిన శరీరానికి తొందరగానే నిద్దర పట్టింది.

తెల్లగా తెల్లవారింది. మళ్ళీ నడక. ఆకలి . . . బావి . . . . మంచినీళ్ళు ... మళ్ళీనడక . . . ఉనికి ఇంకొకరికి తెలీకుండా . . . .

ఎవరో చేయి పట్టుకుని లాగినట్టయింది. తిరిగి చూసింది. ముగ్గురు పళ్ళికిలించి నవ్వారు. తను ఎవరిచేతికి చిక్కకూడదనుకుందో వాళ్ళచేతిలో పడింది. తన గతేంకాను. భయంతో ఒణికి పోసాగింది.

"ఏయ్! ఎవర్నువ్వు?"

"ఈ పక్కనే . . . . మా పల్లె . . ."

ఒకడు పరీక్షగా చూస్తూ దగ్గరగా వచ్చి, మొహంమీది ముంగురులు సవరిస్తూ "ఇది ... ఈవిడ . . 'తార'లా ఉంది . . ." అన్నాడు.

ఆమె గుండెల్లో రాయి పడింది. తనెవరో తెలిస్తే ఇంకేమయినా ఉందా?

"అదెవరు?" మరొకడు.

"అదా . . . . అది . . . సినిమా యాక్టర్ . . ."

"అదిక్కడెందుకుంటుంది. . . . ఎవత్తయితేనేం . . . వయసులో ఉంది. . .. చాలు . . . తీసుకురండి దాన్ని . . ."


అతను వాళ్ళిద్దరికీ అధికారిలా ఉన్నాడు. ఆమెను అతనికి అప్పగించారు.

కుడి భుజానికున్న తుపాకి ఎడంవేపుకి మారింది. సిగరెట్టు కిందపడేసి రెండు చేతులూ బలంగా భుజాల మీద వేశాడు.

"నన్ను వదిలిపెట్టు. నీకు పుణ్యముంటుంది. నీకు చెల్లెలు లాటిదాన్ని..."

జవాబుగా నవ్వేడు. చేతులు మరింత బిగిసుకున్నాయి. మిగిలిన ఇద్దర్నీ ఉద్దేశిస్తూ, "మీరిద్దరూ . . . బాగా వెనక్కి వెళ్ళండి . . . ఇటు చూడకుండా . . "

వాళ్ళిద్దరూ మొహాలు చూసుకుని, నవ్వుకుని వెళ్ళిపోయారు.



ఆమెను మరోవేపుకి లాక్కు వెళ్ళాడు. 'ఇక్కడ బావుంది' తనలోతనే అనుకున్నాడు. "ఇసుక మెత్తగా ఉంటుంది కదూ . . . ." నవ్వాడు. తుపాకి కింద పడేసి ఆమె మీదికి పులిలా లంఘించాడు. ఆమె పెనుగులాడ సాగింది. అరిస్తే ఎవరు సాయంవస్తారు? అతను చీర లాగుతున్నాడు. చీరకుచ్చిళ్లను రెండు చేతుల్తో గట్టిగా పట్టుకుంది. ఫర్‌మని చిరిగింది చీర. చిరుగరానిచోట . . . అసహ్యంగా . . ఆమె శరీరంమీద ఆమెకే అసహ్యంవేసేలా చిరిగింది. అతను ఆకలిగా చూస్తూ ఆమె మీదకి ఉరికాడు. కిందపడి పోయిందామె. నలిగిపోతోంది. కోసంతో పిడికిలి మూసుకుంది. పిడికిట్లో గుప్పెడు ఇసుక. . . . క్షణంలో మెరుపులాటి ఆలోచన. . . . బలాన్నంతా కూడ దీసుకుని . . . ఒకసారి చేయివిసిరింది. . . . సరీగ్గా కళ్లలోకి . . . అతడి కళ్లనిండా ఇసుక . . . 'అబ్బా' అతనిబాధ . . . పట్టు సడిలింది. ఆమె బయటపడింది. మెరుపులా తుపాకి అందుకుంది. కళ్ళు మూసుకుని గురిపెట్టింది. వరుసగా నాలుగ్గుళ్ళు అతని గుండెల్ని చీల్చాయి. కిక్కురుమనకుండా పడిపోయాడతను. ఇసుక ఎర్రబడింది.

తుపాకి వదిలి పరుగు లంకించుకుంది. పరుగు . . . . ఒకటే పరుగు . . . పరుగులాటి నడక . . . . నడక . . . ఆయాసము . . . విశ్రాంతి . . . మళ్లీ పరుగు.

చీకటి పడ్తూండగా ఏదో వూరు చేరింది. చిన్నది కాదు. పెద్ద వూరే. బస్సులు . . . కార్లు . . .దుకాణాలు అన్నీ ఉన్నాయి. అందరి కళ్ళు ఆమె మీద ఉన్నాయి. పళ్లికిలింపులు . . .కళ్ళు అర్పటాలూ... చేతులు రాసుకోటాలూ . . . అన్నీచూసింది మగాళ్ళ మాపులన్నీ ఒకేమాదిరిగా కనిపించాయి. సాధ్యమయినంత చీకట్లో నడవ సాగింది.

నడుస్తూ బట్టలకొట్టుముందు ఆగింది. చీరలన్నీ కుప్పగా పోసిఉన్నాయి. అన్నీ రంగురంగుల చీరలు. ఎర్రవీ . . .నల్లవీ . . . తెలుపువీ . . . పువ్వుల చీరలూ . . . అన్నీ రకాలూ ఉన్నాయి. . . . లోపల అంతా హడావిడిగా ఉన్నారు. ఏదో బేరం తెగక గట్టిగా వాదించుకుంటున్నారు. చుట్టూ చూసింది. ఎవరూ గమనించటంలేదు. మెల్లిగా వో చీర తీసుకుని అక్కడ్నించి తప్పుకుంది.

చీకటిచాటున చీర కట్టుకుంది. అప్పటికి గాని ఆమెకు తనెక్కడున్నానన్న ఆలోచన రాలేదు. 'ఇదేవూరు?' అందరూ హిందీలో మాట్లాడుతున్నారు. బెంగాలీ

చాలా తక్కువ. దారిన పోతున్న ఎవరినో అడిగింది. జవాబు విని చాలా సంతోషించింది. తనున్నది ఇండియాలో. ఇక తనకేం భయంలేదు.

ఖాళీగాఉన్న అరుగుమీద నిశ్చింతగా నిదురపోయింది. తెల్లవార్తూ ఉండగా పోలీసులు వచ్చి లేపిన తర్వాతగాని ఆమెకి మెలుకువ రాలేదు.

చీర

* * *

కోర్టునిండా జనం. చీర దొంగిలించిన చిన్నదాన్ని చూడాలని చాలామంది వచ్చారు. ఆమెను చూసి గుసగుసలాడుకొంటున్నారు. మేజిస్ట్రేటు వచ్చి బల్లమీద చప్పుడు చేసింతర్వాత గాని గుసగుసలు ఆగిపోలేదు.

ఆమె బోనులో నుంచొని ఉంది. ఆమె కట్టిన రంగులచీర ఇంకా మాసిపోలేదు.

"చీర దొంగిలించావని నీ మీద ఆరోపణ. దీనికి నీ సమాధానం."

గొంతు సవరించుకుంది. "యువరానర్! నేను చీరను దొంగిలించిన మాట మాత్రం వాస్తవమే. దానికి ఏ శిక్షయినాసరే సంతోషంగా అనుభవిస్తాను. కానీ . . . నేను ఏ పరిస్థితుల్లో నేరం చేశానో మీరు తెలుసుకోవాలి. స్త్రీకి ముఖ్యమయినది శీలం. ప్రాణంపోయినా సరే ఆమె తన మానాన్ని కాపాడుకోవాలి. అందుకు నేను ఒక చిన్న దొంగతనం మాత్రం చేశాను. నేను అప్పుడు కట్టుకున్న చీర పోలీసువారి అధీనంలో ఉంది. అది కట్టుకున్న ఆడది తన శరీరాన్ని ఎంతవరకు కప్పుకోగలుగుతుందో కోర్టువారే నిర్ణయించాలి. పయిగా ఈ దొంగతనం నేను చేయకపోతే నా మీద ఎన్నో అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగేవని మీరు గమనించాలి.".

కోర్టులో కలకలం బయలు దేరింది. ఆమెను విడిచిపెట్టమని అందరూ అర్రుస్తున్నారు.

ఒకసారి మేజిస్ట్రేటుగారు సాలోచనగా ఆమెవేపు చూశారు. "నీ పేరు?"

"తార"

"భర్త పేరు?".

చెప్పింది.


"నివాసం?"

"ఢక్కా. బంగ్లాదేశ్!"

'షెట్‌హార్ట్ష్' అందరూ గట్టిగా అరిచారు.

మేజిస్ట్రేటుగారు మరి మాట్లాడలేకపోయారు.

ఫ్లాష్‌బల్బులు క్షణంసేపు వెలిగి ఆరిపోయాయి.




వింత బెదిరింపు!

ఢిల్లీ కల్‌కాజీకి చెందిన సన్యాల్ అనే ఆయన కూతుర్ని లెఫ్టినెంట్ విజయ్‌కుమార్ సూరి అనే అతను వివాహం చేసుకుంటానని ఆయనతో చెప్తే సన్యాల్ గారు సుతరామూ ఇష్ట పడలేదట. 12వ తేది సాయంత్రం విజయకుమార్ సన్యాల్ గారింట్లో ప్రవేశించి, తాను వివాహం చేసుకోదలచినఅమ్మాయి చెల్లెలు గదిలో జొరబడి, గదితలుపులు లోపలకు వేసి, ఆమెను చంపుతానని బెదిరించాడట. ఆమె వేసిన కేకలు విన్న చుట్టుపక్కల వారు పోలీసులకు తెలియ పరిస్తే వారొచ్చి తలుపు విరకొట్టి సూరిగారెస్టు చేశారట— ఇంతకీ ఆ విజయకుమార్ సూరి పెళ్ళి వెళ్ళి తాను వివాహం చేసుకోదలచిన అమ్మాయి చెల్లెల్ని భయపెట్టడం ఏమిటి? దీని భావమేమి తిరుమలేశా!!

పేకాటలో పేచీ

బెంగళూరు అమ్మసంద్రానికి చెందిన 23 ఏళ్ళ



సయ్యద్‌గఫూరు తన స్నేహితులతో దబ్బెట్టి పేకాడుతుండగా వహీద్ అనే అతనితో పోట్లాట వచ్చిందట. పోట్లాట చూస్తుండగానే రూపాం తరం పొంది, వహీద్ కత్తితో గఫూర్ని పొడిచిచంపి పారిపోయాడట. దబ్బాట తగునా!

పట్టపగలు ఒంటరిగా ఉన్న పడతి హత్య

బెంగళూరు మల్లేశ్వరం మహమ్మడీయన్ రెండో బ్లాకులో నివసిస్తున్న సయ్యద్ దావూద ఖాన్ అనే ఆయన భార్య దారుణాతి దారు ణంగా హత్య చేయబడిందట. దావూద్‌ఖాన్ వ్యాపార నిమిత్తం ఊళ్లోకి వెళ్ళాడట. ఆయన కూతురు 18 ఏళ్ళ మల్లిక బసవంగుడిలోవున్న కాలేజీకి వెళ్ళిందట. ఇంట్లో ఒంటరిగా దావూద్ ఖాన్ భార్య మున్నిద్ ఉన్నీసా వున్నాదట. అప్పుడు పట్టపగలు 3—30 గంటలకు ఎవరో తలుపు తట్టేసరికి ఆమె గమ్మున తలుపు తీసిందట.

ఒక వారం విపరీతం ఫాలాక్షుడు

వెంటనే కొంతమంది ఇంట్లోకి జొరబడి, ఆమె నోట్లో గుడ్డకుక్కేశారట. చేతులూ కాళ్ళూ విరిచి కట్టేశారట. అయినా ఆమె పెనుగులాట మానక పోయేసరికి కత్తితో ఆమెను తూట్లు తూట్లుగా పొడిచి చంపి, ఆమె వంటిమీదనగలతో పాటు చేతికందినవన్నీ పట్టుకు చక్కాపోయారట.

* * *

త్రిచూరులో 47 ఏళ్ళ శంకరన్, ఆయన భార్య పారుకుట్టి, కుమారుడు 24 ఏళ్ళ చంద్రన్ ముగ్గురూ విషం త్రాగారట. ఆసుపత్రిలో చికిత్స ప్రారంభమయ్యేలోగానే పారుకుట్టి చని పోయిందట. మిగతా తండ్రీ కొడుకుల స్థితి గందరగోళంగా వుందట.

ఎడబాటు ఎరుగని జంట!

'మేమెన్నడూ విడిగావుండలేదు. ఒకే పక్కలో హాయిగా పడుకుంటాము.' అని ఫ్రాన్సిస్‌హెన్రీ, జోసఫ్ హెన్రీ తమ 72 వ సంవత్సరపు వివా హోత్సవంలో అన్నారట. వీరు 1900 సంవత్స రంలో వివాహం చేసుకున్నారట. 'ఆమెను 1898లో ఓ చర్చిలో చూశాను. నాకు సరయైన జోడి అని అనుండే అనుకున్నాను. అప్పుడామెకు 15 ఏళ్ళు కూడా లేవు. ఆనాటినుంచీ.. మాపెళ్ళినాటినుంచీ నేటి వరకూ మేం ఒకళ్ళ నొకళ్ళు వదలి ఎన్నడూ వుండలేదు. యస్పెట్స్ ట్రూ' అన్నాడటాయన.



సంగీతం పాడే కొత్త యంత్రం!

సోవియట్ రష్యా ఓ కొత్తరకం ఎలక్ట్రానిక్ పరికరాన్ని కనుగొన్నాదట. ఆ పరికరం సంగీతం పాడుతుందట. ఒక కృతిని రాసి, స్వరపరచిన సంగీత విద్వాంసుడు ఆ కృతిని, స్వరాలతో ఓ నల్లని గాజు అద్దం వంటి దాని మీద రాసి దాన్ని ఆ యంత్రంలో పెడితే ఆయంత్రం ఏ పాటకుడి సహాయము లేకుండా ఆ కృతిని యథాతథంగా పాడి వినిపిస్తుందట. అంతేగాక, ఆయంత్రంలోంచి చక్కని, ఎన్నడూ వినని వాద్యాలు కూడా వినిపిస్తా యట.

మార్లిన్ బ్రాండో కుమారుని అపహరణ!

ప్రఖ్యాత హాలీవుడ్ నటుడు మార్లిన్ బ్రాండో కొడుకు 14 ఏళ్ళ క్రిస్టైన్ బ్రాండో మొన్న అయిదవ తేదీ నుంచి కనబడ్డం లేదట. డబ్బుకి ఆశ పడి ఆయన కొడుకుని ఎవరైనా ఎత్తుకు పోయారేమోనంటోంది పోలీసు.

రొట్టెలో పక్షి!

సౌత్ ఢిల్లీ సరోజిని నగర్ ప్రభుత్వ కాలనీలో



వున్న ఒకాయన తిందామనే కోర్కెతో బజారెళ్ళి ఓరొట్టె కొనితెచ్చుకుని, తినబోయే సరికిఅందులో చచ్చిన ఓ పక్షి వున్నదట— హోత్తరీ!

విందులో గొంగళిపురుగు!

ఈ మధ్య బెంగళూరు హోటళ్ళల్లోని పదార్థాలలో మునిగి చావడానికి సృష్టిలోని జీవ రాసుల్లో కొన్ని చాలా సంబర పడుతున్నాయి వాటితో జీవం లేని రాసులు కూడా పోటీ పడ తున్నాయి. ఆమధ్య ఓ క్యాంటీనులోని బిసిబెల భాత్ లో వుడికిన ఎలుక వచ్చింది. ఆనకో జామూ నులో గాజుముక్కొచ్చింది. ఆవెనుక ఓ చెట్నీలో చచ్చిన బల్లి వచ్చింది. ఇప్పుడు బెంగళూరులోని ఓ క్లబ్బు విందు చేసుకుంటే అందులో ఓపసం దైన గొంగళిపురుగు వచ్చిందట. గొంగళిపురుగు నూనెలో బాగా వేగి వుందట. అది తన వాటాకు వచ్చిన ఒకామె చైతన్యం పోయినట్లు కొయ్యబారి పోయిందట కాసేపు...... అతరువాత ...

బి. వి. బ్రాహ్మణపల్లి

చేయడానికి బోలెడువని, కాలక్షేపానికి పిల్లలు, ఉద్యోగంచేసే భర్త ఉన్నా— విందుకీ అసంతృప్తి. ఇదొకరకం అయిన బలహీనతా ?

కాదు— బోరు. అంతే. మీకు— పని, పిల్లలు కాదు కాలక్షేపం— మీ మనస్సుని లగ్నం చేయకల వ్యక్తిగా స్వేచ్ఛగా — మనస్సు కిష్టమైన పని చేయకల్గాలి— అది— పుస్తకం చదవడం కాని వ్వండి, తోట పని కానీయండి, ఏదైనా ఫరవా లేదు. అలాంటి హాబీలు లేకే— యీ అసంతృప్తి.

పి. ర్. ఎమ్, మహబూబ్ నగరం

నాకు ద్రోహంచేసినామెను నేను యింకా మరిచిపోకుండా వున్నాను ఆమె నన్ను మరిచి పోయిందాలేదా కనుక్కోడానికి నేనేం చెయ్యాలి ?

ఆ యడ్రసిలా పారెయ్యండి. వెళ్లి కనుక్కొ వస్తాను !

వి. ఎస్. ఎల్, విజయవాడ

ఈ మధ్య మరీనూ.. మీ జవాబులు చదువుతూంటే మరీ 'రివల్యూషనిస్టు' గా కన్పిస్తున్నారు.

అన్యాయం చెల్లెలా, అర్థం తెలియని భాషలో నన్ను తిడుతున్నావు.

ఎన్. ఎస్, కాజులూరు

మీ 'హృదయం చిగిర్చింది' నవల చదివాను. అందులో యౌవనంలోనే వైధవ్యం ప్రాప్తించిన రమను చేరదీసి సహధర్మ చారిణిగా స్వీకరించిన రాజారావువంటి సహృదయులు ఈ రోజుల్లో వుంటారంటారా?

ఉండాలన్న ఆశ మాత్రమే. వుండనూవుంటారు ఎటొచ్చీ వారు తాము చేసిన గొప్పపనులు వేసిన ముందడుగులూ—యిల్లెక్కి కూయరు.

జె. ఎస్. ఆర్, రాయగడ

ఆడదానికి వివాహానికి ముందు తండ్రి పేరు, వివాహనంతరం భర్త పేరు వుండడం సమంజసం కాని ఇందిరమ్మ పేరు చివర ఏమీ కాని గాంధి పేరుండడం ఏమిటి?

ఇందిరా ప్రియదర్శిని—వివాహానంతరం యిందిరా గాంధీ అయింది. ఆమెభర్త—కీ. శే. ఫిరోజ్ గాంధీ. దాన్లో వింతేముంది?

కె. కె. ఎస్. ఆర్, భిలాయి

తెలిసీ మరపుల తెలితెరల వెనకాల జన్మజన్మాంతరాల సుకృతపు సువాసనల మధ్య నన్ను విచలితుడ్ని చేసింది విషాద... వాదానిగా చేసుకొని......

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

బిగినింగ్ బాగుంది రాజుగారూ, కథ పూర్తి చేయండి!!

ఎ. ఏ, వరంగల్

వీరపాండ్య కట్టబ్రహ్మన చిత్రమునకు నిర్మాత దర్శకుడు వారి యొక్క పూర్తి చిరునామాలు తెలుప గలరా?

ఈ వివరాలన్నీ శ్రీ వి. ఏ. కె. రంగారావు వంటి ప్రముఖుల నడగాలి మీరు. నేనిలాంటివి సేకరించను.!!!

పి. వి ఎస్, క్యాతగారు

సినిమాలు చూస్తే చెడిపోతారు అని మాయింట్లో పెద్దలు చెప్తూంటారు. నిజమేనా?

ఏమిటి నిజం?— చెడిపోడమా? పెద్దలమాటా? సినిమాలు చూడ్డం వల్ల కాదుకాని, వాటిలో లా వుండాలని వూహించకు చెడిపోవడానికి ఛాన్సులున్నాయి.!

సారధి, శ్రీకాకుళం

కే. రా గారికి ఏమైనా కలంపేర్లు ఉన్నాయా ?

ఇది వరకొక పేరున్న కలం వుండేది! అదికాస్తా అభ్యుదయ రచయితల సదస్సుకు వెళ్లినపుడు పోయింది బ్రదర్!

ఇ, ఎస్, మాచెర్ల

కల కానిది, విలువైనది ఏది?

వాస్తవమైన జీవితం!!

జి. వై. ఆర్, బేతోలు

ప్రశ్నలు వేసే వారికే కాకుండా యితరులకు కూడ తృప్తినిచ్చేవిగా జవాబులుండాలి.

ఒకరిబాధ వూరికి బాధ కాదు. అందుకే ఒకరి ప్రశ్నకి—సమాధానం అందరికీ వర్తించను!!

డి. ఎస్, న్యూఢిల్లీ

నేను మూడు కథలు రాశాను. తప్పులు దిద్దుతారా?

తప్పులు దిద్దేపని ఉపాధ్యాయులది సోదరీ. మీ టీచర్కి చూపించు. పత్రికా కార్యాలయాలలో తప్పులు దిద్దరు. ఎడిట్ చేస్తారు!

పి. సి. హెచ్. ఆర్, తర్లుబాడు

సన్యాసి అయితే ఎలా వుంటాడు ?

హాయిగా —అని అంటారు.

ఎస్. పి, నరసారావుపేట

పెళ్లి చేసుకోటంలోను, పిల్లల్ని కనటంలోను, సంసార జీవితం సాగించడంలోను స్త్రీ పొందే ఆనందం పెద్ద చదువులు చదవటంలోనూ, ఉద్యోగాలు చేయటంలోను వూళ్లేలడం లోనూ, లభించదని నావుద్దేశ్యం....

అంత ఖచ్చితంగా ఎలా చెప్పకలవు సోదరీ, ఏ జీవితంలోవుండే తృప్తి ఆ జీవితంలో ఉంటుంది. సంసార సాగరంలో పడిపోయిన స్త్రీలు—ఉద్యోగినులు హాయిగా వుంటారనుకుంటారు. ఉద్యోగినులు సంసారం కోసం ఉవ్విళ్లూరుతారు! ఎప్పుడూ 'పక్కగడ్డి ఎప్పుడూ పచ్చగా వుంటుంది!'

జె. ఆర్. ఎస్. తాడిపత్రి

మానవునకు శాంతి సంతృప్తి దేని వలన లభిస్తుంది. ?

తృప్తి వలన.

డి. ఎమ్. ఎస్, కాకినాడ

కరప్షన్ అంటే ?

ఉన్నతాధికారాన్ని నీచంగా ఉపయోగించుకోవడం!

జి. ఎస్. జి, నాగర్ కర్నూలు

కూటికి లేనివాడికి ఉద్యోగం గాని కోటికి పడగ లెత్తిన వాడికి వుద్యోగం ఎందుకు ?

కూటికి లేని వాడికి భుక్తికోసం ఉద్యోగం కావలిస్తే కోటికి పడగలెత్తిన వాడికి పేరుకోసం కాలక్షేపం కోసం ఉద్యోగం కావాలి.

ఎమ్. ఎల్, శ్రీకాకుళం

గతంలో ఎన్ని పాప కార్యాలు చేసినా మరణించిన తరువాత పేరుకి ముందు కీర్తి శేషుడని తగిలిస్తా రెందుకండీ ?

'నిల్ నిసి బోనమ్,' అని సూక్తి—చచ్చిన వాళ్ళ గురించి చెడు చెప్పకని.

ప్రేమించి పెళ్లి చేసుకున్నవాళ్ళు పెళ్లయాక కూడా ప్రేమించుకోడం విచిత్రమా ?

పెళ్లితో ప్రేమకు స్వస్తి అని నమ్మే కుర్రాళ్ళున్నప్పుడు— విచిత్రమేకదా మరి?

కె. కె ఆర్, తుని

సలహా ఎందుకు వినరు ?

అనుభవం కొంటూ ఆనందించడంలో ఉన్న తృప్తి ఎవరో యిచ్చిన సలహా పాటించడంలో ఉండదు. ●

పెద్దకథ:

(గత సంచిక తరువాయి)

'మనిషిలోని క్రూరత్వాన్నీ, దానవతనూ పెంపొందింపచేసే ఏ లక్షణాన్నయినా సరే అసహ్యించుకోకూడదు. దానికి బదులు ఆ వ్యక్తి అంత నీచత్వానికి ఎందుకు ఒడిగట్టాడోనని సానుభూతిగా ఆలోచించాలి. సాధ్యమయితే దాని నివారణోపాయాలు వెతకాలి.' ఇది రవియొక్క సిద్ధాంతం.

భాగ్యం ప్రవర్తనను గూర్చి రవి నిశితంగా ఆలోచించాడు. 'భాగ్యం శ్రీదేవి ఎడల చూపిస్తోన్న అక్కసుకు కారణం ఈర్ష్య. ఆ విషయం బట్టబయలుగా తెలిసి పోతూనేవున్నది. ఇక వివాహితుడనని తెలిసీ తనపై బరిసించే శృంగార వీక్షణాల కేమిటి అర్థం?

ఏవో వల్ల మారిన బాధ్యతలు నెత్తిన పడితే తప్ప తన వరునిగూర్చి పగిడికలలు కనే కన్నెవయసులో ఉన్నది భాగ్యం. కాకపోతే ఆ స్వప్నాల బరువు సగటు బరువు కంటే మరింత అధికంగా ఉన్నదంతే. అది చెయ్యరాని అపరాధపు జాబితాలోది కాకపోవచ్చు; కానీ అందని చందమామని ఆశించినప్పుడు, అది అందని పక్షంలో, 'ఆ ద్రాక్షలు పుల్లన లెమ్మని ఓదార్చుకోగలిగే స్థయిర్యం ఉండాలి. ఆ నిబ్బరం ఆ అమ్మాయిలో వున్నదా అని.'

అప్పుడే తనని ఆకర్షించాలని చూడ్డం వంటి తప్పటడుగులు వేస్తోందే... ముమ్ముందు ఆమె ఏ దారుణాలకి దారి తీస్తుందో?

'ఈ గోల నాకేల!' అని వేరే ఇల్లు చూసుకోవటమా — లేదా భాగ్యం కలలు తీరటంలో సాయంచేసి ఆమెగా చెడు మార్గాన్నించి మరల్చి ఒక మంచిపని చేయటంలోగల నిండైన అనుభూతిని అందుకోవటమా?'

రవి తర్జన భర్జన పడ్డాడు.

మొదటిది సులభమే అయినా, వెంకట్రామయ్యగారితో సాన్నిహిత్యం పెరిగే కొద్దీ ఆయన మంచితనాన్నీ కుటుంబపు చికాకుల్లో ఆయనపడే అవస్థా అర్థమై రెండవదానికే ప్రయత్నించి చూడాలని నిశ్చయించుకున్నాడు రవి.



ఎలివేటి నాగచంద్రావతి

అలా చేయడంవల్ల భాగ్యం ఏదో ఒకనాడు గతంలో తనెంత ఆకతాయితనంగా ప్రవర్తించేదో తలచుకొని తప్పకుండా పశ్చాత్తాప పడుతుందని అభిప్రాయ పడ్డాడతను.

* * *

చంద్రశేఖరం రవి ఆప్తమిత్రుల్లో ఒకడు. ఇద్దరూ ఒకేసారి డిగ్రీలు తీసుకున్నా కాలం మాత్రం అతన్ని మధ్యనే కటాక్షించింది. బొంబాయిలో ఓ కంపెనీలో ఉన్నతోద్యోగి అయినాడిప్పుడు.

పొంగల్‌కి ఇంటికి వెడుతో, దారిలో మజిలీగా మీ ఇంట్లో మకాం వేస్తానని ఉత్తరం రాశాడతను.

స్నేహితుని ఆగమనవార్త రవికి ఉత్సాహాన్నీ, సంతోషాన్నీ కలిగించింది. అతని మనస్సులో మరో ఆలోచనగూడా సరికొత్త నక్షత్రంలా తళుక్కుమన్నదప్పుడే

'శేఖరానికింకా వివాహం కాలేదు. చదువుకొనే రోజుల్లో ఆదర్శాలూ గట్రా అంటూ చర్చలు జరిపే సందర్భాలలో తనలాగే వరకట్నాలమీద తీవ్ర నిరసన వెలిబుచ్చేవాడు శేఖరం. తాము చేపట్టే కన్య అందచందాలకీ చదువు సంధ్యలకీ ప్రాముఖ్య మివ్వాలని నిర్ణయించుకున్నారప్పట్లో ఇద్దరూనూ.

ఆ ఆశయాలింకా అతనిలో నడిచిపోకుండా ఉన్నట్లయితే భాగ్యాన్ని చూసుకో

కుని నలిహో ఇవ్వాలను కున్నాడు రవి.

'శేఖరం మంచి అందగాడు; భాగ్యానికి తప్పక నచ్చుతాడనటంలో సందేహం లేదు. ఆస్తిపాస్తులు గూడా ఏమాత్రమో ఉన్నట్టే జ్ఞాపకం. ఆస్తి మాటెలా వున్నా శేఖరం చేస్తున్న ఉద్యోగం ఘనమైనది. జీపూ, నౌకరూ, బంగళావంటి క్వార్టరూ ...ఇన్ని హంగులూ, హోదాగల ఆఫీసరతను. శేఖరం ఒప్పుకుంటే భాగ్యం జీవితం సుఖమయ మవుతుంది.

భాగ్యన్ని చూసి శేఖరం ఇష్టపడాలే కానీ కట్నకానుకల ప్రసక్తి లేకుండా తను అతన్ని ఒప్పించి 'ఊ' అనిపించగలడు; తనకా ధీమా వున్నది.'

తనలో మెదిలిన ఈ ఉద్దేశ్యాలను కార్యరూపం ధరిస్తే తప్ప ఎవరిదగ్గరా బహిర్గతం చెయ్యదలచలేదు రవి.

'ముందస్తుగా తొందరపడి వెంకట్రామయ్యగారికి తెలియపరిస్తే, పెళ్ళిచూపులనీ, అదనీ — ఇదనీ, ఆర్భాటం చెయ్యక మానడు. ఆ తతంగానికి బోలెడు ఖర్చు ప్రయాస అవుతాయి. తీరాచేసి శేఖరం కంటికి భాగ్యం ఆనకపోతే అనవసరంగా వారికి అశాభంగం తప్పదు. అంచేత వెంకట్రామయ్యగారికి తెలియనివ్వలేదు.

అసలే భాగ్యమంటే నిప్పుమీద ఉప్పులా చిటపటలాడుతున్న శ్రీదేవి దగ్గర ఈ విషయం చెప్పడం మరీ ప్రమాదం తన ఆలోచనకు అడ్డుపుల్లలు వెయ్యడమేకాక, 'ఆ అమ్మాయి వివాహ విషయంలో తన కింత శ్రద్ధ, ఆసక్తి ఏమిటని' తనమీద అనుమానం పొడసూపి బలపడే అవకాశం గూడా ఉన్నది.

శేఖరం రావాలి; అతడు పెండ్లికి సుముఖంగా, కట్నానికి విముఖంగా వుండాలి; పరోక్షంగా భాగ్యాన్నతనికి చూపించి అతని అంగీకారం పొందాలి; అప్పటిదాకా బయట పెట్టక పోవటమే ఉత్తమ మనుకున్నాడు రవి. అందువలన ఆ వ్యూహాన్ని కేవలం తనలోనే గుప్తంగా ఉంచుకున్నాడు రవి.

* *

శేఖరం వచ్చేవాడు రవి ఆఫీసుకి సెలవు పెట్టాడు. భార్యాభర్తలిద్దరూ స్టేషన్‌కి వెళ్ళి శేఖరాన్ని వెంటబెట్టుకు వచ్చారు.

స్వయంకృతం

ఇంటిముందు టాక్సీ ఆగిన శబ్దం వినగానే అలవాటుప్రకారం కిటికీదగ్గర చేరిపోయారు భాగ్యం, రత్నమూను.

టాక్సీదిగి రుమాలుతో మొహం అద్దుకుంటూ పరిసరాలను పరిశీలిస్తున్న శేఖరం వారిద్దరూ తననే గుచ్చిగుచ్చి చూస్తూ ఉండటం గమనించి మొహమాటంగా తల తిప్పుకున్నాడు.

స్నానాలూ భోజనాలూ వగైరాలు పూర్తిచేసుకుని విశ్రమించాడు శేఖరం. సాయంత్రం ఏటివడ్డుకి షికారు వెళ్ళారు మిత్రులిద్దరూ.

వర్షాకాలంలో కొన్నిరోజులు మినహాయించి ఆ ఏటిలో ఎప్పుడూ నీళ్ళుండవు. కానీ అరగజం లోతుగా ఇసుక తవ్వితే మండువేసంగిలో కూడా తియ్యటి చెలమనీళ్ళు వూరుతాయి. అదీ ఆ ఏరుయొక్క విశేషం.

ఏటికి మధ్యగా తెల్లని, మెత్తని, బంగారు రజనువంటి ఇసుక మేటలు వేసింది. అక్కడిదాకా వెళ్ళి రుమాళ్ళు పరిచి చతికిల పడ్డారిద్దరూ.

పిల్లగాలులు పసివాడి మృదుహస్త స్పర్శలా శరీరానికి హాయి గొలుపుతున్నాయి. ఒడ్డుని ఆనుకొని ఉన్న కొబ్బరీ జామా తోటల్లోంచి పలరకాల పక్షుల కిలకిలా రావాలు వివిధ మంత్రవాద్య సమ్మేళనంలా వినబడుతోన్నాయి.

కాస్సేపు తమ ఉద్యోగపు గొడవలూ, దేశరాజకీయాలూ పిచ్చాపాటీగా ముచ్చటించుకున్నాక, తాను తలపెట్టిన కార్యానికి నాందీ ప్రస్తావనగా రవి శేఖరాన్ని కదలేశాడు. 'నిరుద్యోగి అవతారం చాలించావు గదా మరి బ్రహ్మచర్యానికి గుడ్‌బై ఎప్పుడు చెబుతావ్' అంటూ.

శేఖరం అందంగా నవ్వాడు 'నీకు దొరికిన ఛాన్సు నాకూ దొరికినప్పుడు.' అన్నాడు డొంకతిరుగుడుగా.

'అంటే?' సగం అర్థమయ్యీ కానట్టు అడిగాడు రవి.

'మా శ్రీదేవి చెల్లాయిలా చదువూ చక్కదనమూ ఒకచోట కూడుకున్న అమ్మాయి దొరికేదాకా...!' గుప్పిట్లో ఇసుక పారబోస్తూ అన్నాడు శేఖరం.

'దారిలోనే ఉన్నాడు కుర్రోడు' అనుకున్నాడు రవి.

'రూపవతులకూ, విద్యావతులకూ కొరతేం లేదు ఎటొచ్చీ పిల్లతోపాటు మూల్లె కూడా కావాలనుకోక పోతేనే సుమీ!' అన్నాడు రవి వాలుగా శేఖరం ముఖకవళికలని కనిపెడుతో.

ఒకచేతిలోని ఇసుకని మరోచేతిలో పోసుకుంటూ ఆటలాడుతున్న శేఖరం చటుక్కున ఆగి చురుక్కున రవివైపు చూశాడు. అంతలోనే ఏదో పసిగట్టిన వాడిలా చిలిపిగా నవ్వేశాడు.

'ఏమిట్రా పరీక్ష చేస్తున్నట్టు నీ మాటలూ చూపులూనూ...! నీకు చెల్లెళ్ళున్నట్టు నాకు గుర్తులేదే? ఎవరి కోసం ఈ డొంకతిరుగుడు వ్యవహారం?' కొంచెంగా కళ్ళెగరేశాడు శేఖరం.

ఇక సూటిగా రంగంలోకి దిగాడు రవి.

'నాకు చెల్లెలేవుంటే నా యావదాస్తీ నీకు రాసిచ్చి అయినా నిన్ను నా బావగా చేసుకునేవాణ్ణిగానీ...ముందు నాకు పక్కాగా జవాబు చెప్పాలోయ్! లోగడ వరకట్నాల మీద నీకున్న అభిప్రాయాలు ఇంతవరకూ నిలిచివున్నాయి?' నిలేసినట్టే అడిగాడు రవి.

'త్యాగధనుడివి నువ్వే అనుకుని పొంగిపోకు మరి...! కొన్నాళ్ళు వేచివుంటే మాటల్లోకాక చేతలే చూద్దువుగాని' నవ్వుతూనే చురకలంటించాడు శేఖరం.

లవేసు పట్టించుకోలేదు రవి. లైన్ క్లియరయింది. ఇక భాగ్యం సంగతి చెప్పాలి 'ఎలా మొదలుపెట్టడమా?' అన్న ఆలోచనలో ఉన్నాడతను.

రవి తటపటాయింపు చూసి శేఖరమే మళ్ళీ అన్నాడు నింపాదిగా, 'నీకు చెప్పక పోవటమేం... ఇప్పుడు పండగ సెలవులతో మా ఇంటికి వెళ్ళేది అమ్మాయిల వేట కోసమే. ఇప్పటికే ముదిరిపోయానని మా అమ్మ అభియోగం. ఒరే రవీ! నీ దృష్టిలో ఎవరయినా ఉంటే నిస్సంకోచంగా చెప్పరా బాయ్! కన్యమీద తప్ప, కాసుమీద లేశమయినా ఆశలేదు నాకు సరేనా.' హామీ ఇచ్చాడు శేఖరం.

సగం బరువు తీరింది రవికి. తేలిగ్గా నిట్టూర్చి, మరి చెప్పవేం?...మా ఇంటి పక్క ఇంట్లో వెంకట్రామయ్యగారనీ సబ్ కలెక్టరాఫీసులో యు. డి. సి. వాళ్ళ అమ్మాయున్నది. చక్కగానే ఉంటుంది.

ఇంటర్ చదువుతోంది పిల్లలు గలవా డాయన, పైసా యివ్వలేకోతేడు. నీలాటి ఔదార్యవంతులకోసమే చూస్తున్నాడు

నాకాయనమీద సానుభూతి వుంది; గౌరవం వుంది; ఆయనకు సాయం చేయాలన్న తపన ఉంది అలాగని నిన్ను బలవంత పెట్టను. రేపు నీకాఅమ్మాయిని పరోక్షంగానే అనుకో... చూపిస్తాను. నీకు నచ్చితే అది వాళ్ల అదృష్టమనుకుంటాను. ఒకవేళ నీకు నచ్చకపోయినా ఇబ్బందిలేదు. వాళ్ళకి నేను ప్రత్యక్షంగా ఆశ కల్పించ లేదు గనుక నాకెంత బాధ కలుగదు. ఇదిరా సంగతి ఏమంటావు?' సవిస్తరంగా విప్పిచెప్పి అతని సమాధానంకోసం ఎదురు చూశాడు రవి.

శేఖరం, 'అలాగే లెమ్మని సంతృప్తి పరిచాడతన్ని.

ఆతరవాత వారి సంభాషణ మరో వైపుకి మరలిపోయింది.

* * *

మరునాడు క్రమం తప్పకుండా పువ్వులు కోసుకు పోడని కొచ్చిన భాగ్యాన్ని శ్రీదేవిని ఏమార్చి శేఖరానికి చూపించాడు రవి

సహజంగానే ఫేషన్లంటే మోజుపడే శేఖరాన్ని,సీతాకోకచిలుకమొస్తరు పుల్ మేకప్‌లో వున్న భాగ్యం సులభంగానే ఆకర్షించింది. ప్రసన్నంగా వున్న శేఖరం మొహంలో అతని పూర్ణాంగీకారాన్ని చదువుకున్న రవికి ఆరాటం తగ్గి ఆనందం కలిగింది.

పైకి వెల్లడించక పోయినా అతనికి మరో డిగ్రీ సంపాదించినంత సంబరంగా, అనుకోకుండా ప్రమోషన్ వొచ్చినంత అపూర్వంగా వుంది

ఇక వెంకట్రామయ్యగారికి తెలియ పర్చడం, ఆయన కృతజ్ఞతాభినందన లందుకోవటమే తరవాయి...'

గాలిలో తేలిపోయే మహోత్సాహంతో వున్న రవి, దగ్గరలో ఉన్న కొత్తపేట పరస్సుకు పిక్‌నిక్‌కు వెడదామని శ్రీదేవి కోరటంతోటే ఒప్పేసుకున్నాడు.

రేపటి ప్రోగ్రావ్‌కి ఈరోజునించీ హడావిడి పడ్డం మొదలెట్టింది శ్రీదేవి. స్వీట్సూ, హాట్సూ నిలవ వుండేవి చేసి బాస్కెట్స్ సర్దింది చీరకి మాచయ్యే బౌజు ఏరిపెట్టుకున్నది. సరదాగా 'జొడా' వేసుకోవాలని ఎప్పుడో కొని మూలపారేసిన ముడిపిన్నులు వెతుక్కుంది. రవి మార్కెట్‌కి వెళ్లేటప్పుడు పువ్వులు తెమ్మని ప్రత్యేకంగా నొక్కి చెప్పింది,

'పువ్వులెందుకు చెల్లాయ్! రేపు బోలెడు పువ్వులు మనవాకిట్లోనే పూస్తాయిగా?' ముగ్గంత ఓతె ముడుచుకొని వున్న గులాబీ మొగ్గల్ని చూచి అన్నాడు శేఖరం.

తక్షణం శ్రీదేవికి భాగ్యం జ్ఞాపక మొచ్చింది. మొహం మటమట లాడిస్తూ 'ఇది మావి' అంటున్నట్టనిపించింది.

భాగ్యన్నిగురించి పరుషంగా ఏదో అనబోయిందిగానీ అంతలోనే సభ్యతకాదనిపించి తమాయించుకున్నది. 'బతికి పోయాం' అనుకుని తేలిగ్గా ఊపిరి వదిలాడు రవి.

ఆ రోజు సాయంతం వరాలమ్మ బిందెతో నీళ్లందిస్తూంటే, భాగ్యం మొక్కలకి పోస్తోంది.

డ్యూటీ పూర్తిచేసుకుని మరలిపోతున్న సూర్యభగవానుణ్ణి చూస్తూ వరండాలో జడ అల్లుకొంటున్నది శ్రీదేవి లోపల శేఖరమూ రవీ మూడుముక్కలాటలో మునిగివున్నారు.

మనస్సు మహా బలహీనమయినది. ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా ప్రలోభాని కది లొంగిపోతూనే వుంటుంది.

కళ్ళముందు ఎరుపు సొమ్ములాంటి పూదోట పూరిస్తోంది. గుబురుగా కొమ్మలతో, నిండుగా మొగ్గలతో, గుమ్మటంగా, సీమంతపు పడతిలా ఉన్న గులాబీమొక్కని చూసేసరికి మరోసారి రెపరెప లాడింది శ్రీదేవి హృదయం

జంకుతూనే వరాలమ్మని అర్థిస్తూ అడిగింది, 'పిన్నిగారూ, రేపు మేము పిక్‌నిక్‌కి వెడుతున్నాము రేపొక్కరోజూ నాకు గులాబీ పువ్వు లివ్వరూ...!' అని దేవుడి దర్శన మిప్పించమని పూజారిని వేడుగొనే భక్తురాలి మొరలాగ వుందామె స్వరం.

వరాలమ్మ ఏమనేదో గానీ ఆవిడకా ఎడమివ్వనేలేదు భాగ్యం. వెంటనే అందుకున్నది


'హయ్యో...! మీకూ రేపే కావాలా...? మా మేడమ్‌గారికి రేపు తెచ్చియిస్తానని ప్రామిస్ చేశానే...ఎలాగూ?' అన్నది'గొప్ప సంకటంలో పడ్డట్టు మొహం పెట్టి.

శ్రీదేవికింకా ఆశ చావలేదు. 'రెండంటే రెండు చాలండీ సిగమీదికి సరిపోతాయి!' అన్నది బతిమలాడుతూ.

'అబ్బే—వీల్లేదండీ.' ఈసారి నిర్మోహమాటంగా చెప్పేసింది భాగ్యం.

ముందు ఊహించిందే అయినా శ్రీదేవి మనసు మళ్ళీ గాయపడింది. 'పెళుసు, దురుసుగా తప్ప, ఒక్కసారీ తనతో సౌమ్యంగా మాట్లాడదేం ఈ అమ్మాయి?'

మధ్యాహ్నం శ్రీదేవి తెచ్చియిచ్చిన



గులాబ్‌జామ్, మోహన్‌బాగ్‌ల రుచి ఇంకా మరుపుకు రాలేదో ఏమోగానీ, వరాలమ్మ కనికరించింది. 'ఎక్కడికో వెడలామంటోందిగా ... పోనీ ఒక్కటి ఇవ్వవే అమ్మాయ్' అని కూతురికి సిఫారసుచేసి, 'ఇస్తుంది లేవమ్మా' అని స్థిరపరిచేసింది.

మూతి ముడుచుకుని అయిష్టంగానే, 'ఊ'కొట్టింది భాగ్యం; 'తరించా' ననుకున్నది శ్రీదేవి.

* * *

మర్రోజు కంగరంతా రవిది. త్వరగా తెముల్చుకుని సిద్ధమవమని శ్రీదేవిని పదే పదే హెచ్చరిస్తున్నాడు.

శ్రీదేవి తొక్కిసలాడుతోంది. సమయం చూసి పనిమనిషి ఎగ్గొట్టింది. వంపు దగ్గర భాగ్యమూ బాత్‌రూమ్‌లో రత్నమూ బైఠాయించి ఒక్కపనీ కానివ్వడం లేదు. తనిక ఎంతతొందరపడీ ప్రయోజనమేమిటి?

అప్పటికీ నోరుతెర్చి 'నేను బస్సందుకోవాలి; పనిమనిషి రాలేదు! నాలుగు బిందెలు పట్టుకోనిస్తేచాలు ఎలాగో సర్దేసుకుంటాము' అని అడిగింది కూడనూ.

భాగ్యం ససేమి వినదే! 'నేనూ ప్రయివేటు క్లాసుకి వెళ్ళాలి. నేను నీళ్ళు పట్టుకుండాపోతే ఆనక అమ్మకు ఇబ్బంది' అన్నది మూతి విడాయించి.

శ్రీదేవికి కోపం ముంచుకొస్తోంది. మరొకప్పుడూ మరొకప్పుడూ అయితే భర్త ఉపదేశానుసారం సహనం చూపెట్టేదే. కానీ సమయమలాంటిది కాదయ్యె! వేళ మించిపోతున్నదే అన్న ఆదుర్దా ఒకపక్కా, ఏమీ చెయ్యలేని నిస్సహాయత్వ మొకపక్కా పెనవేసుకుని శ్రీదేవికి కంపరమెత్తిస్తున్నాయి.

మింగేసేటట్టు భాగ్యాన్ని ఓసారి చూసి దరచరా ఇంట్లోకి నడిచింది శ్రీదేవి.

ఓపెన్ వరండాలో పేపరు చూడ్డానికని వచ్చిన వెంకట్రామయ్యగారితో 'మీకో శుభ వర్తమానం అందజెయ్యాలి. రేపు తప్పకుండా వస్తారు కదూ!' అంటున్నాడు రవి మందహాసంచిందే మొహంతో ఉత్సాహంగా.

కట్టు తెంచుకున్న ప్రవాహమల్లే విసురుగా [illegible]న భార్యని చూసి ఆశ్చర్యంగా మాటలు [illegible] రవి. నూనెరాసి వేలు

స్వయంకృతం

ముడివేసినజుట్టూ, పైకి దోపిన చీర కుచ్చెళ్ళూ...వంటింటి రణరంగంలోనించి తప్పించుకొచ్చినట్టున్న శ్రీదేవి ఆకారాన్ని చూస్తూ, 'ఇంకా ఇలాగే ఉన్నావేం శ్రీ...? ఎనిమిదిగంట లయిపోతున్నది తెలుసా? ఇలా అయితే వెళ్ళేమే...!' అన్నాడు విసుగ్గా.

ఉద్రేకంలో విచక్షణా వివేకం గూడా నశిస్తాయేమో! వెంకట్రామయ్యగారు వున్నారనయినా వెనుకాడలేదు శ్రీదేవి.

'ఆహా... వెళ్ళేటట్లే వుంది. సద్దుకుపోవాలి— సద్దుకుపోవాలి అని నాకు నీతులు బోధిస్తారుగా— ఆ ముక్కవెళ్ళి ఆ భాగ్యానికీ, రత్నానికీ చెప్పండి చూద్దాం! గంటయి బతిమలాడుతున్నా గోడకి చెప్పుకున్నట్టు అయింది నా గోడు. పైగా ఇంట్లోకొస్తే 'ఇంకా కాలేదా?' అని మీ దబాయింపొకటీ మళ్ళీ' పిడుగుల్ని కురిపించేసింది శ్రీదేవి.

తబ్బిబ్బయ్యాడు రవి. 'నెమ్మదిగా! పక్కనే ఆ పిల్లలతండ్రి ఉన్నాడు; ఆయనేమనుకుంటాడు? ఎప్పుడూ లేనిది శ్రీదేవి ఇంత మూర్ఖంగా ప్రవర్తిస్తుందేం?' నాకో భయం కూడా వున్నదానికి 'షేవ్ చేయించుకోడానికి బయటకు వెళ్ళిన శేఖరం ఏక్షణాన్నయినా ఊడిపడొచ్చును. అతనిగ్గాని భాగ్యంమీద నేనే ఈ దుమారం రేపిన సంగతి...' కలవర పడ్డాడు రవి.

వెంకట్రామయ్యగారు ముందు తెల్లబోయారు. ఆ తరవాత కూతుళ్ళ మొండిపట్టుదలకు నొచ్చుకున్నాడు. 'మరీ భాగ్యానికి పెంకితనం జలిసిపోతోం దమ్మా! అదంతా వాళ్ళమ్మ ఇస్తున్న అలుసు. దాని అదుపుజాగల్లోనే మిగతా పిల్లలూ చేరిపోతున్నారు' అని నిట్టూర్చి, 'పదమ్మా నేను చెబుతాను నీళ్ళు పట్టుకుందువుగాని.' అన్నాడాయన లేస్తూ.

ఆవేశం దిగజారి శాంతించింది శ్రీదేవి. అంతటితో ఆ రాద్ధాంతం సద్దుమణిగినందుకు రవి కూడా తెప్పరిల్లాడు.

శ్రీదేవి వెంటే తనని కోప్పడటమే కాకుండా, స్వయంగా నిలబడి మరీ నీళ్ళిప్పిస్తున్నందుకు భాగ్యానికి తలవంపులయిపోయింది; లోలోపల ఈ పరాభవంతో కుత కుత లాడిపోయింది.

ఆ వేడిలో పూలసజ్జ పట్టుకుని భూమి అదిరేలా ధణ ధణా అడుగులువేస్తూ వెడుతోన్న భాగ్యాన్ని చూసి, 'నిన్న అన్ని ఆక్షేపణలూ అధిగమించి ఇస్తాననిపించుకోగలిగిన ఆ ఒక్క గులాబీ పువ్వుకే ఈవేళ తిలోదకాలు వదులుకోవలిసిందే' అనుకుని నిట్టూర్చింది శ్రీదేవి.

అప్పుడే వచ్చిన శేఖరం స్నానానికి నీళ్ళు తోడి బాత్‌రూమ్‌లో పెట్టి, ఆశ పీడించగా త్వర త్వరగా వాకిట్లోకి వచ్చి నించుంది శ్రీదేవి.

అప్పులవాణ్ణి చూసినట్టు చుర చురా ఆమె వంక చూసింది భాగ్యం. 'ఎంత చదువుకుంటేనేం—ఎంత సంపద వుంటేనేం —లేకీ బుద్ధులు పోకపొయ్యాక...!' బిగ్గరగానే సణిగింది భాగ్యం.

ఎవరినంటూన్నదో, ఎందుకంటూన్నదో తెలియక అయోమయంగా చూస్తోంది శ్రీదేవి.

'నిన్న చెట్టు నిండుగావున్న మొగ్గలు తెల్లారేసరికి ఒక్కటి లేకుండా మాయం చేశారు దొంగమూక!' కసిగా పళ్ళు కొరుకుతోంది భాగ్యం.

'అడిగితే ఒక్క పువ్వల్లా విదుల్తావు.. అందుకని ఇట్లా చాటుగా కోసుకుపోయి అన్నీ దక్కించుకున్నారే లక్కా!' భాగ్యం భగ భగ మండే మంట అయితే రత్న మెప్పుడూ ఆ అగ్నిలో అభిషేకించే ఆజ్యమే.

'పువ్వులు లేవా రత్నం? ఏమయ్యాయ్?' విస్మయంగా అడిగింది శ్రీదేవి.

'అదేమో మరి—మీ ఇంటి ముందున్న మొక్కలు; పూలేమయ్యాయో మీరే చెప్పాలి.' ఆ నిష్ఠూరంలో నేరం తన మీదే మోపడం స్పష్టంగా అర్థమయింది శ్రీదేవికి.

నొసలు చిట్లించి, 'అనాలని అనుకున్నదేదో సూటిగానే అనెయ్యరాదూ? అయితే నేను కోశానంటారా ఆ పువ్వుల్ని.' అన్నది కాస్త కరుగ్గానే.

'ఉన్న మాటంటే ఉలుకెక్కువట. రాత్రిళ్ళు గేటుకి తాళం వేస్తాము; పరాయివాళ్లెవరూ ఎటూ పెరట్లోకి అడుగుపెట్టే ఆస్కారం లేదు; మా పూలు మేము చాటుగా కోసుకోవాలిసిన అగత్యం లేదు

కదా ? మరి ఎవరా కక్కుర్తి పని చేశారో మీరే చెప్పండి.'

కల్లో కూడా భావించని ఒక నీచప్పని శ్రీదేవికి అంటగట్టి ఆమెలో కల్లోలం లేప దీసిన భాగ్యం చెల్లెలుతోసహా నిష్క్రమించింది.

నిశ్చేష్టురాలై నిలబడిపోయింది శ్రీదేవి. విషపుకాటు తిన్న మోస్తరు అణువణువునా ఆమె శరీరం వేదనకు లోనయింది. ఆ బాధలో ఆమె సహజ శాంతస్వభావం మరుగున పడిపోయింది. చ్రరున వెనక్కి తిరిగి భర్త దగ్గరకు వచ్చింది.

రవి ఈ గడ బిడంతా మొదటినించీ వింటూనే ఉన్నాడు. పాపం అతని స్థితి అడకత్తెరలో పడిగే పోకలా ఉన్నది. సముద్రంలో వాయుగుండాల్లా ఒకటి తరవాత ఒకటి పుట్టుకొస్తున్న ఈ తగాయిదాలు చూస్తూంటె మతి పోతూందతనికి.

వాకిట్లో జరిగే జగడం మీద చెవుల్ని, బాత్‌రూమ్‌లో స్నానం చేస్తూన్న శేఖరం మీద కళ్ళనీ లగ్నంచేసి వున్నాడతను.

సరిగ్గా శేఖరం బాత్‌రూమ్‌లోనించి ఊడిపడేవేళకు, శ్రీదేవి ముక్కుపుటాలూ కళ్ళూ విరుప్పు చేసుకుని ఆవేశం వంటిని ఆకులా వణికిస్తూంటే, కంఠం రుద్ధమయి పోగా, 'ఈ కొంపలో ఒక్క క్షణం ముండను గాక వుండను. ఇల్లు మారుస్తారా లేకపోతే మా యింటికి పొమ్మంటారా నన్ను?' అని రవిని నిగ్గదీసి అడుగుతోంది.

ఇంతలోనే శేఖరం రావటాన్ని చూసి తాత్కాలికంగా ఉద్రేకం అణుచుకున్నది. ఎంత మోటబారినా ఎంత రాటుదేరినా, ఇంకా అతిధుల ముందు కూడా తన నోటి సత్తువా, భాషా పటిమా ప్రదర్శించుకునే టంత అధమస్థితికి దిగజారలేదామె.

భార్య నిగ్రహశక్తికి రవికూడా లోలోన కోహార్షించాడు.

శేఖరం ఈ గొడవసలు గమనించినట్టే లేదు. ఒకవేళ గమనించినా ఆలుమగలు నడుమ అర్ధంమీద ఆవగింజలా దొర్లిపొయ్యే చిలిపి కయ్యమనుకొని ఉండవచ్చు.

* * *

ఎలాగయితేనేం సమయానికే బస్సు అందుకున్నారు ముగ్గురూనూ.

అనుకున్నంత అపురూపంగా లేదు కొల్లేటి సరస్సు. సాధారణంగా అగుపించే నీటి కొంగలు తప్పించి, ఎక్కడెక్కడి నించో వలసవచ్చి వాలాయని విడ్డూరంగా చెప్పుకునే దేశదేశాల పక్షిగణాలు లేనే లేవక్కడ, బహుశ సీజన్ కాకపోటంవల్ల గావచ్చు. కొల్లేటినిండా దట్టంగా తుంగ మాత్రం ఉన్నది. నాటు బోటులో పడవ షికారుచేసి, పెద్దింటమ్మను దర్శించుకున్నారు.

ఎండ నడినెత్తిని మాడుస్తోంది. హుషారు హరించి నీరసం ఆవరించింది ముగ్గురికీ. పెద్దచెట్టు ఒకటి చూసుకొని దానినీడలో జంపఖానా పరిచి విశ్రాంతి తీసుకున్నారు.

చెట్టుబోదెకు ఆనుకు కూర్చుని రుమాలుతో విసురుకుంటూ చెమట ఆర్పుకుంటున్నాడు రవి. బూట్లూ సాక్సూ విప్పి కొంత బరువునుంచి విముక్తుడయ్యే ప్రయత్నంలో ఉన్నాడు శేఖరం. వాటర్ బేగ్‌లో నీళ్ళు గ్లాసుల్లోపోసి, చక్కెరా నిమ్మరసమూ చేర్చి షర్‌బత్ తయారు చేస్తోంది శ్రీదేవి.

శ్రీదేవి వదనం అతి నిర్లిప్తంగా ఉన్నది. ప్రొద్దుటి సంఘటన తాలూకు గాంభీర్యం ఆమె నింకా విడవలేదు. పైగా ఆశించినంతగా వినోదం లభ్యం కాకనో, లేదూ ఆమె ఆంతర్యం ఆ ఆనందానికి అభిముఖంగా లేకపోవటం వల్లనో ఈ ప్రయాణమామెకు నిరుత్సాహం కలిగించింది.

ఉదాసీనంగా ఉన్న భార్యనుచూసి, నిశ్శబ్దాన్ని చీలుస్తూ, 'కొన్నింటిని గురించి మనం అతిశయోక్తులతో వింటాం. వాటికి మన శక్త్యనుసారం అలంకారాలు జోడించి గొప్పగా ఊహించుకుంటాం. అవి వాటి నిజస్వరూపాలతో సాక్షాత్కరించి నప్పుడు మన వూహామూర్తులకు పూర్తి వ్యతిరేకంగా ఉన్న వాటిని చూసి స్తబ్ధులమే అవుతాం. దీనికి గట్టి తార్కాణం ఈ కొల్లేటి సరస్సే, దీన్నిగూర్చి ఎన్ని విశేషాలో విన్నాన్నేను — చూస్తే దాన్లో సహస్రాంశ మయినా కనిపించడం లేదు.' అన్నాడు రవి.

'కరెక్ట్! నీ వాదనతో నేను ఏకగ్రీవంగా ఏకీభవిస్తున్నాం! నేను కనిపెట్టిన మరో నగ్న సత్యాన్ని కూడా వినుమరి. అందాలు చిందే నాట్య మయూరిని చూసి అది రమ్యగీతాన్ని కూడా ఆలాపించగలదని ఊహించటమెంత పొరపాటో, బాహ్య రూపాన్ని చూసి అంతరాకృతిని అంచనా వెయ్యటం ఎండమావిలో నీరు లభిస్తుందని ఆశపడ్డం వంటిదని అనుభవ మయింది నాకు.'

గతుక్కుమన్నాడు రవి; శ్రీదేవి కయితే మొహం జేవురించింది.

'భేష్ ఎవరిని రిసెర్చిచేసి తేల్చుకున్నావ్ ఈ పచ్చినిజాన్ని.' తెచ్చి పెట్టుకున్న నవ్వుతో



ప్రశ్నించాడు రవి.

శేఖరం రవికేసి సాలోచనగా చూశాడు. 'సారీరా రవీ—! నువ్వు రికమెండ్ చేసిన అమ్మాయిని వివాహమాడలేను.' నెమ్మదిగానే అయినా, తన అయిష్టాన్ని స్పష్టంగా వ్యక్తపరిచే డతను.

ఒక్కసారిగా ఎండ తీక్షణత ఎక్కువయినట్టుగా అయింది రవికి. శ్రీదేవి కింకా ఆ సంభాషణలోని సారాంశం బోధపడనే లేదు.

'ఏం—ఎందుకని?' పెదాలు తడుపుకుంటూ అడిగాడు రవి.

'అదే చెప్పబోతున్నాను. చూసీ చూడంగానే నన్నామె ఆకర్షించిన మాట వాస్తవమే. పెళ్లి చూపులు అనంగానే ఆ కాస్సేపూ 'ప్రిమ్'గా తయారయి కళ్ళు చెదిరేలా కనబడ్డం, మామూలు సమయాల్లో మాత్రం జిడ్డోడుతూ నీరసం పట్టిలని తలపింపచేసే మనుషులంటే నాకు ముందునించీ ఏవగింపే.

భాగ్యం అలా కాకుండా నేను చూస్తానని తెలియకపోయినా చక్కగా ముస్తాబయి వుంది. దానిలో నాకా అమ్మాయి పైన మంచి అభిప్రాయం ఏర్పడింది. కలిగిన వాళ్ళు కాదు గాబట్టి పనిమంతురాలయి వుంటుందనీ, అక్కచెల్లెళ్ళూ అన్నదమ్ములూ ఉన్న పెద్దకుటుంబంలో పిల్ల అవటంచేత నలుగురు ఉన్న ఇంట్లో ఎలా మసలాలో తెలిసిన ఒద్దికా వందనం గల బుద్ధిమంతురాలనీ, వారి తొలి సంతానమూ చిన్నతనాన్ని దాటేసిన వయస్సూ కాబట్టి కొంత బరువూ బాధ్యతా తెలిసి వుంటాయనీ అనుకొని చాలా సంతృప్తి పడ్డాను నేను.' ఆగాడు శేఖరం.

శ్రీదేవి ఇద్దరికీ షర్బత్ గ్లాసు లందించింది. గ్లాసందుకుంటూ కలాసాగా నవ్వాడు రవి. 'ఏం దూరదృష్టిరా నాన్నా నీది...! ఏ పెళ్ళికొడుకయినా పిల్లకాయ అందంచందం చూస్తాడు; చదువో సంగీతమో కోరతాడు; స్కూటరు వెనక ఎక్కించుకు తిప్పేందుకు తగిన నాజూకు నాగరికతా ఉన్నదా అని ఆలోచిస్తాడు. అంతేకానీ అమ్మమ్మ నాయనమ్మల్లాగ... నువ్వేదో 'వినయమూ వందనమూ' అంటావేమిటి' పరిహాసంగా నవ్వేశాడు రవి.

శేఖరం నవ్వలేదు. 'నువ్వన్నట్టు ఇన్ని

స్వయంకృతం

ముందాలోచలు చేసినందుకు గూడా కారణమున్నది. మా కుటుంబం కూడా పెద్దది. పెళ్ళి కావలిసిన చెల్లెళ్ళూ, పెళ్ళయి పుట్టింటికి రాకాపోకా సాగించే అక్కలూ ఉన్నారు. ఇంకా కాలు నిలతొక్కుకోవలసిన తమ్ముళ్ళున్నారు. ఆర్థికంగా నా అసరా వారి కవసరం లేకపోవచ్చు. కానీ నాన్నగారు పెద్ద వారయ్యారు; అమ్మకూడా ఈ సంసార సాగరాన్ని ఈదీ ఈదీ అలిసిపోయి వున్నది. శారీరకంగానూ, మానసికంగానూ కూడా వారికిక కొంత విశ్రాంతి అవసరం. నాన్నగారు ఈ ఏడాది రిటయిరయినక భూములు కౌలు కిప్పించేసి మావాళ్ళందరినీ నా దగ్గరే ఉంచుకోవాలని నా ఆకాంక్ష.

సంసార తాపత్రయాలని వారితో పాటు పంచుకోవటం ఇంటికి పెద్దకొడుకుగా అది నా కర్తవ్యం నా ఉద్దేశ్యాలను మన్నించి, నా విధి నిర్వహణలో చేదోడు వాదోడయ్యే అసలు సిసలు సహధర్మచారిణి కావాలి నాకు.' గంభీరంగా అన్నాడు శేఖరం.

ఖాళీ గ్లాసు క్రింద పెడుతూ, 'ఇప్పుడు మటుకూ ఏమయిందీ ...? నువ్వను కున్నట్టు పనీపాట తెలిసిన పిల్లనే...మంచి గుణం—' వెరుకు వెరుగ్గానే సమర్థించ బోయి, కళ్ళ కొసలనించి హేళనగా నవ్వుతోన్న శేఖరాన్ని చూసి ఆపేసాడు రవి.

'వెయ్యి అబద్ధాలాడయినా పెళ్లి చెయమన్న సామెత సార్థకం చెయ్యదలుచుకున్నావా స్వామీ? నామీద నీ ప్రయోగం పని చెయ్యదు. కళ్ళారామూసి ఓ నిశ్చయానికొచ్చినవాణ్ణి నేను. నా కన్ను కప్పాలని చూడకు.'

దెబ్బతిన్నట్టు చూశాడు రవి. నెగ్గంబడి అర్థమయిన శ్రీదేవి భర్త అవస్థకు ఎగతాళిగా నవ్వింది.

'రెండు రోజుల్లో ఏం చూసి కనిపెట్టావోయ్ ఆ అమ్మాయి అవగుణాల్ని? వంతాని?' పౌరుషంగా అడిగాడు రవి.

సంపదగ్గర కీచులాటగానీ గులాబి పువ్వుల రాద్ధాంతంగానీ శేఖరం విని వుండడని రవికి రూఢిగా తెలుసు.

'రెండు రోజులుగాదు రెండు గంటలు చాలు కొంతమంది బుద్ధుల్ని లెఖ్ఖగట్టడానికి!' సవాల్ చేసినట్టన్నాడు శేఖరం. 'నిన్న చీర చిరిగిపోయిందని గగ్గోలు పెట్టావ్ జ్ఞాపకముందా చెల్లాయ్—?' శ్రీదేవి వంక తిరుగుతూ అన్నాడు.

మధ్యలో ఎందుకీ అతకని ప్రసంగమను కుంటూనే, 'మరే — సరికొత్త ఫారిన్ షైలెక్స్ చీర. మొన్నరాత్రి సెకండ్‌షో సినిమాకు వెళ్ళినప్పుడు కట్టుకున్నానది. నిన్న చెమట ఆరుతుంది కదా అని డాబా మీద ఆరేసాను మడత పెట్టేటప్పుడు చూద్దునుకదా—పెద్ద చిరుగు. ఏ కుర్చీకో పట్టేసి వుంటుంది.' విచారం దోబూచు లాడింది శ్రీదేవి మొహం మీద.

సావకాశంగా దుప్పటిమీద ఒరుగుతూ, 'మేకా కాదూ మూదీకాదు; ఆ పనిచేసింది భాగ్యం.'

'చావుకబురు చల్లగా' అన్నట్టు తాపీగా

నేటి శతకము

శ్రీఇందిర దయచేతను
నారూఢిగ సకల జనులు నౌరా యనగా
ధారాళమైన నీతుల
చెవులారగ నీకు నేను తెల్పెద సుమతీ!

అక్కరకు రాదు చుట్టము
మ్రొక్కిన వర మీదు వేల్పు నిలలో నెపుడున్
ఎక్కడను లేదు న్యాయము
గ్రక్కున ఇది తెలిసి నీవు మసలవలె సుమతీ!

అప్పిచ్చు వాడు వున్నను
తప్పిచ్చుట అసలు వడ్డీ అతికష్టంబౌ
అప్పులకు పోకు మెన్నడు
అప్పడిగెడి వాని దరికి చేర్వకు సుమతీ!

తెలివున్న నేమి లాభము
కలుగదు నీ కార్యసిద్ధి తత్క్షణమునన్
కలిగున్న చాలు డబ్బును
జలజలమని రాల్చు శక్తి భువిలో సుమతీ!

మాటకు ప్రాణ మసత్యము
చీటికి ప్రాణంబు దాని రచయిత స్టేటస్
బోటికి ప్రాణము అందము
భావికి ప్రాణంబు ధనము కలిలో సుమతీ!

— ధూర్జటి వాసంతి

అన్నాడు శేఖరం.

ఉలిక్కిపడ్డారు రవీ, శ్రీదేవి. 'ఏట్నా?' అన్నారు ఒకేసారి.

'నిన్న మధ్యాహ్నం నా హోల్డాలు కూడా ఎండలో వేద్దామని డాబా మీదకు వెళ్లాను. నాలుగుమెట్లు దిగువున ఉండగానే 'చ్ర్రు' మన్న చప్పుడు వినిపించింది, పైకి వెళ్లేసరికి భాగ్యం చేతిలో ఉన్నది చీర. నన్నుచూసి వెలా తెలా పోయి చీర క్రిందపడేసి సరసరా మెట్లు దిగిపోయింది. ఈ బుద్ధి తక్కువ చర్య ఆ అమ్మాయి ఓర్వలేని తనాన్ని నాకు పట్టి యిచ్చింది.

'నిజమే?' నమ్మలేక పోతున్నాడు రవి.

పకపక నవ్వాడు శేఖరం. అప్పుడే ఏముంది. మిగతాదికూడా విను. ఆ అమ్మాయి సకల దుర్గుణాధిరామ అనటానికి నిదర్శనంగా మరో ఉదాహరణ ఇస్తాను.

ఈ ప్రయాణం సందట్లో మునిగి వెళ్లాయి పువ్వుల సంగతే మర్చిపోయింది గానీ, ఇవ్వాళ చెట్టునిండా పూశాయి గులాబీలు. భాగ్యం చీకటితో వచ్చి దొంగతనంగా అవన్నీ కోసుకుపోయింది తెలుసా!'

'ఆ...?' నోరావలించేసింది శ్రీదేవి. నిర్వాక్కుడయ్యాడు రవి.

'దొంగతనంగా' అని ఖరాఖండీగా ఎందుకు చెబుతున్నానంటే, నాకు తెలతెలవారుతూండగానే బెడ్‌కాఫీ తాగే అలవాటుంది. ఆవేళకు మెలుకువ వచ్చింది. మీరింకా నిద్రలోనే ఉన్నారు. మిమ్మల్ని లేపడం ఇష్టంలేక సిగరెట్టన్నా కాల్చుకుందామని వరండాలోకి వచ్చాను. నేను బయటకు రావటం చూసి భాగ్యం పువ్వులు కోస్తున్నదల్లా చటుక్కున మల్లె పొద చాటున నక్కింది. ఆమెను ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక నేనే లోపలికి తప్పుకున్నాను.'

విస్తుపోయి వింటున్నారిద్దరూ.

'తనకు లేదనే అక్కసుతో పరాయి వాళ్ళ చీరని చింపిన మనిషి నా అక్కచెల్లెళ్లనూ, తల్లిదండ్రుల్నీ ఆదరిస్తుందని ఎలా నమ్మను? పువ్వులకంటే అతి చిన్నకోరికకు లొంగి దొంగతనం చేయటానికే సాహసించిన అమ్మాయి నా ఇంటికి గౌరవం తెచ్చేలా ప్రవర్తిస్తుందని ఎలా సరిపెట్టుకోను?

లాభంలేదురా రవీ! తెలిసీ గోతిలోకి దిగలేను!' నిశ్చలంగా, స్థిరంగా అన్నాడు శేఖరం.

ఆ మొక్కలు వాళ్ళవేసనీ, వాళ్ళ పువ్వులు వాళ్ళు కోసుకున్నారనీ చెబుదామని పెదాలదాకా వచ్చిన మాటల్ని ఉపసంహరించుకున్నాడు రవి.

'భాగ్యాన్ని సమర్థించటం కోసం ఉన్న సంగతి చెబితే, 'వాళ్ళ మొక్కలెలా అయ్యాయి?' 'వాళ్ళవే అయితే అంత చాటుమాటుగా కోసుకోవలసిన ఖర్మేమిటి?' ఈ ప్రశ్నలన్నీ వెనకవెనకే తలెత్తుతాయి. వాట్లన్నింటికీ సమాధానాలు చెప్పుకుంటూపోతే, 'సూదికోసం సోదికి పోతే...' అన్నట్టు తను దాయాలనుకొంటున్న ఆ పిల్ల గుణాలన్నీ బయట పడనే పడతాయి.' రవి మౌనంగా ఉండి పోయాడు.

పిడికిలి విప్పినట్టు శేఖరం రహస్యం ఛేదించే సరికి శ్రీదేవికి మబ్బుతెర తొలగినట్టయింది. 'ఒక్కపువ్వు ఇవ్వాలనిపిస్తుందని భాగ్యం ఎంత కూడనిపనికి పూనుకున్నది...?' అని ఆశ్చర్యపోయింది.

'కోసుకున్నది చాలక ఆ దొంగతనం శ్రీదేవిమీదికి నెట్టిందని తెలిస్తే ఇంకెంత అసహ్యించుకుంటాడో! అసలా అమ్మాయికున్న వికారాలన్నీ వివరిస్తే ఇక తనని మిత్రద్రోహిగా ఎంచుతాడు కూడానూ.' రవి పశ్చాత్తాప పడ్డాడు.

ఓడిపోయినట్టు మొహం వేలాడేసిన భర్తను చూసి, 'మీకీ శాస్తి జరగాలిసిందే' అన్నట్టు మొహం పెట్టింది శ్రీదేవి.

* *


ఆ రాత్రి 'జనతా'కే శేఖరం వెళ్ళి పోయాడు.

మర్నాడు రవి చేతిలోనించి పేపరందిపుచ్చుకుంటూ, 'నిన్నేదో శుభవార్త చెబుతానంటిరే...' అడిగాడు వెంకటామయ్య.

'అబ్బే మరేం లేదులెండి. మేమే ఇల్లు మారుస్తున్నాం. ఆ సంగతి చెబుదామని...' నటిస్తూ నవ్వాడు రవి.

వాళ్ళు ఇల్లుమారటం తనకెలాగ శుభవార్త అవుతుందో అర్థంకాక బుర్ర తడుముకుంటూ వెళ్లిపోయాడు; పాపం వెంకటామయ్య.

(అయిపోయింది)



సీరియల్



విమలారామం

జరిగిన కథ

మాధవరావు ఆ వూళ్ళోకి స్కూలుమాస్టారిగా వచ్చాడు. ఎవరికో ఉపకారం చెయ్యపోతే అతను తుక్కుకాటుకు గురి అయ్యాడు. బామ్మగారు అతన్ని యింటికి తీసుకువచ్చింది. అనురాధ తొలి చూపుల్లోనే అతన్ని ఆకర్షించింది. ఆమె తండ్రి అభిప్రాయం ప్రకారం అతను ఆ యింట్లోనే వుండిపోవలసి వచ్చింది. ఆ రోజున తూలుతూ వచ్చాడు మాధవరావు. అతనుకూడా తన తండ్రిలాగా తాగుబోతు అయినందుకు విచారించింది అనురాధ. అతనికి హితబోధ చేసింది. మాధవరావు తప్పు తెలుసుకున్నాడు. ఆతర్వాత అనురాధ అతనికి మరింత చేరువైపోయింది. ఆ తర్వాత అతనిదగ్గర చదువు కోవడం ఆరంభించింది.

6

అంతుపట్టని జ్వాల ఏదో హృదయంలో నాలుకలు త్రిప్పుతోంది. అంతరాలను దహిస్తోంది. దీనినే పరిభాషలో ఈర్ష్య అంటారేమో! 'కళ్ళెదుటికిరాని మనిషిపై అసూయ ఎందుకు?' అని మొండిగా నన్ను నేను కసురుకున్నాను. విసురుగా పైకి లేచాను.

అతడు బయటకు వస్తూ, 'క్షమించు రాధా! ఆమె నా మాట వినలేదు. మనస్సుతో ఏం చెప్పినా వింటుంది కాని—నోటితో ఏమన్నా నవ్వి వూరుకుంటుంది. అపురూపమైన వ్యక్తులతో వచ్చిన చిక్కే [illegible]' అన్నాడు.

తిరస్కారాన్ని భరించలేని మనస్సు భగ్గున మండిపోయింది. నిలువెల్లా ఆవిరి లెత్తిపోయింది. మరొక్కక్షణం అక్కడ నిలువలేకపోయాను

గది గుమ్మం దాటబోతున్న నా చేయి నమాంతంగా అతను పట్టుకున్నాడు. చకితురాలనై అతని కళ్ళల్లోకి క్రోధంగా చూసాను అతని కళ్ళు ఎప్పట్లా నవ్వుతూనే ఉన్నాయి ... అప్రయత్నంగా నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

'నిన్నింత నొవ్వచేయాలని అనుకోలేదు రాధా! దీనికంతకూ ఆమే కారణం...' అంటూ నన్ను తీసుకొని తెర తొలగించి లోపలికి నడిచాడు అతను.

చెయ్యి విదిలించి వెళ్ళిపోవాలనుకున్న నేను అచేతనంగా అతన్ననుసరించాను. నా ఆశ్చర్యానికి అంతు లేదు. అక్కడ ఏ అపురూపమైన స్త్రీ మూర్తి లేదు...కాని, ఒక స్టాండు మీద ఒక పెద్ద బోర్డు... దాని మీద నీలితెర ఉన్నాయి ... అయితే, ఇంతసేపు నన్నాటాడించిన అపురూపమైన వ్యక్తి ఈ తెరమాటున దాగి ఉందన్న మాట! తెరలో తెర. ఆ తెరలో ఎవా అప్సర?

ఆశ్చర్యంగా అతని వైపు చూసాను. అతని ముఖంలో చిరునవ్వు చిందులు వేస్తోంది.

వెనుకగా వచ్చిన రాజు, రవి ఏక కంఠంతో, 'ఇక్కడ ఎవరూ లేరే?' అన్నారు.

'ఉన్నారోయ్!...అదిగో తెర చాటున...'

అతని మధుర పరిహాసం అంతవరకు మండిన మనస్సుపై స్వాతివాన కురిపించింది. అయినా, అతని మనస్సుతో మాట్లాడే ఆ అపురూపమైన వ్యక్తి ఎవరో చూడాలన్న ఆత్రుత మరి నన్ను నిలువనీయలేదు.

'ఎవరిదో చూడకూడదా ?'

'చూపించాలనేగా నిన్ను తీసుకువచ్చింది?' అని నవ్వుతూ ఆ నీలితెరను తొలగించాడతను.

నా గుండె గొంతుకలోకి వచ్చింది. ఒళ్ళంతా ఏదో విద్యుత్తు ప్రవహించినట్లు ముడుచుకుపోయింది హృదయవీణ శ్రుతి చేసుకుంది. నా మనస్సు నావరించుకున్న నీలితెర తొలగిపోయింది.

'అక్కయ్య బొమ్మ అది...' అని రాజు అంటే, '...బలే బావుంది' అని రవి పూరించాడు.

'కాని, మీ అక్కయ్యకు ఆ బొమ్మ అంటే బలేకోపం తెలుసా!' అన్నాడతను—నాకు సిగ్గు ముంచుకొచ్చింది

'...ఎందుకు ?' రవి తెల్లమొహం వేసాడు.

'ఏమో, నాకేం తెలుసు? మీ అక్కనే అడుగు.'

రవి నావైపు తిరిగాడు. 'ఏడిశావులే వెధవాయ్ ! ఇకపోయి ఆడుకోండి. ఈ పూటకి చదువు చాలు' అన్నాను 'వాళ్ళిద్దరూ అదే అదనుగా తుర్రుమని పారిపోయారు.

నా దృష్టంతా అతని హృదయంతో మాట్లాడే చిత్రంపైనే ఉంది. ఇన్నాళ్ళూ చేష్టలతో, మాటలతో మాత్రమే వ్యక్తపరచిన అతను తన

హృదయాన్నివ్వాడు వర్ణలిఖితం చేసాడు.

వసంతగానంలో మైమరచిన మయూరిలా నా మనస్సు నృత్యం చేసింది. అనిమిషనేత్రనై ఆ చిత్తరువునే చూస్తూండిపోయాను. ఆనాడు గానకచేరీ చేసినప్పుడు కూర్చున్న భంగిమలో నా రూపాన్ని అపురూపంగా, అత్యంత కౌశలంగా చిత్రించాడు అతను. ఆనాడు కట్టుకున్న అదే చీర, అదే రంగుజాకెట్టు, చేతుల్లో శారద... వీణకు ముందుగా హారతి పళ్ళెము. దానిలో కుంది, కుందిలో ఒత్తి...ప్రక్కన పూలు. అతని పరిశీలనాశక్తి నా కత్యద్భుత మనిపించింది. ఎన్నోసార్లు వీణముందు కూర్చున్న నేను ఎలా ఉంటానో అద్దంలో చూసుకోవాలనుకునేదాన్ని... ఆ కోరిక నెరవేరాలంటే గదికి సరిపడా అద్దం కావాలి! నా పిచ్చితనానికి నవ్వుకునేదాన్ని.

కాని, చిత్రంగా ఆ కోరిక ఇలా తీరింది. అద్దంలాంటి అతని మనస్సులో ప్రతిబించిన నా రూపం నా కళ్ళెదుట కాంతులీనుతోంది. పైగా చిత్తరువులోని రాధ ఫోటో తీయించుకోవటంకోసం కూర్చున్న పిచ్చిపిల్ల కాదు. వీణాగానంలో లీనమై అరమోడ్పు కన్నులతో పెదవులు అలోకగా కదుపుతూన్న గాయని! ఆ భావన చిత్రించటం ... ప్రతిరూపానికి ప్రాణప్రతిష్ఠ చేయటం సాధారణ విషయంకాదు. అతడు నిజంగా గొప్ప చిత్రకారుడు! నేను వాస్తవంగ అదృష్టవంతురాలను!

ఇంతటి పరిపూర్ణ కళాహృదయాన్ని నివురుగప్పిన నిప్పులా తనలో దాచుకున్న అతడు అదే మందహాసంతో, నావైపు చూస్తున్నాడు...నాలోకి చూస్తున్నాడు. నా ఆంతర్యంలో మరొకమెట్టు చేరుకున్న అతని వ్యక్తిత్వం నన్ను మరింత చిన్నదన్ని చేసింది.

'రాధా! నామీద కోపం పోయిందా?'

'ఊహుఁ! మరింత హెచ్చింది.'

'ఏం? ఎందుకని?'

'మీరింకా నన్ను దూరం చేస్తున్నందుకు.'

'నువ్వే దూరమయితే నీరూపం, నీప్రతిరూపం నాకింత దగ్గఱగా ఎలాఉంటాయి?'

'అది మీలో రహస్యం! నాకెలా తెలుస్తుంది?'

'నీమనస్సు కన్నీ తెలుసు...'

'ఊహుఁ!... మీరింత గొప్ప చిత్రకారులని నాకెప్పుడూ చెప్పలేదే?'

'ఇప్పుడు మాత్రం అంత గొప్పవాడినని ఎవరు చెప్పారు నీకు.'

'నా మనస్సు.'

ఇద్దరికీ నవ్వు వచ్చింది.

'మీ శంభుతాత బొమ్మవేసింది కూడ మీరే నన్నమాట.'

'అవును.'

'...ఆ చిత్రకారు డెక్కడో ఉన్నాడని ...ఎప్పుడో పరిచయం చేస్తానని...'



'...అన్నది నిజం. సమయం వచ్చింది. ఇప్పుడిలా పరిచయం చేసానుగా!'

'అవును, గొప్పవాళ్ళెప్పుడూ తమ గురించి చెప్పుకోరు.'

'...వీణాగానానిదా ... లేక వీణమీటిన వారిదా గొప్పతనం ?'

'వీణ ఎలా మీటితే అలా పలుకుతుంది.'

'అలాగే చిత్రలేఖనం కూడ...'

'...అంటే ?'

'కళాకారునిలోని అంతశ్శక్తిని వెలికి తీయగల సంఘటనలు-వ్యక్తులు అసాధారణంగా లభిస్తుంటారు. తన్మయురాలైన గాయని చిత్రం చిత్రించాలని నీ కచ్చేరి అయిననాడే ప్రారంభించాను. అంతా పూర్తి అయింది. కాని కళ్లల్లో ప్రతిఫలించవల్సిన తాదాత్మ్యస్థితి అనుకున్నంత బాగా రాలేదు. ఆఖరికి నిన్ను పిలిచి ఒకసారి వీణ వాయించు రాధా — అని అడుగుదామనుకున్నాను...నా మనస్సులో ఈ కోరిక మెదిలినదే తడవు నాకు నీ మధురగానం వినపడింది. నా ఆనందానికి అవధిలేదు-సరస్వతీదేవి ప్రత్యక్షమైనప్పుడు ... కవితా శక్తిని ప్రసాదించమని పినవీరభద్రుడు అడుగుదామనుకున్నాడుట!...ఆతని మనస్సు తెల్సుకొని ఆమె, అడగటానికిముందే ఆ కోరిక తీర్చివేసింది! అలానే నా కోరికా తీరింది. నా మనస్సులో నీ మూర్తి ప్రత్యక్షమయింది. తన్మయంలో అరమోడ్పులయిన నీ కళ్ళ కాంతులు నింపుకున్నాయి. నా కుంచె పరు

రాగధార

గెత్తింది. నా తపస్సు పూర్తయింది. చిత్రరచన ముగిసింది...'

'...సామి నిన్నే కోరి మరులుకొన్నదిరా' అని గానంచేసిన గాయని మనస్సులో ఒక సౌజన్యమూర్తి రూపు కట్టాడు. కాని, ఆ మూర్తి చేతి కుంచెలో ఆ గాయని జీవించింది. ఎంత అపురూపమైన అనుభవం ?

'...ఈ గాయని నా మనోగీతాన్ని ఆలాపన చేస్తోంది రాధా! ... ఈ అనుబంధానికి గుర్తుగా ఈ కానుక స్వీకరించు...'

నా ప్రతిరూపాన్ని అతను నా చేతి కందించాడు. నా చేతులలో తన హృదయ కమలాన్నుంచాడు

ఆ అనుభూతిని నా జీవితంలో మరువలేను. ఒక చిత్రకారుని ఉద్దీపించకలిగిన నా జీవితం ధన్యం !

* * *

మనసులో తృప్తిగా ఉన్నప్పుడు కాలం పందెపు గుర్రంలా పరుగెడుతుంది. మనస్సులో పూచినపూలు పరిమళాలుగా మధురానుభూతుల్ని వెదజల్లుతుంటే జీవితమంతా స్వర్గతుల్యమవుతుంది.

నా వీణసాధనకు అతను కారకుడయితే—అతనిచేతి కుంచెకు నేను పని కల్పించాను. ఇరు హృదయాల్ని రాగమాలిక పెనవైచుకునే మధురక్షణాలకు అంతకన్న ఆలంబన ఏం కావాలి?

పుస్తకపఠనం, అప్పుడప్పుడు కుట్లు—అల్లికలు, దొడ్లో పూలమొక్కలసేవ — రోజులు మధురంగా, మనోజ్ఞంగా గడిచిపోతున్నాయి.

ఎక్కడినుంచో ఓ తెల్లగులాబి మొక్క తెచ్చి, '...నీ పూలతోటలో ఈ గులాబికి కూడ చోటీయగలవా రాధా!' అని అందించాడు అతను.

తెల్లగులాబి లేనిలోటు తీరింది. 'తెల్లదనం స్వచ్ఛతకు గుర్తు. అందుకనే మల్లెపూలన్నా — తెల్లగులాబులన్నా నాకమిత ప్రేమ...' అతని మాటలలో ఎంత ఆకర్షణ? అతని భావనలో ఎంత అందం?

ఆ తెల్లగులాబిపై ప్రేమ జలాన్ని చిలకరించి రాగస్పర్శతో శుశ్రూష చేసాను. త్వరలోనే ఆ మొక్క తాను పూలు పూసింది-అతని అందమైన కన్నులలో అనురాగ—సుమాలు పూయించింది. ఆ విరుల నందుకున్న నా హృదయం మయూరిలా నృత్యం చేసింది.

పిన్నికి కూడ నాతోపాటు పూతోటలో శుశ్రూష చేయటం అలవాటు. పూలతో మూగబాస లాడుతూ ఆమె ఆనందిస్తుంటే అంత బాధలోను నా హృదయంలో అనంతమైన తృప్తి నిండుకునేది.

ఆ వేళ తోటపనిచేసి ఇద్దరం కలిసి ఇంట్లోకి వస్తుంటే తూలి పడబోయి నన్ను పట్టుకుంది. పిన్ని కళ్ళుగట్టిగా మూసుకొని అక్కడే కూలబడి పోయింది. కళ్ళు తిరిగాయి కాబోలు! గబుక్కున వాంతి చేసుకుంది. నా మనస్సు గిలగిలలాడింది. బామ్మని, నాన్నగార్ని గట్టిగా పిలిచాం. ఆయన కంగారుచూసి నేను మరీ బెంబేలు పడిపోయాను.

పిన్నిని లోపలికి తీసుకువచ్చాక బామ్మ మంచినీళ్ళిచ్చి ఆమెను పరీక్షగా చూసి చిన్నగా నవ్వుతూ అన్నది. '...పసిపిల్లలు గాళ్ళు కంగారుపడితే డాక్టరుని నువ్వే అధైర్యపడతావేమిట్రా అబ్బాయ్! తన కాడికి వచ్చేవరకు తెలియదంటారిందుకనే! మరేం భయంలేదు - అమ్మాయి తన కడుపు చల్లగాని నీళ్ళోసుకుంది...'

నాన్న, నేను ఒకరి ముఖాలింకొకరం చూసుకొని ఫక్కున నవ్వుకున్నాము. పిన్ని



రాగధార

సిగ్గులమొగ్గైంది. మా మనస్సులు దూది పింజలయ్యాయి.

ఆ క్షణంలో పూజించినంతగా నేనెప్పుడూ ఆ దేవుని ఆరాధించలేదు!

* * *

సుఖశాంతులు కాలాన్నిట్టే పరిగెత్తిస్తాయి. దాదాపు నా కోర్సంతా అయిపోవచ్చింది. పరీక్షలు దగ్గరయినాయి. నా అనుమానాలన్నీ తీర్చటాని కతనుండనే ఉన్నాడు. తప్పక పాసవగలనన్న నమ్మకం కుదిరింది. ఇలా ఉండగా ఒకరోజున ఉన్నట్టుండి తానూరికి వెళ్ళాలన్నాడతను. వేసవి శెలవలు నెల్లాళ్ళూ ఎక్కడికీ వెళ్ళనివాడు ఇప్పుడు స్కూలు తెఱిచాక వెడతానంటుంటే నా కాశ్చర్యం కలిగింది. ఎందుకో నా మనస్సు విలవిలలాడింది.

నా మనోభావాలు గుర్తించినవాడిలా, 'తిరిగి రావటానికి వారంరోజులు పడుతుంది. జాగ్రత్తగా చదువుతూఉండు.' అని అన్నాడు. అతను వెళ్ళిపోయాడు......

మనస్సు సమాధానపరచుకొని చదువులో పడ్డాను. కాని, అతడిచ్చిన గడువు అయిపోయింది...మనస్సు పరిపరివిధాల పోయింది.

పదిరోజులయినా అతని జాడలేదు, ఉత్తరమూ లేదు. అతను లేనప్పుడుగాని అతనింట్లో ఇచ్చిన నిండుతనం తెలియలేదు.

చదువుమీద శ్రద్ధ సన్నగిల్లింది. ఏదో వస్తువు చేజారిన అసంతృప్తి. అర్థంకాని నిస్పృహ...అంతులేని నిరీక్షణలో క్షణాలు యుగాలుగా గడుస్తున్నాయి. బాధాభరితం చేస్తున్నాయి.

చేతికి పెట్టుకున్న గోరింటాకు దోరగా పండింది. అలా చేతివ్రేళ్ళను చూసుకునేసరికి అతనొకసారి అన్నమాటలు గుర్తుకు వచ్చాయి.

'దంతంబొమ్మకు కెంపులద్దినట్టుంది రాధా!'

ఆ మధుర వాక్కులతో రంజింపజేసిన అతను ఈవేళ ఉంటే ఎంతబాగుండేది? అతనెందుకు రాలేదు? అతనిక రాడేమో? రాకపోతే ఏంచేయగలను? ఈ లోటు ఎలా తీరుతుంది? ఈ అనుబంధాన్ని త్రెంచుకొని అతను వెళ్ళిపోగలడా ?...మనస్సులో పూజలందుకుంటున్న వ్యక్తి అలా అన్యాయం చేయగలడా ?... ఊహూఁ! అతను వెళ్ళిపోలేదు. వె ళ్ళి పో లే డు. తప్పకుండా వస్తాడు...

'ఇంకెంతసేపు అలా గోరింటాకు అందాన్ని చూసుకుంటావు అనూ! నీ దృష్టే తగిలేలా ఉంది.'

ఉలిక్కిపడి పైకి లేచాను. కిలకిలా నవ్వుతోంది మాధవి !

సిగ్గును దాచుకుంటూ 'ఎప్పుడొచ్చావే!' అన్నాను.

'ఇంటికి వచ్చి పదిగంటలు—ఇక్కడికి వచ్చి పదినిమిషాలు ముగిసాయి. నీవెక్కడో ఊహాలోకాల్లో తేలియాడుతుంటే ఈ భూమిమీద నాలాంటి చిన్నవాళ్ళు ఎలా కనిపిస్తారు చెప్పు! ఏ అదృష్టవంతుడో మనస్సు దోచుకొని ఉంటాడు. అవునా! నువ్వు చెప్పకపోయినా నీ గులాబి చెక్కిళ్ళు, అదిరే అధరాలు, చంచలనేత్రాలు చెప్తున్నాయి లేవే...' తన చేతులతో చుట్టేసింది మాధవి.

'పోవే! ఇదేనా నువ్వు కాలేజీలో నేర్చుకుంటున్నది !'

'మరేమనుకున్నావో! వద్దన్నా వచ్చి పడుతుందే చిట్టితల్లీ! ఇప్పటికి వచ్చిన ప్రేమలేఖలు ఆరుడజన్లు — నా కంటి చూపులతో హృదయాలు పారవేసుకున్న భగ్న ప్రేమికులు నాలుగుపదులు—వెంటబడి వెంప చెళ్ళు మనిపించుకున్న ప్రేమపక్షులు రెండు పుంజీలు...ఇంకా ఎన్నని చెప్పను? ఈమధ్య గుర్తుండక ఓరిస్టు తయారు చేద్దామని మొదలు పెట్టాను ..'

ఇద్దరం ఫక్కున నవ్వుకున్నాము.

'అయితే; సంఘసేవిక వయ్యావు.'


'మరి మాటలా! యమ బిజీ అనుకో! ఒక్కసారి అలవోకగా చూస్తే చాలు తమ జన్మ తరిస్తుందని దరఖాస్తులు, తమ హృదయాలింత దారుణంగా దోచుకోవటం అన్యాయమని పిటీషనులు, వాటిని చూసి నవ్వాపులు...మరి నామీదే సీత కన్నేమిటని —అప్పీళ్ళు,... ఓహో, సమాధానాలు, తీర్పులు, సవరణలు—వీటితోటే నాజీవితం గడిచిపోతోందనుకో !'

'ఏమైనా అదృష్ట వంతురాలివి !'

'పిచ్చిపట్టనందుకు సంతోషించవేతల్లీ! నువ్వే కాలేజిలో చేరిన్నంటే ఈపాటికెంతమంది భగ్న ప్రేమికులు ఆత్మహత్య చేసుకుని వుందురో...'

'ఎందుకని ?'

'ఆడదాన్ని నన్నే పరవశింప జేస్తుందే నీ అందం! ఇక మగవాళ్ళ మాట ఏమని చెప్పను! దంతము, గులాబీలు, మంచి గంధము, మధువు కలబోసి తయారుచేసిన నీ ఒళ్ళు, ముసిముసి నవ్వుల ముత్యాలు కురిపించే నీ పళ్ళు, యువకుల గుండెల్లో నిర్దాక్షిణ్యంగా కసుక్కున మన్మథ బాణాల్ని దింపేసే నీ కళ్ళు...'



'హంతొస్మి! చాలు చాలు కాని, ఏమిటే అంతకంతకీ అల్లరిపిల్ల వైపోతున్నావ్!'

మాధవి ముద్దు ముద్దుగా నవ్వుతూ, 'చిలిపివాళ్లను చూస్తేనే అల్లరి పుట్టుకు వస్తుందిలే!' అంది.

'నేనేం చిలిపిదాన్ని కాదు...'

'నీ బుంగమూతి చెప్తూనే వుంది కాని ..నంగనాచిలా దాచక నిజం చెప్పు!'

'ఏముంది?...ఏముంది?...ఏమీ లేదు.'

'నువ్వు చెప్పకపోయినా గోడ మీద వేలాడుతున్న చిత్రంలోని నా నెచ్చెలి—వీణాపాణి — మధురగాయని అనూరాధ చెప్తోంది లేవే!'

అప్పుడే దాని కళ్ళు ఎప్పుడు పడ్డాయో! ఇక తన ప్రశ్నలతో నన్ను రాపాడేస్తుంది బాబోయ్!

నా మౌనం అలుసుగా తీసుకొని, 'ఉత్తరాల్లో నువ్వేమీ వ్రాయకపోయినా అమ్మదాకా వచ్చిన సంగతులు నాకు తెలిసాయి లేవే!...నేనంటే నీకు పరాయి దాన్నయి పోయాను కాని...నాకెప్పుడూ నువ్వు కావాలే రాధా!' అన్నది మాధవి.

నా మనస్సు చివుక్కుమంది. 'ఎందుకే అంత మాటంటావు!'

అంతలో ఫక్కున నవ్వింది మాధవి. 'ఊరికే అన్నా కాని...ఇప్పుడు నీ ముద్దు మోము చూస్తే ఎంతటివాడికయినా కవిత్వం పుట్టుకు వస్తుంది తెలుసా! ఆ చిత్రకారుడే ఇక్కడ ఉంటే కుంచె కదలకుండా ఉండేదా? ఈ గోరింటాకు అందం నన్నీ అహన్ని కవ్వింపకుండా ఉండేదా?'

నేమా ప్రస్తావన మార్చేయాలని నవ్వేస్తూ, 'ప్రేయసితో ప్రియునిలా సాగదీస్తున్నావు కానీ—నువ్వే కట్టుకోరాదటే అంత ఇష్టమైతే...' అన్నాను.

'ఆ పనే చేస్తును. ఇంతలో నా మన సెక్కడో పారేసుకున్నాను.'

'ఎవరో ఆ అదృష్టశాలి?'

'నీ హృదయం దోచుకున్నంత అదృష్టవంతుడు కాదనుకో!'

'మధ్యలో నన్నెందుకు కికికిస్తావు కాని—డొంకతిరుగుడు మాని అసలు విషయం చెప్పు.'

'అదేమిటే అమ్మడూ ... పెళ్ళికూతురివై ఉడికిస్తున్నావు!' అంటూ వచ్చింది బామ్మ.

నా గుండెల్లో ఆనందం పొంగి పొరలింది. మాధవి కళ్ళల్లో వెన్నెలకాంతి,

బుగ్గల్లో విరబూసిన సిగ్గు కొంత కథ చెప్పాయి. 'చల్లకు వచ్చి ముంత దాస్తా వేమే!'

రాగధార

'అబ్బే, నేనేం దాచాను?'

తానప్పుడే మాధవి తల్లి ద్వారా పెళ్లి కొడుకు వివరాలు తెల్సుకు వచ్చిందట బామ్మ! పట్నంలోనే పెళ్ళిచూపులు అయి పోయాయిట. మాధవి తండ్రి అక్కడే పెద్దల ఎదుట పెళ్ళివారితో మాట్లాడి అన్నీ స్థిరపరిచేసారుట! అన్నీ అలా అనుకోకుండా జరిగాయట, అంతా విని తృప్తిగా తల పంకించాను.

'దొంగనాన్నవి నువ్వే!' మాధవి బుగ్గలు నొక్కాను.

'కాదు నువ్వే!

'పెళ్ళిచూపులప్పుడు నన్ను పిలిచావు కాదేం? అప్పుడే అతనికి నా దృష్టి తగులు తుందనా?'

'కాదు నువ్వు నా చేతిలోని పండును లాక్కుపోతావేమోనని...' అని ఫక్కున నవ్వింది మాధవి.

'అలాగే అంటూ ఉండు. నీ అల్లరి అణిగేరోజు వస్తుందిలే! ఇంతకీ కాబోయే బావగారి ఫోటో తెచ్చావా లేదా?'

'లేకపోతే నువ్వూరుకుంటావా? ... ఇదిగో!' అంటూ పాకెట్టులో దాచిన కవరుతీసి ఫోటో బయటకు తీసింది

'భద్రమైనచోటనే దాచుకున్నావే!' అన్నాను నవ్వుతూ.

ఎరుపెక్కిన బుగ్గలతో నన్నో గిల్లు గిల్లింది మాధవి.

'అమ్మో!... ఈ పిల్ల కండచీమలా కుడుతుందని పాపం ఆయనకి తెల్సునో తెలియదో...' అన్నాను ఫోటోను చూస్తూ. అందంగా ... ఆకర్షణీయంగా ఫుల్ సూటులో ఉన్నాడు పెళ్ళికొడుకు.

'పిల్లికళ్ళు ... దొడ్డముక్కు ... కోతి ముఖం... ఏం బాగాలేదు కదూ!'

'ఇలాగే అన్నావని పెళ్ళి పందిట్లోకి రాగానే చెప్తాలే...'

ఇద్దరం నవ్వుకున్నాం. ఆ తర్వాత కాసేపు ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ గడిపాను. ఆమె ఏదో అడగాలనుకుంటూంది కాని, అడగలేకపోతోంది. తనే నేనే చెప్తానని ఎదురుచూస్తోందో మరి!

(ఇంకా ఉంది)

పిల్లలు—ఆరోగ్యము

తల్లిపాలే మంచి ఆహారం!

పిల్లలకి సంవత్సరం నిండేదాకా తల్లి పాలకన్నా మంచి ఆహారం మరొకటి లేదు

తల్లిపాలు పిల్లలకి ఆరోగ్యకరమైనవి. వాతావరణంలోని సూక్ష్మజీవుల చేరికకి అవకాశం ఉండదు. సీసాపాలు పట్టే పిల్లలకి తరచు వచ్చే విరోచనములు, కడుపు ఉబ్బరం తల్లిపాలు తాగే పిల్లలకి రావు. శరీరానికి మేలుచేసే సూక్ష్మక్రిములు కొన్ని, పేగులలో ఉత్పత్తి అవుతాయి. అలాంటి క్రిములు తల్లి పాలుతాగే పిల్లలలో బాగా వృద్ధిచెందుతాయి.

అయితే తల్లి అనారోగ్యంగా ఉన్న సమయంలో కొంతకాలం పిల్లలకి పాలివ్వడం ఆపేయాలి. ఆ సమయంలో డబ్బాలలో దొరికే పాలు యివ్వడం మంచిది. తల్లికి నీరసంగా ఉన్నప్పుడు, మతి స్థిమితం లేనప్పుడు కూడా బిడ్డకి పాలివ్వడం మంచిది కాదు.

బిడ్డకి పాలు ఎలా యివ్వాలి?

పిల్లలకి బాగా ఆకలి అయిందని తెలిసినప్పుడే పాలు యివ్వాలికానీ ఎప్పుడు పడితే అప్పుడు ఏడుస్తున్నారు కదా అని యివ్వకూడదు. తల్లి తాను సరిగా కూర్చొని, ఒళ్ళో బిడ్డని సరిగా పడుకోబెట్టుకోవాలి.

ఒక్కొక్కప్పుడు తల్లి పాలిచ్చే సమయంలో సగంలోనే బిడ్డ నిద్రపోవడం జరగవచ్చు. అలాంటప్పుడు నిద్రపోయింది కదా అని అలాగే పడుకోబెట్ట కూడదు. నిద్ర లేపి పూర్తిగా తాగేవరకూ యివ్వాలి. ఒక వేళ బిడ్డకి కడుపు నిండినదని తోస్తే మిగిలిన పాలని పిండివేయడం మంచిది. ఒకసారి ఒకవైపు పాలని పూర్తిగా యివ్వాలి.

పాలివ్వడం అయిన తర్వాత బిడ్డని జాగ్రత్తగా తల్లి తన భుజంపై పడుకోబెట్టుకుని వీపుమీద మెల్లిగా నిమరాలి. అలా నిమిరితే త్రేణుపు వస్తుంది. అలా రాని పక్షంలో బిడ్డ వీపుమీద చిన్న దెబ్బ వేస్తే త్రేణుపు వస్తుంది. త్రేణుపు వచ్చిన తర్వాతే బిడ్డని పక్కమీద పడుకో బెట్టాలి. బిడ్డనెప్పుడూ కుడివైపుకే పడుకోబెట్టటం మంచిది.

తల్లులు తెలుసుకోవలసినవి!

తల్లి ఎప్పుడూ తన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ ఉండాలి. సంపూర్ణమైన ఆహారము, తగిన విశ్రాంతి, వ్యాయామము ఉండటం అవసరం. అనవసరమైన ఆలోచనలకి తావివ్వకూడదు. అనారోగ్యం ఏదైనా ఉంటే వెంటనే తగిన చికిత్స తీసుకోవాలి గానీ అశ్రద్ధ చేయగూడదు. తల్లి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి. వృధా శ్రమ, అలసట ఉండకూడదు. ఎక్కువగా ప్రోటీన్లు, విటమిన్లుగల ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి. కాల్షియం ఎక్కువగా ఉండే పదార్థాలని తీసుకోవడం ఎంతో మంచిది.

పిల్లల ఆరోగ్యంలో మార్పు చాలావరకూ తల్లి తీసుకునే ఆహారాన్నిబట్టి ఉంటుంది. ఉల్లిపాయలు, కాబేజీ, చాక్‌లెట్‌లు, పూరగాయలు మొదలైనవి తల్లి తినడం వల్ల పిల్లలకి విరోచనాలు పట్టుకుంటాయి. కాబట్టి తల్లి అలాంటివి తినడం మంచిది కాదు. పళ్ళు, పాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోడం మంచిది.

పాలు సరిపోతున్నదీ లేనిదీ తెలుసుకోవడం ఎలా?

బిడ్డ పాలు తాగిన వెంటనే సంతృప్తి కల్గినట్లు కన్పించాలి. పాలు తాగిన తర్వాత రెండు మూడు గంటలు బాగా నిద్రపోవాలి. బరువు మామూలుగా పెరగాలి.

మొదటినెల దాటిన తర్వాత రోజుకి ఒకసారైనా బిడ్డకి డబ్బాపాలు పడుతూ ఉండాలి. అందువల్ల తల్లికి కాస్త విశ్రాంతి తోపాటు బిడ్డకి సీసాతో పాలు తాగటం కూడా అలవాటు అవుతుంది.

మన దేశంలో పిల్లలకి కనీసం ఒక సంవత్సరం నిండేవరకైనా తల్లిపాలు యివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పాలు యివ్వడం ఆపవలసి వచ్చినప్పుడు క్రమక్రమంగా తగ్గిస్తూ రావాలి. తల్లిపాల అవసరం లేకపోతే రొమ్ముమీద ఐస్‌బాగ్ పెట్టుకుంటూ ఎక్కువ నీరు తాగుతూ ఉంటే కొన్ని రోజులకి వాటంతటవే ఆగిపోతాయి.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

ఎక్కడుంది 'సభ్యత'?

కె. రామలక్ష్మి



'ఈ కాలం కుర్రాళ్ళకి మర్యాద తెలియదు' అని మళ్ళీ ఎవరైనా అంటే—గట్టిగా అరవాలనిపిస్తుంది నాకు! నిజమే చాలామందికి లేక పోవచ్చు. కాని వయస్సుమీరిన వాళ్ళలోనూ, వయస్సు మళ్ళిన వాళ్ళలోనూ ఎంతమంది కుందిట సభ్యత? ...బజారున వెడుతుంటే, థియేటరులో కూర్చుంటే, బస్సులో నిల్చుంటే —ఎక్కడో మూటి కొక్కరన్నట్టు మర్యాద తెలిసిన పెద్దవాళ్ళు ఎదురౌతారేమో. మిగిలినవాళ్ళంతా అంతంతే. ఆడదికదా అని తోసేసేవాళ్ళు, మోచేతులు గుచ్చేవాళ్ళు, వెకిలి నవ్వులు నవ్వేవాళ్ళు, కావాలని తగిలే వాళ్ళు, అసభ్యంగా మాట్లాడేవాళ్ళు—నిజానికి చెంపపెట్టలూ, ట్యాబుపాంటులూ వేసుకునే కుర్రాళ్ళు కాదు. నడివయస్కులూ, పెద్దలూ మాత్రమే. 'ఎవరేజిని ఎమ్మల్ని ఎక్కువగా ఏడిపించేదెవరని?' ఏ కాలేజి అమ్మాయినైనా అడిగి చూడండి—మ్యాచెంట్సు కాదు. పెద్దవాళ్ళే నని రసీదని చెప్తారు సమాధానం. కుర్రాళ్ళు నవ్వినా, అర్థంలేకుండా మాట్లాడినా—మనం పోనీ అనుకోవచ్చు. జీవితం అంటే ఏమిటో యింకా వ్యూహాలోకాల్లోనే ఉంటారు కనుక తామో - రాజేష్‌ఖన్నా ననుకుని పోజులు కొట్టితే—క్షమించవచ్చు. అరడజనుమంది పిల్లల్ని తల్లిదండ్రులనీ—అత్తగార్లాంటి బాస్‌నీ అందరినీ పెట్టుకుని – బస్సులో స్త్రీలని చిన్నచూపు చూసే పెద్ద మనుషులని—ఏమనాలి? వారి తత్వం ఎలా అర్థం చేసుకోవాలి? సినిమాకి ఒక్కరూ వెడితే—పక్కన కూర్చున్న వాడికి లోకువ. బజారువని చేసుకుంటే–రోడ్డుమీద వెడితే అందరికీ లోకువ? ఇంకెలాగ?

నిజానికి ఈ చిన్న మర్యాదలు—క్రమశిక్షణ చిహ్నాలు—ప్రపంచంలో నలుగురూ హాయిగా బ్రతకడానికివే నాంది. భోజనాల దగ్గిర, నలుగురిలో మసిలేటప్పుడు, సాటి వారితో మాట్లాడేటప్పుడు—కనీసపు సభ్యత పాటించడం ఎవరూ నేర్పకపోయినా రావాలి. పిల్లలకిటువంటివి నేర్పడం తల్లి కనీసధర్మం. రూడ్‌గా ప్రవర్తించడం సమాధానం చెప్పడం ఏదో గొప్ప అనుకోవడం—ఎప్పటికిపోతుందో, కామెడియన్ తెరమీద చేష్టలు—నిజజీవితంలోకూడా అంతందంగా ఉంటాయని అనుకోవడం—హాస్యాస్పదం, అలాగే అతిమర్యాదకుపోయి—ఎదుటివారి ప్రాణాలు తోడ్డం కూడా హాస్యాస్పదమే.

పెద్దవాళ్ళు మాట్లాడుకుంటుంటే—తలదూర్చడం, ఎదుటివారి అవస్థ గమనించకుండా తన ధోరణిలో పడిపోవడం—యిలా ఎన్నో చిన్నచిన్నవిషయాలు (నోటినిండా అన్నంపెట్టుకుని మాట్లాడ ప్రయత్నించడం!) పూర్వంలో చాలా పెద్దలక్షణాలుగా పరిగణింపబడేవి. కాని ఈ రోజుల్లో అలవాట్లయిపోయాయి!

ఇంకోసంగతి. బస్సుక్యూలో ఎంతహాయిగా ఎంతబాగా నిలబడిఉంటారో చూశారా? కాని తీరా బస్సు రానివ్వండి—లోపల ఎవరో బంగారునాణేలుకాని ఏసిరారా అన్నట్టు బస్సుమీద పడిపోతారు. ముందున్న చిన్న చిన్న స్కూలుపిల్లలని సహితం తోసిపారేస్తారు తీరా బస్సులో ఎక్కాక పిల్లలు కనక కూర్చునివుంటే 'ఏం లేచి సీటివ్వకూడదూ, కొంచెంకూడా మర్యాదల్లేవు' అంటారు!! యిలాంటివాళ్ళకి ఎందుకివ్వాలి అనుకుంటారు పిల్లలు తప్పేముంది?

మనకిలేని క్రమశిక్షణగా, మంచిమర్యాదలు పిల్లలకు లేవని వాపోవడంలో అర్థం లేదు. మనం ఎటువంటి ఉదాహరణని అందిస్తే—పిల్లలు అదే అందుకుంటారు. నా స్నేహితురాలు కబుర్లుచెప్పి వెళ్ళిపోడానికి లేచేసరికి మావాడు కాస్త తలుపుతీసి పట్టుకున్నాడు 'థ్యాంక్యూ' అంది నవ్వుతో. 'నాన్నగారెప్పుడూ అలాగే తలుపు తెరుస్తారంటే' అన్నాడు వాడు, అంతేకదా మరి!!

శిశిరంలో...

పాడలేని వేళ ఎలకోయిలైె నేను
రాగతంతులు మీటి రవళించగా లేను

శిధిల శిశిరము జూసి చిన్నబోయిన నేను
మాధురీ సుధలతో మహిని నింపగలేను
విరహవేదన తోడ వేగిపోయే వేళ
ఆలపించగలేను ఆశ్లేష గీతికను ॥పాడ॥

నవసిపోయెడి విరులు దీనముగ నవ్వేను
కుమిలిపోయిన కురులు ఇరులతో
మొరపెట్టె
ఎదురుచూసిన కనులు వేసారిపోయినవి
పండుటాకుల చూసి పాడలేదీగుండె
॥పాడ॥

—పై. డి. పాల.



పెళ్ళికి మందు

పాలడుగు వెంకటేశ్వరరావు

"ఇదిగో నిన్నే ఇంకా ముస్తాబవలేదా మళ్ళీ పొలాన్నుంచి ముసలాడొస్తాడు" అరుగుమీద నుంచునివున్న నారాయణ లోపలికి కేకేశాడు, సీతాల్నుద్దేశించి.

గూట్లో అద్దంలో ఆకరిసారి మొహం చూసుకుని సీతాలు గబ గబా బయటికి వచ్చింది.

"ఏ దొచ్చినా పట్టలేవు. మనిషికి వూపిరాడనీవు. పద పద"

బుజంమీద కండువా సరిచేసుకుని నడిచాడు నారాయణ. అతని వెనకే వుషారుగా అడుగులేసింది సీతాలు. చింత పూల రవిక నడుముకి బిగుతుగా బిగించి కట్టి పైన చెంగావి చీర చెంగు దోపుకుంది సీతాలు. కొప్పు ముడివేసి ప్రక్కన గన్నేరుపువ్వు తురిమింది. చంపలకి అద్దిన పవుడరు చిరు చెమటకి కరిగిపోతున్నది.

నారాయణ చారల చొక్కా వేసుకుని నడుంకి సిరుకావి పంచ బిగించాడు.

ఇద్దరూ చకచకా నడిచి వూరుబయటకొచ్చారు.

సాయంత్రపు సూర్యుడు ఎర్రగా మొహం చేసుకుని పడమట వాలిపోతు న్నాడు.

"ఈ సంగతి ముసలాడికి తెలిస్తే నుక్కలిరగదంతాడు" భయం భయంగా అన్నాడు నారాయణ. సీతాలు కిసుక్కున నవ్వింది.

"అబ్బో అవి! ఏళ్ళొచ్చాయి. ఏం లాభం! ఇంకా బాబంటే గజగజ వణుకు చిన్నపిల్లాడిలాగా."

"ఏంటే ఆ మాటలు?"

"కాకపోతే ఏంటి? అట్టా ఆడపిల్లలాగా భయపడ్తావు?"

"నా కోసం వచ్చిందంటేనా?"

"ఊహూ! ఏం చేస్తావేంటి? రాసు

వయ్యగార్ని చూడు. అయినా నీకుమల్లే తండ్రంటే ఇట్లా వణికిపోతాడేంటి? నీకంటే చిన్నాడేమో కూడా."

"ఆయన్దారి వేరులేవే! బస్తీలో చదువు కుంటున్నాడు."

"అయితేమాత్రం! నీ అంత అన్యాయమా?"

"నీ మొహంలే" నారాయణ విసుగ్గా అన్నాడు. సీతాలు నవ్వుకుంది.

ఊరిబయట కొచ్చారు. బస్తీపోయే రోడ్డెక్కారు.

సీతాలు కళ్లు వెతుకుతున్నాయి.

చింతమానుకింద జట్కాబండి నిలిచి వుంది. సీతాలు కళ్లు మెరిసాయ్. చింత చెట్టుకింద సిగరెట్టు పీలుస్తూ రాఘవయ్య! రాఘవయ్య తండ్రి వూళ్లో పెద్ద ఆసామీ. రాఘవయ్య బస్తీలో కాలేజీ చదువు చదువుతున్నాడు. సెలవలకని ఇంటికొచ్చాడు. సెలవలన్నాళ్ళా పొలం పన్లంటూ తండ్రికి తోడుగా తిరిగాడు. ఊడ్పుల హడావుడి అయిపోయింది.

ఆ సమయంలోనే రాఘవయ్య కళ్లు సీతాలుని గమనించాయి. విరిసిపడుతున్న యవ్వనం అతన్ని కవ్వించింది. తొడల దాకా ఎగగట్టి పిటపిటలాడే రవికతో వంగుని నాట్లు వేస్తున్న సీతాలుని దొంగ చూపు చూసేవాడు.

ఆ చూపులు సీతాలు గమనించక పోలేదు.

రాఘవయ్య చూపులు సీతాలుకి కొత్త రకం ఆనందాన్ని కలిగించాయ్. మట్టి గొట్టుకున్న ఒంటితో కావిడి భుజాన వేసుకుని నారు మోస్తున్న నారాయణని, సిల్కుచొక్కా, పైజమాలతో, నల్లటి క్రాపుతో, సిగరెట్టు పీలుస్తూ గట్టుమీద నుంచున్న రాఘవయ్యని పోల్చుకుని రోజూ బేరీజు వేసుకునేది సీతాలు.

నారాయణ మొద్దు మనిషి. ఎద్దులాగా రోజంతా పొలంలో చాకిరీ చేసి వచ్చి వేన్నీళ్లు పోసుకుని ఇంత తిని గురకపెట్టి నిద్రపోయేవాడు. ఏ తెల్లవారుజామునో కలత నిద్రలో అవసరం తీర్చుకునేవాడు.

రాఘవయ్యని చూశాక సీతాలుకి నారాయణలోని లోపాలు కొట్టవచ్చినట్టు కనపడటం మొదలుపెట్టాయి. నారాయణ ఒట్టి మొరటు మనిషి. ఇప్పటికీ తండ్రి చెప్పిందే వేదం. ముసలాడిముందు ఎవరూ నిలబడి మాట్లాడటానికి లేదు. ఇట్లా ఒదిగొదిగి బ్రతకటం సీతాలుకి సుతరామూ ఇష్టం కాకపోయింది. చెట్టంత మనిషి నారాయణ. అంత మనిషి ముసలాయనముందు ఒదిగొదిగి సంచరించటం సీతాలుకి అసహ్యం కలిగించింది.

రాఘవయ్య ఇప్పుడిప్పుడే యవ్వనంలో అడుగు పెడుతున్నాడు. నూనూగు మీసాలు వస్తున్నాయి. యవ్వనం తొలకరించి చిలిపి వూహలు రేగుతున్నాయ్. బస్తీలో చూసిన సినిమాలు ఉద్రేకంతో కూడిన ఆలోచనలకి ప్రోది చేస్తున్నాయి. అందుకే సీతాలుని చూడటంతోనే అయస్కాంతంలా ఆకర్షింపబడ్డాడు రాఘవయ్య. పొలంలో వున్నప్పుడు చాటుమాటుగా ఛలోక్తులు విసిరి కవ్విస్తూ చూసేవాడు సీతాల్ని. తన చేష్టలకి సీతాలు అయిష్టతా, అసహనమూ వ్యక్తం చెయ్యక పోవటంతో రాఘవయ్య ఆశలు మరింత బలపడినాయి.

ఒకరోజు చాటుగా తనకోసం బస్తీ నుంచి తెప్పుకున్న పౌడరూ, స్నో సీసా, వాసన నూనే సీతాలుకి అందించాడు రాఘవయ్య. వాటిని ఆప్యాయంగా అందుకుని ఎవరూ చూడకుండా రొంటిని దోపుకుంది సీతాలు.

మరునాడు తుమ్మలదిబ్బలో ఒంటరిగా పట్టుకున్నాడు సీతాలుని.

"ఇదుగో మాట"

"ఏంది?" గాభరా అణుచుకోటానికి ప్రయత్నించింది సీతాలు.

"దగ్గరికిరా"

"ఏందో చెప్పరాదా?"

"మాటుందంటుంటే"

"అమ్మో! ఎవరన్నా చూస్తే ఏమన్నా వుందా? కొంపలు మునుగుతయ్య."

"ఇంక అంతేనా మరి!"

"ఏం చెయ్యటం?" సీతాలు గుండెలు అదిరిపోతుండగా గబగబా వెళ్లిపోయింది. వెనకనించి సీతాలుని మింగేలా చూస్తూ పెదాలు కొరుక్కున్నాడు రాఘవయ్య.

"ఇట్లా లాభం లేదు. ఏదో దారి వెతకాలి" గొణుక్కున్నాడు, అసహనంగా. ఒంటరితనం కావాలి. ఒంటరిగా సీతాలుని కలుసుకోవాలి. దానికీ ఇష్టమే. అయితే భయపడుతూంది. ఎవరన్నాచూస్తే కొంపలు మునుగుతాయి. పుకార్లు లేస్తాయి. ముదనష్టపు వూరు.

రాఘవయ్య రాత్రింబవళ్లు నిద్ర చెడగొట్టుకుని ఆలోచించాడు. తన తండ్రికి తెలిస్తే మండిపడతాడు. సీతాలు అల్లరి పాలవుతుంది. వ్యవహారం గుట్టుగా జరిగితే అందరికీ మంచిది. అట్లా చేద్దామంటే కుదిరిచచ్చేట్టులేదు. కానిచూస్తూ చూస్తూ సీతాలుని ఒదులుకోటం ఎట్లా? ఆ అందం, నున్నటి బుగ్గలు, బిగుతయిన రవిక, ఆలోచనల్ని వదిలి పెట్టకుండా నిద్ర పట్టకుండా చేస్తున్నాయి.

సీతాలుకి కూడా ఆ అనుభవం కొత్తగా తోచింది. నరాలు ఉద్రేకంతో బిగిసిపోయేయి. ఆ చూపులు దీనంగా ఉన్నాయి. సన్నగా, నాజూగ్గా, ఎర్రగా, అందంగా వున్న రాఘవయ్యే తన కళ్లముందు నిల్చివున్నాడు. మనస్సుకి జబ్బుచేసినట్లయింది.

ఆరోజు తుమ్మలదిబ్బలో—హఠాత్తుగా ఎదుట నిల్చిన రాఘవయ్యా, తనకోసం తపించిపోతున్న అతని చూపుల్లా, మాట్లాడాలన్న తాపత్రయం— ఈనాటికీ వింతగా గగుర్పాటు కలిగిస్తోంది, మరుపుకిరాకుండా.

చాటుగా కలుసుకున్నప్పుడు స్నేహితురాళ్లు పరాయి మగవాళ్లతో తమకు కలిగిన అనుభవాల్ని గురించి చెప్పేవారు. అప్పుడు వాళ్ల కళ్లు వింతగా, ఆనందంతో మెరిసిపోయేయి. అవన్నీ నెమరుకు తెచ్చుకుంటుంటే అదొక రకంగా అనిపిస్తోంది, సీతాలుకి.

రాఘవయ్య నాజూకు మనిషి. బస్తీలో చదువుతున్నాడు. ఎప్పుడూ తెల్లటి బట్టలు వేస్తాడు. ఆ బట్టలకి సెంటు పూస్తాడు. అందంగా మాట్లాడతాడు. కూలికివచ్చే వయసుకత్తెల కళ్లు రాఘవయ్యమీద పొరాడటం తను గమనించింది. వాళ్ల కళ్లలోని ఆత్రుత, చేష్టలలోని హావభావాలు సహజంగానే పైకి అగుపించినా అందులో దొంగతనం లేకపోలేదు. మాటి మాటికి పమిటలు సర్దుకోటాలు, చిలిపి చూపులు, కొంటెమాటలు, పమిటలు జారిపోతున్నా గమనించనట్లు పనిలో నిమగ్నమయినట్లు నటనలూ, తాను గ్రహించకపోలేదు. అయినా రాఘవయ్య చూపు తనమీదే. తనకి తెలుసు.

అదే తన గర్వం.

నిన్నటిరోజు పన్నుంచి తిరిగి వచ్చాక నీళ్ళకోసం బావికి వెళ్ళింది సీతాలు.

కుండ నింపుకుని భుజంమీద పెట్టుకో బోతుండగా సంజచీకట్లలో ఎదుట నిలిచిన ఆకారాన్ని గుర్తించింది. రాఘవయ్య!

చుట్టు ప్రక్కల ఎవరూలేరు. అదీ అదృష్టమే.

"నిన్నే. నేను రాఘవయ్యని. కాసేపు మాట్లాడాలి. రా." అన్నాడు.

సీతాలు గబగబా రాఘవయ్యవెంట నిద్ర గన్నేరు చెట్టు చాటుకి నడిచింది. టయిము లేదన్నట్లు గమనించి గబగబా అన్నాడు రాఘవయ్య.

"సెలవులు అయిపోయాయి. రేపే నేను బస్తీకి వెళ్ళిపోతున్నాను"

సీతాలు గుబ గుబలాడి గుండెలు నీరు కారిపోయాయి.

"నా ఆశ నిరాశ చేశావు. నేనక్కడికి వెళ్ళిపోయినా నా మనసు ఇక్కడే ఉంటుంది"

"మరేంచెయ్యను? ఇంటికి... ముసలాడు పెయ్యి కళ్ళతో......"

"ఒక పన్జెయ్యి. బస్తీలో నాకు రూముంది. పెద్దది. ఒక్కణ్ణే వుంటున్నాను. నువ్వు అక్కడికి వస్తే మనకి అడ్డు వుండదు"

"ఎట్లా వచ్చేది?"

"పన్లన్నీ అయిపోయాయి. ఇప్పుడు ఖాళీయేగదా! నారాయణని తీసుకుని సినిమాకని వచ్చెయ్యి. మళ్ళీ రాత్రే వచ్చెయ్యొచ్చు."

"సరే"

"రేపే నే వెళ్ళటం. సాయంత్రం వూరి బయట జట్కా వుంటుంది. డబ్బుగురించి ఆలోచించకు. నా దగ్గరుంది సరేనా?"

"అట్లాగే."

"మరెళ్ళిరానా, మర్చిపోవాకు"

దూరాన ఎవరో వస్తున్న అలికిడయింది. గబ గబా మొద్దగ్గరకొచ్చి బిందె భుజాన్నె పెట్టుకుని నడిచింది సీతాలు.

మర్నాడంతా ఆలోచించింది సీతాలు.

చెప్పగా చెప్పగా తనకే విసుగేసి సరే అన్నాడు నారాయణ.

నారాయణ సేద్యకుడు. జేనికీ గట్టిగా నిలబడలేడు. సమయానికి ముసలాడు పొలం వెళ్ళి వున్నాడు. అడ్డుశక్తి లేకుండా పోయింది.

వ్యాధికి మందు

గబగబా ముస్తాబు చేసుకుని గూడు విడిచిన పక్షుల్లా బయటపడ్డారు ఇద్దరూ. సీతాలు మనస్సు పురివిప్పిన నెమలిలా ఆడుతూంది. భార్య సంతోషం నారాయణకి ఆనందం కలిగించుతోంది. "పిచ్చి మొహం. సినిమా చూడాలని ఎంత ఆరాటమో! సరేననగానే ఎంత సంతోషం! సమయానికి ముసల్నాయాలు లేకపోవటం మేలయింది. వుంటే కుదరనిచ్చి చచ్చేవాడుకాదు' అనుకుంటూ సీతాలు ప్రక్కన కండువా సరి చేసుకుంటూ గర్వంగా నడిచాడు నారాయణ.

"రాత్రి తిరిగొచ్చాక ముసలాడు అరుస్తాడు. అరిస్తే అరవనీ. అరిచి అరిచి నోరు నెప్పెట్టి తానే వూరుకుంటాడు. ఎవ్వాగా భార్యతో సినిమాకి వెళ్ళటంతప్పా?' సర్ది చెప్పుకుని మనసులోని ఆరాటాన్ని అణుచుకున్నాడు నారాయణ.

చింతమానుకింద రాఘవయ్య వాళ్ళని చూసి సంతోషం అణుచుకుంటూ పలకరించాడు, ఏం తెలీనట్టు.

"ఏరోయ్! నారాయణా! ఎక్కడికి మొగుడూ పెళ్ళాలు బయలుదేరారు?"

సీతాలు సిగ్గు నటించింది, దొంగ చూపులు చూసి. జారిపోయిన పమిట తెరిగ్గా తీసి మళ్ళీ కప్పుకుంది.

నారాయణా సిగ్గుపడిపోయేడు. "సినిమాకని" అన్నాడు.

"వెరీగుడ్! నేనూ బస్తీకే వెళ్తున్నా. సెలవులయిపోయేయి. జట్కాసాయిబు ఇంటి కొచ్చి వస్తానని వెళ్ళేడు. సరేనంటే మీరూ ఈ జట్కాలోనే రావచ్చు."

నారాయణ తల పైకీ కిందికీ వూపేడు.

జట్కాసాయిబు వచ్చేడు.

"వీళ్ళు కూడా వస్తారంటరా. తీసికెళ్తాం" అని జట్కా ఎక్కేడు రాఘవయ్య. తర్వాత సీతాలు ఎక్కి కూర్చుంది. ఎదర్ర వేపునే బల్లమీద కాళ్ళు పెట్టుకుని నారాయణ కూర్చున్నాడు.

గుర్రం పరుగులెత్తింది.

జట్కా కుదుపులకి కాళ్ళు తగులుతున్నాయి. మిట్ట పల్లాలు వచ్చినప్పుడు శరీరాలు ఒరుసుకుంటున్నాయి. కొత్త స్పర్శలు వింత అనుభూతులు కలిగించి అదో రకంగా వుంది సీతాలుకి. రాఘవయ్య కళ్ళు ఆనందం నింపుకున్నాయి.

నారాయణ ఏవేవో చెప్తున్నాడు.

పొలాల గురించి, వర్షాలు లేకపోవటం, నీటి తగాదాలు, ముసలాడి మొండితనం, ధరవరలు—అన్నీ సినిమా ఉషారులో గలగల బయట పడ్తున్నాయి.

రాఘవయ్య ఉషారుగా సిగరెట్టు వెలిగించాడు.

రాబోయే అనుభవాన్ని తల్చుకుని ఆనందంగా వింటూ సీతాలు కళ్ళలోకి చూస్తున్నాడు. సీతాలు ఆ చూపులకి సిగ్గుపడి తలవంచుకుంటుంది. రాఘవయ్య సిల్కు చొక్కాలో పదిరూపాయల నోట్లు బయటికి తొంగిచూస్తున్నాయి.

ఆను పేషకాలవిూద పరుగెత్తి పావు గంటలో జట్కా బస్తీలో కొచ్చింది. జట్కా దిగేక, డబ్బులు తీసుకుని జట్కా వాడు వెళ్ళిపోయేడు.

"రండి. నా గది చూసి వెళ్దురుగాని. ఇంకా సినిమాకి టైముందిగ"

రాఘవయ్యవెంటే నడిచేరు ఇద్దరూ.

రూము విశాలంగా వుంది. గోడన్నీ సినిమా తారల బొమ్మల్లు. పెద్ద అద్దం టేబులు మీద వుంది. అద్దంముందు రక రకాల టాయిలెట్ సామాను. నల్లటి స్ప్రింగు మంచంమీద ఎత్తుగా పరుపూ, పైన తెల్లటి దుప్పటీ అన్నీ మార్చి మార్చి చూసింది సీతాలు. ప్రక్కన కుర్రాడిని కేకేసి హోటల్నించి కాఫీ టిఫిన్లు తెప్పించేడు రాఘవయ్య. నారాయణ మురిసిపోయేడు. నిజంగా రాఘవయ్య ఎంతో అదృష్టవంతుడు. చక్కగా చదువూ, సౌకర్యాలూ. రాఘవయ్య మంచివాడు కూడాను. ఎంత మర్యాద!

గదికి తాళంవేసి ముగ్గురూ బయలు దేరారు సినిమాకని.

సినిమా హాలు దగ్గర జనం తొక్కిడిగా వుంది. కొత్త సినిమా వచ్చిందట. రాఘవయ్యే వెళ్ళి టికెట్లు తెచ్చాడు.

"నారాయణా! టికెట్లు అయిపోయేయట. రెండే దొరికేయి. సెకండ్షోకి మరి ఇప్పుడు ఎట్లా?"

నారాయణ దిక్కుమొహం వేసేడు.

"పోనీ. ఈ ఆటకి సీతాలు సినిమా చూస్తుంది. నువ్వు మళ్ళీ వచ్చినప్పుడు

వ్యాధికి మందు

చూసి వెళ్ళచ్చు. పూళ్ళో ఏమయినా పన్నా వ్నాయా? నీకు.''

నారాయణ తల అడ్డంగా వూపాడు.

రాఘవయ్య ఇబ్బందిగా మొహంపెట్టాడు.

''సరేవుండు. 'బ్లాక్'లో దొరుకు తయ్యేమో చూస్తాను'' రాఘవయ్య అవత లకి వెళ్ళేడు.

సీతాలు కోపంగా చూసింది ''నువ్వు సినిమా చూడకపోతే కొంప మునుగుద్దా? చిన్న పిల్లాడిలాగ ఏంటది? చూడు మన కోసం ఆయనకి ఎంత ఇబ్బందో!''

రాఘవయ్యవచ్చాడు. ''టికట్లు బ్లాకులో దొరికిందిలే. అయితే మరో క్లాసు. అయినా నాలుగు రూపాయలు పుచ్చుకున్నాడు. ఇదుగో ఈ టికెట్టుచ్చుకు వెళ్ళి కూర్చో. ఆ క్లాసు ఒత్తిడిగా వుంటుంది ఆడవాళ్ళకి ఇబ్బంది. సినిమా అయ్యాక కలుసుకుందాం సీతాలుకి జాగ్రత్తగా నేను సినిమా చూపిస్తాలే'' అన్నాడు

నారాయణ ఇబ్బందిగా మొహంపెట్టాడు

తను ఇప్పటికే రాఘవయ్యని ఎంతో ఇబ్బంది పెట్టాడు. పైగా సినిమా డబ్బులు కూడా ఆయనకే తగిలినయ్యాయి! ఇంకా మాట్లాడితే బాగుండదని టికట్టు తీసు కుని హాలులోకి వెళ్ళిపోయాడు నారా యణ.

సీతాలుని తీసుకుని మెట్లెక్కి పైకి వెళ్ళాడు రాఘవయ్య ఉషారుగా.

జనం కిటకిటలాడిపోతున్నారు. మామూలుగా రెండు సీట్లు దొరికాయి.

సినిమా మొదలయింది.

చేతులు పట్టుకుని కాసేపు బుజాల మీద చెయ్యివేసి కాసేపు సినిమా చూపిం చాడు రాఘవయ్య. సినిమా బోరు అన్పిం చింది. ఆలోచనలు వేరేత్రోవన పరుగులు తీస్తున్నాయి.

అరగంట గడిచింది.

సీతాలు చెయ్యిగిల్లి కళ్ళలోకిచూశాడు రాఘవయ్య.

ఆ చూపులు అర్థమయి నవ్వింది సీతాలు. ఇద్దరూ లేచి హాలు బయటకొచ్చారు.

రాఘవయ్య రిక్షా మాట్లాడేడు.

ప్రక్క ప్రక్కన కూర్చున్నారు.

''మాశావా? ప్రేమకి ఎన్ని అటంకాలో'' రాఘవయ్య అన్నాడు.

''అయినా చివరి రీలు చూపించా పుగా''

''సినిమంతా అప్పి దిగమడుపేలే. ఇక్క డయితే చూశావా! ఎవడి గొడవ వాడిది ఒకడి సంగతి మరోడికి పట్టదు. అందుకే హాయిగా వుంటుంది. ఆ పల్లెటూళ్ళో అయితే మనం ఇంత దగ్గరగా కూర్చుని తిరగగలమా?''

సీతాలు నవ్వింది.

''ఏంటా నవ్వు?''

''ఏం లేదు''

''చెప్పాలి''

''నువ్వెప్పుడో ప్రేమ అంటూంటేం. నిజంగానే అంటున్నావా ఆ మాట!''

''నిజం''

''అయితే ఈ పళాన నన్ను తీసుకుని ఎక్కడికో పోరాదూ!''

''అమ్మో!''

''ఏందట?''

''ఈ చదువు సంధ్యలు ఎట్టా వదిలి పెట్టను?''

''నాకోసం?''

రాఘవయ్య నిరుత్తరుడయ్యేడు.

సీతాలు పక పక నవ్వింది.

''నన్ను ఆటలు పట్టిస్తున్నావుగదూ!''

''కాదు. నిజమే''

''నిజంగా?''

''ఆఁ'' కొంటెగా నవ్వింది సీతాలు.

''రూముకి పోనీ. చెపుతాను''

''ఆలోచించాలా?''

''కాదులే. నువ్వుమాత్రం నారాయణని వదిలి వచ్చేస్తావా? నారాయణ మంచి వాడు. అమాయకుడు. పాపం!''

''ఎంత జాలి''

''ఏకే నామీద జాలిలేదు సీతాలూ! ఎందుకిట్టా మాట్లాడతావు?''

''అదె లేకపోతే ఇట్టా ఎందుకొస్తాను?''

''అబ్బ నీతో మాట్లాట్టం కష్టం. నీ బుర్రలో ఇన్ని ఆలోచనల్నాయనుకోలేదు''

''పోన్లే. ఇంకేమయినా సంగతులు చెప్ప రాదా?''

''ఏం చెప్పను? నా ఆలోచనలన్నీ నీ గురించే. నిజంగా ఇంత అందం నువ్వు ఎక్కడినించి తెచ్చుకున్నావు? నువ్వెంత మంచిదానివి! నామీద ఎంత దయ!'' బుజం చుట్టూ చేతులేసి అన్నాడు రాఘ వయ్య.

సీతాలు నవ్వింది.

''అబ్బ! ఏంటా నవ్వు?''

''రేపు పెళ్ళయితే ఇవన్నీ మర్చిపోతావు. ఇప్పుడు నీకు నేను కావాలి గనక అట్టా అంటు న్నావు''

''ఊహూ. ఎప్పటికీ మర్చిపోను. నిజంగా''

రిక్షా ఆగింది. దిగేక డబ్బు లిచ్చేడు రాఘవయ్య. రిక్షా వెళ్ళిపోయింది.

రూము తాళం తీశాడు రాఘవయ్య.

సీతాలు ఆలోచిస్తూ నిలబడింది. బుర్ర ఉండుండి ఎదురు తిరిగి ఆలోచిస్తూంది.

''రా. మళ్ళీ టయిములేదు. తొమ్మిది న్నరకి ఆట వదిలేస్తారు'' రాఘవయ్య లోప లికి నడిచాడు. సీతాలు గుమ్మాని కాను



కుని నిలబడింది.

"మొహం కడుక్కుంటావా? స్నానమా"

"ఊహూ"

"ఏంటి అట్లా వున్నావు!"

"నాకేదో భయంగా వుంది. సినిమా హాలుకి వెళ్ళిపోదాము, తిరిగి"

"నీకేమన్నా పిచ్చి పట్టిందేమిటి? ఇంత కష్టపడి ఫలితం చేతికొచ్చినాక ఇప్పుడు అట్లా మాట్లాడతావేమిటి? నవ్వు లాటకా?"

"కాదు నిజంగా. నాకేదో భయ మేస్తా వుంది. ఉక్కగా వుంది. ఇరుకని పిస్తా వుంది. వూపిరాడ్డంలేదు. కాళ్ళు వణుకుతున్నాయి"

"ఫాను పెట్నాగా?"

"ఊహూ"

"పిచ్చిదానా! భయమెందుకు? నేనేగా"

"వద్దు. సినిమా హాలు కెళ్ళిపోదాం"

"అదేంటి?"

"అంతే."

"నీకు బుద్ధిలేదు. పిచ్చి ఎక్కిందా?" రాఘువయ్య కోపంగా చూశాడు.

"అట్లాగేవుంది. 'ఆయన' బయట కొస్తే బాగుండదు. నిజంగానే పిచ్చిగా వుంది"

"వస్తే ఏముంది? ఆ టయిముకి వెళ్ళి పోదాంగా"

"అయినాసరే. వెనక్కి ఎళ్ళిపోదాం" సీతాలు బిగుసుకుంది. అయోమయంగా చూశాడు రాఘవయ్య.

గుమ్మంముందు అడుగులు చప్పు డయింది.

తలుపుతోసి నారాయణ లోపలికి వచ్చాడు.

"నువ్వా! ఏంటి అప్పుడే వచ్చేశావు?" రాఘవయ్య సంభ్రమంగా అడిగేడు!

"తలనొప్పిగా వుంటేనూ"

"సరిసరి, నీకూ నాకుమల్లేనే తలనొప్పి వచ్చిందా?" రాఘవయ్య నీరుగారిపోయాడు.

"ఏం సినిమాలో ఏంటో? ఎంత ఉక్క! ఎంత జనం. గాలి ఆడక నీకూ తలనొప్పి వచ్చివుంటుంది" నవ్వి రాఘ వయ్యే అందుకున్నాడు ఏదో మాట్లాడా లని.

"అవును" నారాయణ కళ్ళు తీక్ష ణంగా చూసేయి.

"మందేసుకుంటావా?"

"ఒద్దు. వెధవ సినిమాకి రావటం బుద్ధి తక్కువయింది"

మాటలు కరువయ్యేయి. నిముషాలు యుగాలయ్యేయి.

"మరి మేం వెళ్తాం" తలుపు తీసు కుని వెనక్కి చూడకుండా బయటికి వచ్చాడు నారాయణ. వెనకే సీతాలు.

పిచ్చిగా చూస్తూ గుమ్మంలోనే వుండి పోయేడు రాఘువయ్య.

"రాఘవయ్యా! జాగ్రత్తగా చదువుకో. ఈ బస్తీలో ఎన్నో ఆకర్షణలు. వాటిల్లో పడి ఆరోగ్యం చెడగొట్టుకోమాకు. చదువు జాగ్రత్త. పైకి రావల్సిన కుర్రాడివి. మా వెళ్ళి వస్తాం"

నారాయణ నడిచాడు, విసురుగా.

నాలుగు మైళ్ళూ నడకే అయింది.

గబగబా నడుస్తున్న నారాయణని అందుకోలేక ఆయాసంతో రొప్పింది సీతాలు. చెమటకి రవిక తడిసిపోయింది.

సాముద్రిక మంటే?



బులుసు వేంకట రమణయ్య * ధర్మపథం *

హస్తరేఖాశాస్త్రానికి సాముద్రికశాస్త్ర మనే పేరు ప్రసిద్ధంగా ఉన్నది దీనికి కారణమేమిటో చాలామందికి తెలియదు.

మహామేధావీ, విద్వాంసుడూ అయిన కుమారస్వామి హస్తరేఖలను గురించి జ్యోతిశ్శాస్త్రాన్ని వ్రాయడానికి ప్రారంభించాడు. పురుషలక్షణాలు పూర్తయాయి. స్త్రీలక్షణాలను వ్రాయ ప్రయత్నించాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క అక్షరమయినా సాగలేదు. తన రచనకు ఆటంకం కలగడానికి వినాయకుడే కారణమని, ఒకమూలను కూర్చున్న గణపతికి మొట్టికాయలు ప్రసాదింపసాగేడు. గణపతి వాటిని స్వీకరిస్తూ అలాగే కూర్చున్నాడు. దీనిని గమనించిన పరమేశ్వరుడు 'వాడిని అలా ఎందుకు మొట్టుతున్నావు' అని గద్దించి అడగగా కుమారస్వామి కారణం తెలియజేశాడు.

'సరేలే! నువ్వు పురుషలక్షణాలను పూర్తిగా రాశావు గదా! నా చెయ్యి చూసి ముందు ఏమి జరిగేదీ చెప్పు' అన్నాడు పరమేశ్వరుడు.

'మీ చేతిలో కపాలరేఖ ఉన్నది. అందుచేత మీ చేతికి కపాలం రాగలదు. మీకు కపాలి అనే అన్వర్థ నామధేయమున్నూ వస్తుంది' అని షణ్ముఖుడు ఆయన చెయ్యి చూసి చెప్పాడు.

శివునికి ఎంతో కోపం వచ్చింది. ఆ కోపంతో కుమారుడి చేతిలో ఉన్న ఆ పుస్తకాన్ని లాగుకొని సముద్రంలో పడేటట్లు విసిరివేశాడు.

కొంతకాలం జరిగిపోయింది. ఏ కారణం చేతో శివునికి బ్రహ్మదేవుని మీద అపారమైన ఆగ్రహం కలిగింది. ఆ ఆగ్రహావేశంలో అతడు బ్రహ్మ శిరస్సులలో ఒకదాన్ని ఛేదించడం జరిగింది.

అందువల్ల కపాలం శివుని చేతికి రావడం, కపాలి అనే పేరు రావడం కూడా జరిగింది.

ఈ సంఘటనలవల్ల శివునికి కుమారుని హస్తరేఖాశాస్త్రం విషయంలో ఎంతో నమ్మకం కలిగింది. అట్టి గ్రంథం వ్యాప్తి పొందాలనే అభిప్రాయంతో అతడు సముద్రుణ్ణి ఆదేశించాడు— తాను సముద్రంలో పడవేసిన హస్తరేఖా శాస్త్రాన్ని యివ్వడమే కాకుండా స్త్రీ లక్షణాలు కూడా చెప్పి దాన్ని పూర్తి చెయ్యాలని దానికి అతడు 'సరే; నేను మీ ఆజ్ఞ నెరవేరుస్తాను; కాని ఆ గ్రంథం నా పేరనే ప్రసిద్ధికెక్కాలి. దీనికి మీరు సమ్మతించినట్లయితే పూర్తి చేస్తాను' అన్నాడు.

పరమేశ్వరుడు సముద్రుని కోరికను మన్నించాడు.

సముద్రుడు గ్రంథాన్ని పూర్తిచేసి, పరమేశ్వరునికి అర్పించినాడు

సముద్రుడివల్ల సంకలితమైన శాస్త్రమటవల్లనే హస్తరేఖాశాస్త్రానికి సాముద్రిక శాస్త్రమనే పేరు వచ్చింది. ●

వ్యాధికి మందు

విసురుకి గుండె లెగిరిపడినాయి.

ఏమాట పలుకూ లేకుండా నడిచాడు నారాయణ. అతని వెనకే మాట పలుకు లేకుండా చమటలో తడిసిపోతూ పరుగెత్తినట్లు నడిచింది సీతాలు. మెల్లిగా నడవమని చెప్పటానికి నోరు పెగలలేదు.

ఇంటిముందు వాకిట్లో నులకమంచం మీద కూర్చుని చుట్ట కాల్చుకుంటున్న ముసలాడు వాళ్ళని గుర్తించి అగ్నిపర్వతం అయేడు.

"ఏరా! గాడిదా! ఇల్లు కుక్కలకి వదిలేసి వెళ్ళిపోయేవు? ఎక్కడికి చచ్చేవు? నీకు బుద్ధి వుందా?"

నారాయణ చిరాకు పడ్డాడు.

"క్షమంగా చెప్తున్నా. పిచ్చివేషాలు వేశావంటే సర్వనాశన మవుతావు. నీ బతుకు బండలవుతుంది. ఈపాటికి కూడుదినిగూరక తినీ నిద్ర పోవాల్సిన వాడివి నీకిదేం బుద్ధిరా. కొంపని ఆవజాన వదిలి ఏం తిరుగుళ్ళురా. ఛీ. మాటాడవేంటి? నువ్వు మనిషివేనా?"

పొయ్యి ముట్టించి, అన్నం కుండ ఎక్కించి కట్టెలు సరి చేస్తున్న సీతాలు వీపు "ఫెడీ, ఫెడీ" మంది. విటపట్నాడూ, నారాయణ లోపలికి పోయాడు. కసిగా పళ్ళు కొరుక్కుంది సీతాలు. "అవాల్రిందే. లవాల్రిందే" అనుకుంది.

నంపటివిరామగా జారిన కన్నీరు తుడుచుకోకుండానే పొయ్యిమంటలో మరుగుతున్న ఎసరుని కలిపింది సీతాలు.

దూరాన నక్క అరుస్తోంది.

ముసలాడు గొంతెత్తి కురుక్షేత్రంలో పద్యం ఎత్తుకుని తారస్థాయిలోకి వెళ్ళిపోయాడు.

కొద్దిగా కదిలిన సీతాలు వీపు కలుక్కుమంది. నారాయణ చేతి గుర్రు లు మంట పెడుతున్నాయి. అప్రయత్నంగానే చేతో వీపు మీద రాసుకుంది సీతాలు.

ఎప్పుడో చిన్నప్పుడు చంటిబిడ్డ నొప్పి వచ్చినప్పుడు కడుపుమీద వేసిన వాతల గుర్రు లు సున్నగా తగిలాయి. ముక్కు ఎగ చీదుతూ ఎసరువంచి అన్నంకుండ పట్టుకుని ఇంట్లో కెళ్ళింది సీతాలు. ●

మేషం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం: వ్యాపారంలో పోటీదారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మిథునం: మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం: మీ మంచితనమే మీకు యిబ్బంది కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. ఏ వ్యవహారంలోను యితరుల మీద ఆధారపడడం తగదు.

స్త్రీలకు:— పుణ్యకార్యాలు చేస్తారు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

సింహం: అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కన్య: మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

తుల: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా

వారఫలం

31-3-1972 శుక్రవారం మొదలు
6-4-1972 గురువారం వరకు

ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృశ్చికం: అనవసరమైన శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభించగలవు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. విలాస వస్తువులు కొంటారు.

ధనుస్సు: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం: అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కుంభం: వృత్తిలో ఆదాయం బాగుంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.


మీనం: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రాగలదు. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి.

స్త్రీలకు:— అనవసరమైన వ్యయం జరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

—మహేష్

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ క్రింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥



జరిగిన కథ

ఒక వ్యక్తిమీద అనేక అభిప్రాయాలు వున్నట్టే—ఆ ఆస్పత్రిమీద కూడా అనేకానేక మంచీ—చెడూ అభిప్రాయాలున్నాయి. సూర్యానికి ఆ ఆసుపత్రి అంటే ఒకరకమైన భయం. తీరా అతనుకూడా అందులోనే చేరాల్సి వచ్చింది. ఆ వార్డులో ఇంకా శెట్టిగారు, శ్రీనివాసు వున్నారు. ఆసుపత్రిలో చేరాక సూర్యానికి గతమంతా కళ్లముందు కదలింది. అతను యవ్వనంలో ప్రవేశించగానే మొట్టమొదటిసారిగా విశాలాక్షి మీదికి మనసు పోయింది.

3

విశాలతో పరిచయంకోసం సూర్యం తహతహ లాడాడు. అతని మనసులో ఆమె వయసుతో తొణికిసలాడుతున్నట్లు వూహించుకునేవాడు. అతను వూహించుకున్న సోయగం, అందం ఆనాటికి కాకపోయినా ముందుకైనా చూడగలనన్న ఆశ అతనికుంది. మామ్మ విషయంలో గడచిన వచ్చదనం వూహించినట్లు విశాలగురించి వూహించ నవసరంలేదు.

తలవని తలంపుగా అమ్మ అన్నది "విశాల ఇంగ్లీషులో కాస్త వెనకబడి వుందట. నీకు తీరుబడిగానున్నపుడు కాస్త ప్రయివేటు చెప్పరాదూ ?'

'వాళ్లు అడిగారా ?'

'మామ్మ కోరింది.'

'అలాగే' అన్నాడు.

రోజూ సాయంత్రం కూర్చొని రాత్రి భోజనానికి లేచేవరకూ ట్యూషను చెప్పేవాడు. ట్యూషను చెప్పినప్పుడల్లా మామ్మ యింట్లో ఒకమూల కూర్చొనేది. సూర్యం కొద్దిగా తడబడేవాడు. ఒకోసారి ఆమె వంటయింట్లో వుండేటప్పుడు విశాలవేపు కోరికలు నింపుకున్న చూపులను ప్రసరించేవాడు. యౌవ్వనం వుబికీ వుబికి పులకలు వెయ్య సిద్దంగా నున్న వయసు ఆమెది. సూర్యోదయానికి ముందుగా వెలుగుతున్న స్వచ్ఛమైన ఆకాశంలా ఆ మోముఖం మెరవసాగేది, ఆ కళ్లు తీపితీపి భావాలతో నిండి ఆ రెప్పల కదలికలో బెదరుతున్న లేడి చూపులు స్ఫుటంగా అగపడేవి. ఒకోసారి చేతులు యిద్దరూ కోరి అందీ అందనట్లు యేదో సాకుతో తాకేవారు. ఇంకోసారి విశాల వూరకనే చిరునగవు నొలకబోసేది. ఆ చిరునగవును సిగ్గు తెరలుకప్పి ఆమె అవయవాల సోయగానికి మెరుగులు దిద్దేవి.

ఈ మధ్య ఒకసారి మామ్మతో కొంటెగా 'విశాల నే చెప్పినట్టు వినటం లేదండి మామ్మగారూ.'

'వినకపోతే వూరుకోకు నాయనా. నాలుగు కేకలువెయ్యి — అప్పటికీ చదవకపోతే—రెండు మొట్టికాయలు పెట్టు.'

ఆ మరుచటిరోజు విశాల తీక్షణంగా వుంది. ఏమి అడిగినా ముక్కసరిగా జవాబు చెప్తోంది, మామ్మ పెరట వుండటం చూసి

'కోపం వచ్చిందా?' అడిగాడు.

జవాబు లేదు.

'ఆమాత్రం అనటానికి చనువులేదా ?'

'నాతో అంటే పోయేదిగా. మీకు కోపం వస్తే చాటుగా నన్ను నాలుగు వడ్డించ కూడదూ?'

విశాల మనసులో గుట్టు అప్పుడే చెప్పుకుంది. ఇక ఈమె యెంతకాలమో ఈ లంగా జాకెట్లతో వుండదు. అలాగే ఆ నెలలోనే ప్రయివేటుకు అంతరాయం కలిగింది.

'రా నాయనా ... నీ చేతులతో నాలుగు అక్షింతాలు వెయ్యి' అంది మామ్మ.

అక్షింతాలు చేతపట్టుకుని విశాలవేపు చూసాడు. ఆమె సిల్కుబట్టలతో వుంది. లంగామీద వోణీ వేసుకుంది. ఒంట నిగ లున్నయ్. అప్పుడే జుత్తు మెలికలు తిరిగిపోతోంది. బంగారునగకు మెరుగులు దిద్దినట్టు, కాఫీలో పంచదార, కూరలో వుప్పు పడినట్లు ఈమెలో మార్పు వచ్చేసింది. ఆ మార్పుతో ఆమెకు సిగ్గు ముంచుకొచ్చింది అక్షతలు మౌనంగా వేస్తుంటే

'మంచి బాబుని— దీవించు నాయనా?' అంది మామ్మ.

ఏమని దీవించమంటారన్నట్లు సూర్యం మామ్మవేపు చూసాడు.

'వేగం పెళ్ళి కావాలని దీవించరా ?' అమ్మ అందుకుంది.

'అప్పుడే... చదువు పూర్తి కాకుండానే.'

'ఆడపిల్లకు చదువు కాదు నాయనా—

పెళ్లి ముఖ్యం.'

'నేను చిన్నవాడిని. మీలాంటి పెద్దలు దీవించారు—చాలదా ?'

'వయసు కాదు ముఖ్యం — వాక్కు—నీ దీవన బ్రహ్మదీవన అవుతుంది. మన స్ఫూర్తిగా మంచి మొగుడు రావాలని దీవించు' మామ్మ అందుకుంది. విశాల యింకా సిగ్గుతో తల వంచటం చూసాడు.

'విశాలకు యేం లోటు ?'

'నాయనా! అది పుట్టింది-దానికి అన్నీ లోటే అయిపోయాయ్. తల్లి ప్రేమకు నోచుకుందా, తల్లి అభిమానానికి నోచుకుందా, తండ్రి అభిమానానికి నోచుకుందా? ఆ వచ్చిన మొగుడు మంచివాడైతే వాడి అభిమానానికైనా నోచుకుంటుందని నా ఆశ —బాగా దీవించు నాయనా.'

'మంచి మొగుడే వస్తాడు.'

సూర్యం తిరిగివచ్చి యింట్లో ఒక మూల కర్చీలో కూర్చుండిపోయాడు. ఇంకా విశాల కళ్లకు కట్తోంది. ఇన్నాళ్లూ ఆమె సొగసుపై కప్పిన తెర తీసినట్లు ఆమె వెలిగిపోతోంది. కోరికల గాలిపడగను ఆలో చనలదారంతో యెగరనిచ్చాడు. సూర్యంకు చాలా నమ్మకాలున్నాయ్. తన పూర్వులు పెట్టిన అదుపులు ఆంక్షల అవసరం వుందని అతని గట్టి నమ్మకం. అతను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతాడు. మనిషి మళ్లీ యెన్నో జన్మలెత్తుతాడంటే కాదనడు. అతను ఆలయాలకు వెళ్ళకపోయినా దేవుడున్నాడన్న వాదాన్ని ఖండించడు. ఏవో తంతులు తను ఆచరించక పోయినా పూర్వులు పెట్టారు కాబట్టి ఆచరించ వలసిందే అంటాడు.

తన పూర్వులు చెప్పినవీ, చేసినవీ, శాశించినవీ యెన్నెన్నో నమ్ముతాడు ఈ గతం గీసిన గీతలు దాటాలని తనకు లేదు. కానీ ఒక్కసారే దాటాలని మనసులో కాస్త సంశయంతోనే అనుకున్నాడు. అదీ తన జాతికానిపిల్ల. విశాలను పెళ్ళాడటానికి యీ గీతను దాటాలి.

విశాలకు తనకూ మధ్య అడ్డుగోడలు లేచిపోయాయి. 'ఆమెకు మామ్మ చదువు మాన్పించింది దానితో మామ్మపై యెడ తెగనికోపం వచ్చేసింది. తన ప్రయివేటు మాన్పిస్తే ఫరవాలేదు కాని చదువు మాన్పించటంతో మామ్మవేపే చూసాడు కాదు. తల్లితో తన వుద్దేశ్యం చెప్పాడు కూడాను. మామ్మ ఆతని వుద్దేశాన్ని



తెలుసుకున్నట్లుంది:

'ఎంతచదువు చదివినా వంటయింటి కుందేలు కావడానికేకదా బాబూ? నా విశాలకు కొత్తగా వనిపాట్లురావు. వచ్చే మొగుడు యెంత చదువుకుందో చూడడే. ఏలా వండుతుందో చూస్తాడు.'

'ఈ కాలంలో చదువే చూస్తారు మామ్మగారూ. మెట్రిక్‌వరకూ చదువుండటం మంచిది. పెళ్లి ప్రస్తావన వచ్చాక మాన్పించే వచ్చుగా!'

మామ్మ మనసు మార్చుకుంది. తను ప్రవేటు చెప్పకపోయినా అప్పుడప్పుడూ విశాలను స్కూలుకు వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు చూడగలుగు తున్నాడు. అతనిని చూడగానే ఆమె కంగారుపడుతుంది. ఒకోసారి తలదించుకునే గబగబ నడుస్తుంది. ఇంకోసారి అలా నెళ్తూ ఒకసారి వెనుతిరిగి చూస్తుంది. ఆమె వెంటపడి ఆమె మనసులో అనుమానాలను సృష్టించటం సూర్యంకు నచ్చలేదు. సాధారణంగా యెదురైనప్పుడు ఒకసారి తలెత్తి అమాయకంగా ఆమె కళ్లవేపుచూసి తల దించుకుని మళ్లీ వెళ్లిపోయేవాడు. ఆమె కళ్లల్లో క్రొత్త వెలుగుతోపాటు ఆమె అవయవాల్లో క్రొత్త బిగువు చోచ్చుకుంది. కొద్ది నెలలకే ఆమె బాగా యెదిగిపోయింది. యెదిగి, యెనలేని సౌందర్యరాసులను ఒళ్లంతా కుప్పలుగా పెట్టుకుని, వక్షంలో సౌరభాన్ని కేంద్రీక


సొటుగసేమచాటు

రించింది. ఆమె పెదాలు గులాబిరెక్కలై కళ్లు తామరరేకుల్లా కదలజొచ్చినయ్. ఆ రేకలపై ముత్యంలా ఆడుతున్న నీటి బిందువులా అప్పుడప్పుడూ కన్నీటి బిందువులు కదిలేవి. ఆ కన్నీటిబిందువు చూడగలిగే అదృష్టవంతుడు తనైతే యెంత బావున్ననుకున్నాడు సూర్యం. సూర్యం యెన్నెన్నో అనుకుంటున్నాడు. ఆ అనుకోవటంలో ఆనందం, ఆనందంతోపాటు నిరీక్షణ, నిరీక్షిస్తూ వేదన — వేదనలో కల్లోలం! కల్లోలమైన మనసులో కోరికలు నావలా కదులుతున్నయ్. అలాంటి కోరికలు తీర్చుకుంటేనే ఆనందపుటంచులు చూసే అవకాశం వుంటుంది. ఊహల్లోనే రెండేళ్లు దొర్లిపోయాయి.

మాఘ ఆదివారంనాడు మామ్మ, అమ్మా కలిసి మాధవస్వామిని దర్శించటానికి వెళ్లేటప్పుడు పెరట విశాల యెండలో ఒంటిగా జుత్తు ఆరబోసుకుంటోంది. ఏదో పనివున్నట్లు సూర్యం అటు వెళ్లాడు. ఆమె అతనివేపు చూడలేదు. వంటయింట్లోనికి వెళ్లి ఒక గిన్నె తీస్తూ క్రింద వదిలాడు. ఆ శబ్దంతో ఆమె ఒకసారి అతనివేపు చూసింది, మళ్లీ ముఖం త్రిప్పేసింది. చివుక్కుమన్న మనసుతో గదిలోనికి వెళ్లిపోయాడు. మళ్లీ

వెళ్లమని మనసు పురికొలు పేస్తున్నా యెలాగో ప్రయత్నించి అలానే కూర్చున్నాడు. కాస్సేపయ్యాక కాలుకాలిన పిల్లిలా అయి మళ్లీ వంటయింటివేపు వెళ్లాడు. ఈసారి విశాల యిటువేపే చూస్తూ కూర్చొనివుండటం గమనించాడు. అతనిని చూడగానే రెండోవేపు తిరిగిపోయింది. అలా తిరుగుతూ ఆమె మౌనంగా వదలిన దరహాసం చూసాడు. తనను వరీక్షిస్తోందనుకున్నాడు. ఆమె లంగాజాకెట్టుతో వున్నప్పుడు సంశయించకుండా చూసేది. ఇప్పుడు ఆమె ప్రతిచూపులోనూ సంశయం తొణికిసలాడుతోంది. అందమైన పూలనుచూసి తాకబుద్ధి పుట్టినట్లే అందమైన ఆడదాన్ని చూడగానే తాకాలన్న కాంక్ష కలగటం సహజం. ఎవరోగాని అందరూ చెట్టునున్న అందమైనపూవును చూస్తూ తెంపలేరు. తెంపినవాళ్లైనా తెంపాక యేదో తప్పుచేసినట్లు బాధపడ్తారు. అలా ఆమెవేపు అందమైనపూవువేపు చూసినట్లే సూర్యం చూసాడు ఎంత ప్రయత్నించినా లోపలికి వెళ్లలేకపోయాడు. ఆమె చూపులతో తన చూపులు, ఆమె నగవుతో తన నవ్వు, ఆమె హృదయస్పందనతో తనదీ, ఆమె సొగసుతో తనదీ...కలపాలని ప్రయత్నించాడు. ఆమె అతను ఆరాటపడుతుండగానే యింట్లోకి వెళ్లిపోయింది.

ఏదో తప్పుచేసిన మనిషిలా సూర్యం యింట్లోకివచ్చి కూలబడ్డాడు. మనస్సు మహాసముద్రమైపోయింది. అవమానంతో తన తప్పును తెలుసుకున్నాడు. ఒకప్పుడు విశాల తననే పెళ్లాడతానని ముందుకు వస్తే తను చేసుకోగలడా? తన వెనుకనున్న చెల్లెళ్ల పెళ్ళిళ్లు యెలా ఔతాయ్? తన కుటుంబానికి లేని మచ్చను తొలిసారి తనే తేవాలా? విశాలకు అన్యాయం తనెప్పుడూ చెయ్యలేడు. ఆమెను గేలంవేసి క్రూరంగా ఆమె ననికినించి బైటకు లాగాలని తనకు లేదు. ఆమెను కట్టుకునే ధైర్యం తనకుంటేనే ఆమెలో తనపై అభిమానం, వలపు పండించాలి. అలా చెయ్యలేనప్పుడు ఆశలను సృష్టించి పెనుతుఫానుతో సర్వనాశంచేసి జీవితకాలం వగచే పరిస్థితి తీసుకరాకూడదు. ఆమెపైనున్న మమకారం తనను ఒకదారిలో నడవనియ్యలేదు. ఆమె కంటికి అగుపిస్తే తను యేకాంతంగా



ఆలోచించి నిర్ధారించుకున్నవన్నీ మరచి పోతున్నాడు. స్వాతివానకోసం వేచివున్న ముత్యపు చిప్పలా ఆమె దర్శనంకోసం వేచి వుండటం అలవాటైపోయింది.

చదువుతో విశాల ముఖంలో అమాయకం రాను రాను మాయమౌతోంది. ఆమె మాటల్లో క్రొత్తదనం, నడకలో హుందా ముంచుకొచ్చాయ్. ఆమె అన్ని గుణాలకు రూపం మెరుగులు దిద్దింది. మామ్మతో అప్పుడప్పుడూ ఆమె కొద్దిగా వాదిస్తుండటం వినగలుగుతున్నాడు ఇంటిని మరి కాస్త శుభ్రంగా వుంచటం, పెరట పూల గోలాలు, అప్పుడప్పుడూ తీసిన కూనిరాగంలో సంగీతం మేళవింపు, చదువులో కూడా భావాల వ్యత్యేకపు పరకలు — సూర్యం యివన్నీ కనిపెట్టుతూనే వున్నాడు.


రెండేళ్ళల్లో విశాల గడిపిన పదిహేనేళ్ళల్లో పొందని అనుభూతులు, ఆ అనుభూతులతో ఆనందం వెతుక్కుంటూ అనుభవిస్తోంది. అన్వేషించి పొంది అనుభవించటంలో వచ్చిన ఆనందం, పూరకనే పొంది అనుభవించగా రాదు.

ఇన్నాళ్ళూ సూర్యం యేదో అన్వేషిస్తూనే వున్నాడు. తనకు గమ్యం తెలుసుకోకుండా అలా నడుస్తూపోయే పాంథునిలా వుండలని వుంది. త్రోవలో చిత్ర విచిత్రమైనవి చూస్తూ అలాంటి అనుభూతులే పొందవచ్చు. అలా పొందగలగటానికి కారణం తనలో ఆత్రుత

నాలుగుమంచాలు

వుండదు. ఆత్రుతవలన వచ్చిన సుఖం అనుభవించలేం. విశాలకోసం ఆత్రుత పడినన్నాళ్ళూ అతను సుఖపడలేదు. ఇప్పుడు తను ఆత్రుత తన విషయంలో పడేకన్న తన ఆత్మీయుల విషయంలో పడవలసి వస్తోంది. యెదుటివాళ్ల బాగోగుల గురించి శ్రమపడుతున్నకొద్దీ తన కెన్నెన్నో క్రొత్త విషయాలు తెలుస్తున్నయ్. శ్రమపడ్తేనే లోకంపోకడ అవగాహన అవుతుంది. ఈ లోకంలో పుట్టి బ్రతికినన్నాళ్ళూ లోకం పోకడ తెలుసుకొని, సంఘం కదలికలో, తనూ పాల్గొనకపోతే ఒక్కదగ్గర వదలిన మట్టిముద్దలా వుండవలసిందే. జీవితంలో తొలిసారి సమస్య, అదీ గట్టిసమస్య తెచ్చి పెట్టింది తన చెల్లెలు. సూర్యంకు ఆ చెల్లెలంటే గొప్ప మమకారం. ఇద్దరూ యించుమించు ఒక్కలాగే వుంటారని అంటారు. సూర్యంని చూస్తే అతని చెల్లెలిని చూడక్కర్లేదని, ఆమెను చూస్తే ఫలానా సూర్యం చెల్లెలని సునాయాసంగా చెప్పెయ్యవచ్చని అంటారు. అంతే కాకుండా తను ఆడది యెలా వుండాలని కాంక్షిస్తాడో ఆ మంచిగుణాలన్నీ ఆ చెల్లెలులో వున్నాయని ఆమె అంటే యెడతెగని అభిమానం. గౌరి మాటల్లోని మెత్తదనం; నడకలో నమ్రత, చూపుల్లో శాంతం, యెలాంటి యింటిలో పడినా కుటుంబానికి గౌరవం తెస్తుందన్న నమ్మకం యింటి అందరిలో వుండేది. అలాంటి గౌరి యిప్పుడు సమస్య తెచ్చి పెట్టింది. మాటలను మనిషినీ చూసి, సూర్యం తండ్రి, వెనకముందూ చూడకుండా పిల్ల యెదిగి కూర్చుందని పెళ్లి చేసేసాడు గోవిందరావు నిత్యానందుకు. ఒక్కసారైనా విచారంగా ఆలోచిస్తూ కూర్చోవటం యెవరూ చూడలేదు. నిజానికి అతను విచారించటానికి యెన్నెన్నో సంఘటనలు తన జీవితంలో కలిగాయ్ తల్లి చిన్నప్పుడే పోయింది. మారటితల్లి తననేకాక తన తండ్రినీ పీక్కుతింది. అతను పోయాక ఆమె ఉత్తమురాలైపోయింది. ఏదో వుద్యోగం సంపాదించుకోడానికి సరిపడ్డ చదువు అబ్బింది. అదీ తల్లి తల్లి ధర్మాన నాలుగు శాపనాకారాలుపెట్టి మరీ చదివించింది. పీడిని చదివించడానికే బ్రతికినట్లుంది. ఉద్యోగం లేకుండా తిరిగిన గోవిందరావు లోకంలో మాయ, అధర్మం, అసత్యం అంతా చవిచూసాడు. పచ్చటాకులు పుట్టడానికి కొన్ని ఆకులు యెండి రాలిపోవాలి. వర్షం రావటానికి వెలుతురును కప్పే నల్ల మేఘాలు అల్లుకోవాలి. ఒకరు నేడ మిద్దెలపై సుఖపడటానికి పదుగురి కడుపులు మాడ్చాలి, ధనార్జనకు అన్యాయం, సుఖపడటానికి అవినీతి, బ్రతకడానికి అబద్ధం—వీటి అవసరాలు చూసి తనకు వైరి ముంచుకొచ్చింది. ఆ వైరి భార్య కాపరానికి వచ్చాక హెచ్చయింది. ఇంత కష్టపడుతున్న తనకు లేని సుఖం కష్టపడకుండా వున్న తన పైవాడికి యెందుకుండాలి? అందం, గుణంతో తొణికిసలాడే తన భార్యకు లేని గౌరవం, కోతిలా కొరకొర లాడుతున్న పైవాడి భార్య కెందుకుండాలి?

నిజం చెప్పే తను బ్రతకలేకపోతున్నాడు. అబద్ధం చెప్పేవాళ్ళు అంత హాయిగా యెలా బ్రతుకుతున్నారు? ఇలా వందలాది ప్రశ్నలు తనలో వేసుకున్నన్నాళ్ళూ పరవా లేకపోయింది. ఎప్పుడైతే బయటకు వేసాడో ముప్పు తెచ్చుకున్నాడు. ఆఫీసరు మొదటి చిన్న గంటు పెట్టినట్లు 'యేజన్సీ'కి బదిలీ చేసాడు, దానితో గోవిందరావు అగ్గి అయి



పోయాడు. ఆఫీసరుతో విరోధనికు పెట్టుకున్నాడు. మాటలు యిద్దరు సరి సమానులు దెబ్బలాడుకున్నట్లు వచ్చాయ్. నివ్వెంత అంటే నివ్వెంత అన్నారు. ఆఖరికి నీ వుద్యోగం నీదగ్గరే పెట్టుకో. నీలాంటి లంచాలు తినేవాడిదగ్గర పనిచేసే బదులు అడుక్కుతింటే మంచిదన్నాడు. దానితో గోవిందరావును యెర్రపార్టీ వాడన్నారు. ఇంకెక్కడా గవర్నమెంటులో వుద్యోగం దొరకనట్లు చేసాడు. అతను కొన్నాళ్లు తలదాచుకోడానికి అత్తవారు తప్పించి ఆత్మీయులెవరూ లేరు చేత బిడ్డను పట్టుకుని గౌరి కన్నవారింటికి వచ్చేసింది, అల్లునివేపు చూసి మార్యం తండ్రి కొద్దిగా యేవగించుకున్నాడు. 'లోకం సంగతి తనకెందుకు తనసంగతి చూసుకోవాలిగానీ—తనయిల్లు మరమ్మత్తు చేసుకోకుండా యెదుటివాళ్ల యిల్లు గురించి యెందుకు బెడదపడటం— లౌక్యంగా గుట్టుగా బతకటం నేర్చుకోకపోతే యెలాగ?'— మామగారి యీ వాదనతో అంగీకరించని గోవిందరావు అత్తవారింట్లోనూ యెన్నాళ్లూ వుండలేదు. ఉద్యోగాన్వేషణకు పోవటం యేదో ఒక రోజున తిరిగిరావటం. మామగారు యెడముఖం పెడముఖం పెట్టి 'బంగారంలాంటి వుద్యోగం పెడసరితనం చూపించి పాడు చేసుకున్నాడు. ఇప్పుడెవడిస్తాడు?' యిలా పరోక్షంగా తనకు వినిపించినట్లు అనటంతో గోవిందరావు మండిపడ్డాడు. మళ్లీ రానని పంతంపట్టాగా. గౌరి ప్రతిమాలింది 'నా ముఖంకాదు, మీ కూతురు ముఖం చూడటానికైనా రండి' అంది. కూతురు పేరెత్తితే గోవిందరావు అంతా మరచిపోతాడు. మూడుమూర్తులు తన పోలికలే ఆ కూతురివి. తండ్రిరూపుగల ఆడపిల్ల అదృష్టవంతురాలౌతుందని విన్నాడు. ఆమె అదృష్టం తెచ్చిపెట్టబట్టే ఆ బానిస కొలువు వదిలానుకున్నాడు. మనిషిని మనిషిగా గౌరవించకుండా హోదాలతో గౌరవాన్ని ముడిపెట్టే యీ బానిసతత్వం పోనన్నాళ్లూ దేశం బాగుపడదని చెప్పాడు యెదుటివాళ్ళ మానవత్వాన్ని గౌరవించగలిగేవాడు, నిజానికి తన్ను తాను గౌరవించుకుంటాడు. అలా గౌరవించే సంస్కారంగలవాళ్ళు యెంత

వాచ్చుమంది వూరిలో నిరీక్షం అంత వూరా గలికి పోతుంది.

కూతురి మీద మమకారం గౌరి మీద అభిమానం గోవిందరావుకు వుంటు అత్త వారింట్లో మకాం వెయ్యించేది. ఉన్న డబ్బు ఖర్చు కాగానే కొన్నాళ్ళపాటు అత్త వారింట్లోనే వుండిపోయాడు. సూర్యం తండ్రి అల్లుడిని చులకనగా చూసాడు. ఊరిలో పెద్ద యింటివాళ్ళతో తగువులు రాటానికి అల్లుడే కారకుడు కాగానే యింట్లో యుద్ధం అయిపోయింది.

'అన్యాయాన్ని చూస్తూ సహించటం మీకే చెల్లింది?'

'నేలా సన్యాసివిగాను విలాగో బలికి యింత సంసారాన్ని యీడ్చుకు వస్తున్నాను. ఎవరిలో ప్రజ్ఞ వుందో కనిపిస్తోందిగా!'

'ఎలాగో, పంది బతుకుతుంది.'

సూర్యం తండ్రి రుద్రుడైపోయాడు.

'నా యింట్లో తిని నన్ను పంది అంటావురా?'

'అవును మరీ-వాడు చేసింది అన్యాయం. కూలీలకు చిన్న కుంచంతో కొలిచి ధాన్యం యిస్తున్నాడు. వాళ్ళ పొట్టలు కొట్టి మేడ మిద్దెలు కట్టిస్తున్నాడు. మీరు గొప్ప బతుకే బతికితే యెలా వూరుకో గలుగు తారు ?'

నాలుగు పరువాలు

'ఈ వూర్లో మేమిలా బతకటం నీకిష్టం లేనట్టుంది. మేము మూటా ముల్లెతో బయటకు నీ మూలాననైనా పోతాం.'

'మీరెందుకు పోవటం—నేను బయటకు పోయే యీ అన్యాయాన్ని యెదుర్కొం టాను.'

ఇలాంటి గొడవలు సూర్యంవరకూ ఉత్తరాలద్వారా చేరి అతనిని ఆత్రతపడ నిచ్చాయి. తల్లి యెన్నాళ్ళో యిక ఉండే పరిస్థితి కాదు. నాన్న అమ్మను పంపేయ మని వుత్తరాలమీద వుత్తరాలు రాస్తు న్నారు.

'పెళ్ళిచేసుకోరా నాయనా— నేనిక వుండే లేను '


'అప్పుడే నా కొద్దమ్మా' అన్నాడు.

'అలా పంతంపట్టే యెలారా—నాసంసారం వదిలి యెంతకాలం సుఖపడుతూ కూర్చుం టాను'

అన్నను — అమ్మ చిన్నప్పటినించీ సంసారం యీదుతూ కష్టాలు పడ తునే వుంది. జీవితంలో తన కడుపుకేకాదు బిడ్డల కడుపులు నింపడానికి వెతుక్కో వటంతోనే సరిపోయింది. పెరిగిన బిడ్డలను ఒకయింటివాళ్లను చెయ్యటానికి యెం ఆరాటపడిపోయేది. యెన్ని మొక్కు మొక్కేది. వినోదాలకు, వేషభాషలకూ సుఖశాంతులకూ నోచుకోలేని అమ్మ యి రెండేళ్లు పైగా తనకు కడుపునిండా తిండి కంటినిండా నిద్ర యిచ్చి యెంత సు పెట్టింది. బలిలా నున్నవానిని బలిష్ఠు పెంచింది. నిరాశతో నున్నవానిలో ఆశలను సృష్టించుకునే ఆరోగ్యం యిచ్చింది. జీత చేతిలో పెట్టగానే తన బాధ్యత తీ పోయేది! ఎవరికివ్వవలసినది వారికి నుట్టు చెప్పి దేనికీ వెతుక్కోకుండా సంసారం సాగించేది సంసారం బాధ్యత అన్నది తన అమ్మ వుండగా మరచిపోయాడు. అన్ని విధాల తనను యింతమనిషిని చేసిన అ తనను వదలి వెళ్ళిపోలానంటే సూర్యంకు దిగులు పట్టుకుంది. కొడుకు దిగులును అర్థం చేసుకున్న తల్లి ఒకనాడు భోజనం దగ్గర అన్నది.

'నేను వెళ్తేగాని అక్కడ ఆ గందర గోళం...సద్దుమణగదురా...పోనీ... ఎలాగూ గౌరి యింట్లో వుందికదా ? ఇదీ కన్న వారిల్లేకదా–ఇక్కడవుండి నీకు కాస్త వండి పెట్టుంది '

గౌరి పేరెత్తగానే సూర్యం కళ్ళల్లో కన్నీరు పేరుకున్నాయ్. వెంటనే సమా ధానం చెప్పలేక పోయాడు ఆమె గురించి యెన్నెన్ని మంచి వూహలు పెళ్ళికాక ముందు వూహించుకున్నాడో అన్నీ విఫల మయ్యాయ్. తలచుకున్నదొకటి జరిగినది వేరొకటైతే మనసు అవమానంతో నిండి పోతుంది ఇక కీడెంచి మేలెంచటమే మంచి దనుకున్నాడు. గౌరి దీనమైన ముఖం రోజూ చూస్తూ యెలా వుంటావన్న ఆవేదనే తనకు వెంటనే జబాబు యివ్వ నిచ్చిందికాదు. నాన్న తొందరపాటు తనకు తెలుసు. అతనికి కోపంవస్తే ఆ మాటల ప్రవాహానికి అడ్డులేదు. ఎవరైనా అడ్డు వచ్చారో కట్టులుత్రెంచి మరీ విజృంభి స్తారు. అతనికోపంతో గౌరిని బాధపెట్టే కంటే ఒకచల్లని కబురుతో, ఒకఆశతో, వుత్సాహపరచి ఆమెను వుంచటానికి



తనెందుకు పాటుపడకూడదూ? ప్రయత్నించి గోవిందరావుకు యెక్కడైనా యిక్కడే వుద్యోగం సంపాదించి మన యింట్లోనే వుంచేకూడదూ? తన మాట యందు గోవిందరావుకు గౌరవం వుంది. వద్దన్నవని చెయ్యడు. ఇలా తర్కించుకుని తల్లి కోరినట్లే ఒప్పుకున్నాడు.


* * *

సూర్యం తండ్రి, గౌరిని తోడ్కొని వచ్చాడు. గౌరి చిక్కిపోయింది. 'ఏమమ్మా వచ్చావా?' అంటే జవాబు చెప్పకుండా తల దించుకొని యింట్లోనికి వెళ్ళిపోయింది. ఈ రెండేళ్ళలో గౌరి యెంతగా మారిపోయింది? సగర్వంగా వారం రోజులుండి అన్నయ్య ముక్కుపిండి కోరిన చీరలు తీసుకుపోవలసిన గౌరి యిలాంటి పరిస్థితులలో తన యింట్లో కాలు పెట్టినందుకు సూర్యంకు యెక్కడలేని ఆవేదన కలిగింది. దానికి తోడు తండ్రి కూతురుకు వినిపిస్తోందన్నైనా ఆలోచించకుండా అల్లుని పెడసరం గూర్చి యిన్నాళ్ళ సంఘటనలు భారతంలా అల్లుకుపోతూ చెప్పుకుపోతున్నాడు. తను తప్పించుకుపోవాలన్నా వీలుపడనీయకుండా 'ఎవరికీ చాలన్నట్లు' పట్టు పట్టి చెప్తున్నాడు. ఈ సంఘటనలతో గౌరి మరింత నలిచబడిపోయింది. అమ్మా, నాన్న తిరిగి వెళ్ళిపోయాక సూర్యం ఆ రాత్రి భోజనం దగ్గర మెల్లగా అన్నాడు.

'నాన్న సంగతి నీకు తెలిదా? తను మంచి తోవ అనుకున్నదాంట్లో నడిచేవాళ్ళనే గౌరవిస్తాడు. లోకంలో తను జగడమాడడు తనతో ఒకరు జగడమాడితే సహించలేడు. ఈ లోకంలో సత్తుగుళ్ళూ వుంటాయ్, క్రూర పులులూ వున్నాయ్. అతను చెప్పినంతలో నేను బావను వదిలేస్తా ననుకున్నావా? ఆయనకోసం వుద్యోగం ప్రయత్నిస్తున్నాను. అతను నా దగ్గర వుంటే నాకూ సహాయంగా వుంటుంది.'

గౌరిలో యీ మాటలు వుత్సాహాన్ని కలిగించాయ్. నిరాశతో నిండిన మనసులో ఆశ మెల్ల మెల్లగా అల్లుకోసాగింది. ఆ మరునాటి రోజునే ఆమెలో మార్పును గమనించాడు.

(ఇంకా ఉంది)



లైనింగ్ ఫ్రాక్

లైనింగ్‌వేసి ఫ్రాకు కుట్టటానికి చాలామంది భయపడతారు. కొంచెం శ్రద్ధ చూపి చేస్తే నీటుగా తయారు చేయవచ్చు. లైనింగ్‌వేసి కుట్టేది ఏదైనా ఇవే పద్ధతులు వుపయోగించవచ్చు.

18 అంగుళాల ఫ్రాకుకి కొలతలున్నవి. అంకె లన్నిటిని అంగుళాల్లోకి మార్చుకుని వేసి చూడండి. 13 అం. బాడీ పొడవు 28 అం. వెడల్పు (చుట్టుకొలత) $4\frac{1}{2}$ చేతులు కత్తిరింపు, $1\frac{1}{2}$ మెడ భాగం షోల్డరు వైపు, 2 అం. మెడ భాగం దిగువ, $\frac{1}{2}$ అం. చేతుల దిగువనుండి బాడీ దిగువ వరకు వున్న వంపు, $\frac{1}{4}$ బాడీ దిగువ ప్రక్క భాగాల్లో వచ్చే షేపు. ఇది చాలా అవసరం.

ఇక వెనుక భాగం

మెడ ప్రక్కభాగం $1\frac{1}{2}$ అం. దిగువ భాగం కూడ $1\frac{1}{2}$ అం. వుండాలి షోల్డరు మెడ దగ్గరనుండి చెయి కత్తిరింపు వరకు $\frac{1}{2}$ అం. షేపు తయ్యాలి. మిగిలినదంతా రెండువయిపులా ఒకలాగే వుంచుకోవాలి. ఈ వెనుకభాగానికి బటన్సు వేసుకునేందుకు $1\frac{1}{2}$ అంగుళం ముక్క ఎక్కువ వుంచి కత్తిరించుకోవాలి. ఒకవేళ అలా వీలుకాకపోవటం కాని (పొరపాటున) మరచిపోవటం గాని జరిగితే కలిపియున్న అంగుళం వెడల్పున పట్టీ అతుక్కుని లోపలికి మడచుకోవచ్చు ఎడమ వయిపున—రెండు మడతలుండే టట్టు అతుక్కోవాలి. ఇది అడుగు బటన్సు పెట్టేందుకు.

ముందుగా ఈ కొలతల్ని లైనింగ్ వెయ్యబోయే లాన్, వాయిల్ మీరెంచుకున్న బట్టకి కత్తిరించుకున్న తరువాతనే పట్టు బట్ట లేక నైలాన్, టెర్లిన్— ఏదైనాసరే (మీరు ఎంచుకునది) కత్తిరించుకోండి.


ముఖ్యంగా లైనింగ్ బట్ట కరెక్టుగా వుండాలి. భుజాలనుంచి ప్రారంభించి తరువాత మెడ మీదుగా చుట్టు కుట్టుకుంటూ ఎక్కడా ముడతల్లేకుండా చూడాలి. అలాగే వెనుకభాగం కూడాను. వెనుక భాగంలో బటన్సు పట్టీల్ని లైనింగ్ తరువాతే అతుక్కోవాలి.

'స్కర్ట్.' ఇది ఎనిమిదంగుళాల నైలాన్ బట్ట తీసుకోవాలి. అంటే ఎనిమిదంగుళాల పొడవు—దీనిలోంచి రెండంగుళాలు మడతకి పోతే మిగిలినది 'స్కర్ట్' పొడవు. దీనికన్నా ఒకటిన్నరంగుళాలు పొడుగు తగ్గించి లైనింగు బట్ట తయ్యాలి. $6\frac{1}{2}$ అం. లైనింగ్ పొడుగు చాలును. రెండుగజాల వెడల్పుకి తక్కువ లేకుండా ఈ 'స్కర్ట్ ఫ్రిల్' వుండాలి.

ఈ ఫ్రిల్ (కుచ్చులు)ని, లైనింగు బట్టని (అంచులు కుట్టేసి) నైలాన్ బట్టని ఫ్రిల్ పెట్టేవయిపు కలిపి అతుక్కుని, గేదరింగ్ ఫ్రిల్‌గాని, మామూలు మడతలుగాని పెట్టవచ్చు.

'గేదరింగ్ ఫ్రిల్' రెండు బట్టల్ని అతికేవయిపు మిషనుకుండేంత, సూది కటు వయిపున యిటు వయిపున రెండు చూపుడు వేళ్ళతోనూ నొక్కిపెట్టి దగ్గరకి కుదించుకుపోయేటట్లు జరుపుతు వెళ్ళాలి. సాధారణంగా రెడిమేడ్ ఫ్రాకులన్నిటికీ గేదరింగ్ ఫ్రిల్లే వుపయోగిస్తారు. అందంగా కూడా వుంటుంది. స్కర్ట్‌ని బాడీని సరిపెట్టుకుని అతుక్కుంటె ఫ్రాక్ తయారవుతుంది. స్కర్ట్ అంచులు జాగ్రత్తగా హెమ్మింగ్ చేసుకోవాలి. కుట్టుకి పోగా 18 అంగుళాల ఫ్రాకు తయారవుతుంది.

—కృష్ణప్రియ



గంట పది కావొస్తూంది. నాన్న ఆఫీసు కెళ్లిపోయారు. చెల్లాయి తమ్ముళ్లు కూడా స్కూళ్లకు వెళ్లిపోయారు. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. అమ్మ పక్కింటి పిన్నిగారితో గామోను కబుర్లు చెప్తూంది.

గోడకానుకుని తీరిగ్గా గోళ్లు గిల్లుకుంటూ కూర్చున్నాను నేను. ఇంతలో పోస్ట్ అంటూ ఒక ఉరుము ఉరిమింది. వెంటనే మెరుపులా నా మొహానికి గురిపెట్టి విసరినట్టు ఓ కవరు వచ్చి తగిలింది.

ఒళ్లు మండిపోయింది. నిరుద్యోగులంటే అందరికీ అలుసే. కోపంగా కవరుకేసి చూసాను. క్షణంలో కోపం సంతోషంక్రింద మారిపోయింది.

ఎప్పుడో ఏడాదిక్రితం వ్రాసిన రికెటెన్ టెస్ట్ పాసయినట్టున్నాను. ఇంటర్వ్యూకు రమ్మనమని ఆఫీసువారు పంపిన ఆహ్వాన పత్రిక నా పేరుమీదే వుందికదాని ఓ రెండు మార్లు కవరును, నా పేరదే కదాని ఓనాలుగు మార్లు స్ఫురణకు తెచ్చుకున్నాను.

తరువాత రికెటెన్ టెస్ట్‌లో తనకు తెలియకుండానే సహాయంచేసిన సాముదు కాండిడేట్‌కు థాంక్స్ చెప్పుకున్నాను. వెంటనే కిటికీదగ్గరకొచ్చి మా అమ్మను పిల్చి సంగతంతా చెప్పాను మా అమ్మ మహా సంతోష పడిపోయి పోపుల పెట్టెలోంచి సినిమాకెళ్లమని డబ్బులిచ్చింది.

నిజానికి ఇక్కడే అమ్మకు నాన్నకు తేడా. పరిక్ష రాసొస్తే చాలు పెద్దఘన కార్యం చేసొనని డబ్బులిచ్చేసేది మా అమ్మ. పరీక్ష పాసయినాసరే మార్కులురానీ చూద్దాం అని దాటేస్తాడు నాన్న

సాయంకాలం నాన్న రాంగనే అమ్మ మనవాడికి ఉద్యోగం వచ్చిందండీఅంటూ కవరందించింది. ఆయన కవరటూ, ఇటూ తిప్పిచూసింతర్వాత ఇది ఇంటర్వ్యూ కార్డే. అక్కడ సెలెక్టుకానీ అంటూ తేల్చేసారు.

'అపశకునంమాటలు,మీరూనూ వాడికేం మహారాజు తప్పకుండా ఉద్యోగం వస్తుంది' అంటూ అమ్మ నాన్న మాటలను తిప్పికొట్టింది.

'ఇంతకూ ఇంటర్వ్యూ కాకినాడలోనా' అంటూ ఇంకోమారు చదివారు.

'అపును అన్నయ్యకూడా వున్నాడుగా. ఎక్కడ వుండాలన్న శ్రమకూడా తప్పింది' అన్నాను నేను

మర్నాడే కాకినాడకు ప్రయాణం నిశ్చయమైంది.

స్టేషనుకు బయలుదేరుతూంటే ఎదురింట్లో వుంటున్న ఇంకో నిరుద్యోగి కాశావని హాఛ్‌మని తుమ్మాడు.

ఓరి దుర్మార్గుడా అని మనసులో తిట్టుకుని రిక్షా ఆపమని చెప్పబోతూంటే వెనకాలే మా బామ్మ హాఛ్‌మని ఇంకో తుమ్ము తుమ్మి 'రెండు తుమ్ములు శుభసూచకం, బయలుదేరరా అబ్బీ' అంటూ రిక్షావాడిని అదిలించింది. మా బామ్మ తెలివితేటలకు జోహార్లర్పించాను.

మైల్లో హోరాహోరి పోరాడి కొంత దూరం, సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో సర్కస్

చేస్తూ మిగతాదూరం ఎలాగయితేనేం కాకినాడ కొచ్చిపడ్డాను

రిక్షావాడు ఎక్కడికెళ్ళాలి బాబూ అన్నప్పటికిగాని నాకు ఆ అడ్రసు మరచిపోయానన్న సంగతి గుర్తుకురాలేదు. తల పూర్తిగా బద్దలు కొట్టుకోకముందే వాళ్ళుంటున్న పేట గుర్తుకు వచ్చింది.

రిక్షాలో ఆ పేటంతా తిరుగుతూంటే అకస్మాత్తుగా ఓ నాటాలోంచి రివ్వుమంటూ ఓ ఆఫీసుఫైలూ, దానిని తరుముకుంటూ ఒక అట్లకాడ రిక్షాలోకి వచ్చి పడ్డాయి.

అష్టవంకరులు తిరిగిన ఆ అట్లకాడ మా వదినదని ఆ ఆఫీసుఫైలు ధ్వనపరిచింది.

వెంటనే రిక్షా ఆపించి ఇంట్లోకెళ్ళాను. లోపల కడుగు పెట్టంగానే ఇంకో ఆఫీసుఫైలుతో అన్నయ్య వంటింట్లోకి చూస్తున్నాడు వదిన ఇంకో ఆయుధంకోసం కాబోలు వెతుకుతూంది. అడుగులు చప్పుడు విని అప్పుడే చేరికించుకున్న గరిట పారేసి 'రా, రా ఇదేనా రావటం' అంటూ ఎదురొచ్చింది. మా అన్నయ్యకేసి తిరిగి 'ఆ ఫైలు అవతల పెట్టండి. ఆదివారం కూడా ఆఫీసునే' అంటూ ఫైలును అన్నయ్య చేతుల్లోంచి లాక్కుంది.

వదిన సమయస్ఫూర్తికి మెచ్చుకోకుండా వుండలేక పోయాను. ఇలాటివారు వుండటంబట్టే కదా నాలాటివాళ్ళు జఢసులు లేకపోయినా ఇళ్ళు సుఖంగా కమక్కుంటున్నారు అని అనిపించింది. మా అన్నయ్యకు ఇంటర్వ్యూ వచ్చిన సంగతి చెప్పాను.

అవీ ఇవీ మాట్లాడుకున్న తర్వాత 'నా ఫ్రెండొకడు ఈ వూళ్ళోనే వుంటున్నాట్ట చూసొస్తాను' అని లేచాను.

'అప్పుడే మొదలయిందా తిరుగుడు. 'రేపటికి ప్రిపేర్ అవు' అన్నాడన్నయ్య.

మా వదినవేపు చూసాను 'ఇప్పుడే కదా వచ్చాడు. అలా తిరిగొస్తే ఫ్రెష్‌గా వుంటుంది వెళ్ళిరండి' అంటూ నన్ను వెనకేసు కొచ్చింది

అన్నయ్య ఆఫీసువాళ్ళు ఎవరో రావటంతో అన్నయ్య ఆ లోకంలో పడ్డాడు. వదిన వంటింట్లో కెళ్ళింది.

ఈ సందట్లో నేను చల్లగా బయటకు జారుకున్నాను.

స్నేహితుడి పేరు భాస్కరమూర్తి. మెయిన్‌రోడ్డులో అడ్డగాడిదలా తిరుగుతున్నవాడిని పట్టుకోవటం ఏం అంత కష్టం కాలేదు. కుశల ప్రశ్నలయ్యాక నే వచ్చిన పని చెప్పాను వాడికి. వాడప్పుడే నాకు ఉద్యోగమొచ్చినంత సంతోషపడిపోయి 'ఈ శుభ సమయంలో ఏ సినిమా కెళ్ళాలి' అంటూ పాటందుకున్నాడు.

మళ్ళీ అంతలోనే ఆపి మన కలలు ఫలించబోతున్నాయి కాబట్టి 'తేరే మేరే సప్నే'కి వెళ్దాం పద' అన్నాడు. ఇద్దరం హాలు వైపుకు దారితీసాము.

సినిమా అంటే నాకోసంగతి గుర్తుకొస్తూంది. ఈ సంగతి సోదర నిరుద్యోగులకు ఎంతో లాభదాయకమైంది

నిజానికి ఉద్యోగులకంటె, విద్యార్థులకంటె, నిరుద్యోగులకే డబ్బు ఎక్కువ ఖర్చవుతుంటూంది.

డబ్బంతా నీళ్ళలా ఖర్చయిపోతున్నవారే నిరుద్యోగులు అని నా అభిప్రాయం. అసలు నిరుద్యోగంలోనే వుంది నీరు అన్న పదం. నిరుద్యోగం కాస్తా కాలక్రమేణ రూపాంతరం చెంది నిరుద్యోగమయింది.

అందుకని కొందరు తెలివైన నిరుద్యోగులు కొన్ని 'ప్లాట్లు' తయారు చేసారు. అందులో ఒక పద్ధతి :

ఊళ్ళో కొత్త సినిమా రిలీజవుతుందంటే వీరికో కొత్త 'వే' కన్పడినట్టు. ఆ థియేటర్లన్ని, పనీ పాటా వుండదు కాబట్టి పొద్దున్న లేచి క్యూలో నిల్చోవాలి. మీ టికట్లు ఒకటో రెండో కాకుండా, అమ్మాయిల దగ్గర బతిమిలాడో ప్రాగులాడో ఎంతో రెండు టికట్లు సంపాదించాలి.

ఈ తెలిసిందే వ్యాపారం అమ్మకమేగా అనుకోవచ్చు అలా మనం బ్లాకులో అమ్మితే ఎంత పరువు నష్టం. పైగా దానికందికి ఉదాహరణకు పోలీసులు, హాలు మేనేజరు, గూండాలు, వీరందరికి వాటాలు పంచవలసి వస్తుంది. ఆ టికట్లు, ఫస్టుషో అనుకోండి, తీసుకొని ఆరు, ఆరున్నర దాక గేటు దగ్గర కాపలా వెయ్యాలి.

కొత్త జంటలు వచ్చేదాక ఆగండి. వాళ్ళు కొద్దిగా ఆలస్యంగానే వస్తారు. అప్పటు, ముప్పటు, అలకలూ...ఇవన్నీ తీర్చుకుని రావాలంటే ఆలస్యమవుతుంది మరి. వాళ్ళ రిక్షాయో, స్కూటరో దిగంగానే టికట్లంటూ పరిగెత్తకూడదు. ఎవరో స్నేహితుడికోసం ఎదురు చూస్తున్నట్లు కాలు కాలిన పిల్లిలా తిరుగుతూ దొంగ చూపులు చూస్తూండాలి.

వాళ్ళు కౌంటర్ దగ్గరకెళ్ళి హౌస్ ఫుల్ అని వేలాడగట్టిన బోర్డును చూసి మొహాలు వేలాడేసుకొస్తారు. అప్పుడు మీరు వాళ్ళ దగ్గరకెళ్ళి ఇంగ్లీషులో మొదలెట్టాలి.

'మా స్నేహితుడొకడొస్తాడని టికట్లు తీయమన్నాడు. నేను వచ్చేసరికి కౌంటరు మూసేసారు. బ్లాకులో (ఈ మాటలు ఒత్తి పలకాలి) కొనాల్సి వచ్చింది. వాడింత వరకు రాలేదు. మీకు కావల్సితే తీసుకోండి.'

ఈ మాటలన్నీ అయ్యగారితో మొదలెట్టి అమ్మగారితో పూర్తి చేయాలి.

సాధారణంగా ఏ కొత్త మొగుడూ 'చప్ సినిమా వద్దు. ఏమొద్దు' అని భార్యను గుంజుకుపోడు. కొని తీరతాడు.

వాళ్ళనా పంపించేసే కొత్త జంటకు వేట.

అయితే పాటించవలసిన నియమాలు కొన్ని వున్నాయి. ఎప్పుడూ అమ్మాయిలకు టికట్లు అమ్మకూడదు. ఎందుకంటె వాళ్ళెంత చదువుకున్నవారైనా డబ్బుల దగ్గర వెనుకంజ వేస్తారు. అంతా విని 'వద్దు లెండి' అని మొహం మీద కుండ బద్దలు కొట్టినట్టు చెప్పి మరీ పోతారు. ఇలా అయినా నయమే. కొందరు సరిగ్గా డబ్బులు తెచ్చుకుంటూర. ఇంకా మాట్లాడితే ఒకటి రెండు పైసలు తక్కువ కూడా.

మొదట్లో కొందరి దగ్గర నేనిలాగే నష్టపోయాను.

ఇద్దరం సినిమాహాలు దగ్గర కొచ్చాము. కాని మేము వెళ్ళేసరికే అక్కడ 'క్యూ' పెరిగిపోయింది. టికట్లమీద ఆశ వదులుకున్నాము ఐనా కాసేపు అమ్మాయిలనైనా చూడొచ్చు కదాని 'క్యూ'లో నిల్చున్నాము టిక్కట్లు ఇవ్వటం మొదలెట్టారు. మాముందు వాడికి కూడ టికట్టు దొరికింది. విజయగర్వంతో క్యూ నుంచి వెళ్ళినందుకు అభినందించు

కొంటూ కౌంటరులో చెయ్యి పెట్టాను.

లోపల చెయ్యి పెట్టంగానే టప్పున తలుపులు దించేసాడు.

కెవ్వుమన్నాను వాడు తలుపులు తెరచి 'సారీ' అంటూ చెయ్యి బయటకుతోసి మళ్లీ తలుపేసుకొన్నాడు.

థియేటరు బయట కొచ్చేస్తూంటే చాలమంది కొత్తజంటలు అప్పుడే రిక్షాలు దిగుతూ కన్పించారు. ప్రాణం ఉసూరు మంది. ముందొచ్చుంటే ఎంత లాభంగా వుండేది.

అక్కడనుంచి పార్కులోకొచ్చి కూర్చున్నాము. ఇంటర్వ్యూ ఆఫీసు ఎక్కడో కనుక్కున్నాను! వాడిని కూడా సాయం రమ్మన్నాను. కొంచెంసేపు తిరిగేసి ఇంటి కొచ్చేసాను.

ఆ రాత్రి మా అన్నయ్య ఇంటర్వ్యూలోని మెలకువలు కొన్ని బోధించాడు. పొద్దునలేచి ట్రిమ్ముగా తయారయ్యాను. ఒకటికి రెండుసార్లు ఆంజనేయ దండకం పఠించి మంచిశకునం చూసుకొని బయలు దేరాను.

దారిలో భాస్కరమూర్తి కలిసాడు. వాడు మరికొన్ని నీతులు, జాగ్రత్తలు వల్లించాడు. ఇంటర్వ్యూ జరిగే ఆఫీసు దాక వాడు తోడు వచ్చాను.

నిరుద్యోగికష్టాలు..

లోపలకెళ్లాను. ఆవేళ ఇంటర్వ్యూ కొచ్చిన అభ్యర్థుల సంఖ్య బాగానే వుంది. పదిమంది అమ్మాయిలు. పదిమంది అబ్బాయిలు.

ప్రతిఒకడు మిగతాందరిని శత్రువుల కింద చూస్తున్నాడు. నేనుమటుకు తొమ్మిదిమంది మగవాళ్లను తప్పించి మిగతందరిని అభిమానంగానే చూస్తున్నాను.

అందులో ఒకమ్మాయి ఆధునికంగా అలంకరించుకుంది. చాలా బాగుంది. నేనే ఇంటర్వ్యూ బోర్డులో మెంబరయి వుంటే ఈ అమ్మాయినే ఎన్నిక చేస్తాను.


మరుక్షణంలోనే నా తప్పు తెలిసొచ్చింది.

'ఛీ, ఛీ ఇదా ఇంటర్వ్యూకు వచ్చే టప్పుడు చేసుకోవలసిన అలంకరణ. ఆఫీసు పరువూ మర్యాదా మంట కలిసిపోదూ.

'నేనే ఇంటర్వ్యూలో మెంబరయి తేనే చస్తే ఇలాటమ్మాయిలకు ఉద్యోగా లివ్వను.'

నా వాదన నాకెంతో నచ్చింది.

ఇంతలో కాకీ టోపీ వాడొచ్చి 'అపర్ణ ఎవరండీ ?' అన్నాడు.



ఆ ఆధునిక యువతి లేచి ఒళ్లంతా వూపుకుంటూ లోపల కెళ్లింది. పది నిముషాలయింది.

ఆ అమ్మాయి రాలేదుకానీ మళ్లీ ప్యూన్ వచ్చేసి ఈసారి 'నరసింహంగారూ ...నరసింహంగారూ...' అని పిల్చాడు.

అందరికళ్లు నరసింహంవేపు తిరిగాయి.

నరసింహం లేచి పిల్లిలా లోపల కెళ్లాడు.

మరో పదినిముషాలకి ప్యూన్ వచ్చి ఇంకోణ్ని పిలిచాడు. దీనినిబట్టి ఇంటర్వ్యూ అయిపోయిన వాళ్లందరినీ అటునుంచటే తరిమేస్తున్నారని అర్థమయింది.

ఇంకొంత మందికి పిలుపులొచ్చాయి. కొంచెం సేపటికి ప్యూన్వచ్చి 'నిత్యానందంగారూ...నిత్యానందంగారెవరండీ' అనడిగాడు, అందరినీ కలియచూస్తూ.

నా మొహం చూస్తే కనిపెట్టలేడూ అనుకుంటూ,

ఒకచేత్తో గుండెను, రెండోచేత్తో సర్టిఫికెట్లను పట్టుకొని లోపలకి నడిచాను.

లోపల ఆకలిగొన్న పులుల్లా ఇద్దరు కళ్లద్దాలవాళ్లు ఒక బుర్రమీసాలాయన, ఒక బట్టతలాయన వున్నారు.

'మీరేనా నిత్యానందం అంటే?' అనడిగాడు బుర్రమీసాలు.

'అవునండీ' అన్నాను, ఫైలు టేబిలు మీద పెట్టుతూ.

బట్టతలాయన కూర్చో మన్నాడు.

ఎలాగయినా పెద్దమనిషి తరహా వేరు కూర్చున్నాను.

'బియ్యేస్సీలో మీ సబ్జక్ట్సు ఏమి టన్నారు' అన్నాడు కళ్లద్దాలు.

నేనేమీ అనలేదే. బహుశా ఈయన చెవిటి వాడయుండొచ్చు. కప్పిపుచ్చుకోడానికే అడుగుతున్నాడని,

'ఎమ్. పి. సి.' అని గట్టిగా అరిచాను.

ఉలిక్కి పడ్డాడు.

'నాకేం చెవుడులేదు' అని గుర్రు మన్నాడు.

నా అంచనా తప్పయి పోయినందుకు నాలిక కరచు కున్నాను.

'న్యూటన్ లాస్ ఏమిటో చెప్పగలరా ?' ప్రశ్న.

కోసంగా వున్నవాళ్లెప్పుడూ పొంక

తిరుగుడుగానె ప్రశ్నలేస్తారు. భాస్కర మూర్తి ఇచ్చిన సలహా గుర్తుకొచ్చింది.

న్యూటన్ కొచ్చిన నష్టమేమిటో వాకెంతకూ బుర్రకు తట్టలేదు.

బుర్ర అడ్డంగా వూపాను.

'రిలటివిటీ గురించి కొంచెం చెప్పండి' మళ్ళీ ఆ శాస్త్రియే.

ఈసారి జవాబుకు బదులు ఇంట్లో ఔడ్డింగ్ దారాలు ఎక్కడ పెట్టేసానాని ఆలోచించాను.

బుర్ర మీసాలాయన అందుకున్నాడు. 'మీరేం ఆటలు ఆడేవారు?'

'అన్ని ఆటలు ఆడాను' అన్నాను.

వాడు అనుమానంగా, అర్థం కానట్టుగా చూసాడు.

అప్పటికి కాని నేను ఎంత మర్మగర్భంగా మాటాడిందీ తెలియలేదు.

వాడు కొన్ని ప్రశ్నలేసాడు. నేను టకీ టకీమంటూ ఇలా జవాబులిచ్చాను.

'ఆషెష్ అంటే?'

'బూడిద.'

'రబ్బరంటే?'

'పెన్సిల్ గీతలను తుడిచేది.'

'వాలీ అంటే?'

డిటెక్టివ్ అని చెప్పడమా లేకపోతే సుగ్రీవుడన్నని చెప్పటమాని కాసేపు తటపటాయించాను.

ఇంతలోకే ఇంకో ప్రశ్న అందుకున్నాడు.

'జ్యూసంటే ఆట మధ్య మధ్యలో ఇచ్చే డ్రింకు. ఇది నిమ్మకాయ జ్యూసయినా అయుండొచ్చు లేకపోతే ఆరంజయినా అయి వుండవచ్చు'

'జ్యూస్ కాదండీ, డ్యూస్ ... డ్యూస్ టెన్నిస్‌లోది'

అందరూ ఒక్కసారి గొల్లుమని నవ్వారు.

పది నిముషాలసేపు నవ్వుతూనే వున్నారు.

నాకేం పాలుపోక కాసేపు తలతో పేలు వెతుక్కున్నాను.

ఆఖరకు ఓ నాలుగు కళ్ళ మనిషి నవ్వు నుంచి తేరుకుని 'పోనీ అభిజ్ఞాన శాకుంతలం ఎవరు వ్రాసారు?' అనడిగాడు.

'కాళిదాసు' సునాయాసంగా చెప్పేసాను.

కాళిదాసు నాకింత బాగా గుర్తుండటానికి కారణం ఆయన కూతురు శకుంతల మా పక్కింటమ్మాయి కావటమే.

తర్వాత బయటకొచ్చేసాను. సాధారణంగా ఇంటర్వ్యూలలో అభ్యర్థి తప్పు చెప్పేదాక వుంచి బయటకు పంపుతారు. నా విషయంలో ఇది తారుమారయిందన్న సంగతి కొంతకాలానికిగాని తెలియలేదు.

ఇంటర్వ్యూలో నాకు అసంతృప్తి కలిగించిన విషయం ఎవరూ సినిమాలను గురించి ప్రస్తావించకపోవటం.

బయటకి భాస్కరమూర్తి కాచుకుని వున్నాడు.

'ఎలా చేసావురా' అనడిగాడు చూసి.

'బ్రహ్మాండం బద్దలయిందనుకో. అన్ని ప్రశ్నలు దంచి పారేసాను. హోటలుకు పోదాం పద.'

ఇద్దరం ఓ పెద్ద హోటలులోకి దూరాము.

తిన్నగా ఫామిలీ సెక్షనులోకి ప్రవేశించాము. హోటల్స్‌లో సాధారణంగా రెండు రకాలుగా బిల్లులు ఎగ్గొట్టొచ్చు.

ఒక పద్ధతి. దీనిని ముఖ్యంగా భావి నిరుద్యోగులు అంటే విద్యార్థులు, చిన్న సైజు ఉద్యోగులు ఆచరిస్తారు.

ఒక టేబిలుదగ్గర కూర్చుని సుష్టుగా తిని, చేయి కడుగుకున్నతర్వాత పక్క టేబిలు దగ్గర కాఫీ మటుకు త్రాగి దాని బిల్లు మాత్రం యిచ్చేయటం.

రెండవ పద్ధతి. ఇప్పుడు మేము ఆచరించేది. అయితే ఎలా ఎగ్గొటటం? అబ్బే చాలా సులభమండీ.

సుష్టుగా తిని బిల్లు తీసుకోండి. తరువాత బయటకు హుందాగా నడచి రండి. మేనేజరు లేక ప్రోప్రయిటర్ బల్లదగ్గరకు వచ్చినప్పుడు వెనక్కి తిరిగి,

'సరళా బిల్లు నీదగ్గరే వుందికదూ.' అని నింపాదిగా బయటకొచ్చి అక్కడ నుంచి పరుగుడు పందెం మొదలెట్టాలి. ప్రొప్రయిటర్ ఆ సరళకోసం చూస్తూనే వుంటాడు పాపం.

నిరుద్యోగ షాలు...

నిరుద్యోగులం కాబట్టి ఫామిలీ రూములో కెళ్ళాము. అక్కడ రెండు రెండు జడలు ఒక మగలుంగీ రెండు ఆడ లుంగీలు వున్నారు.

వాళ్లను చూడంగానే రెట్టించిన ఉత్సాహంతో ఒకేసారి మూడు రకాల స్వీట్లుకు ఆర్డరిచ్చాను.

తరువాత వాడి కిష్టమయిన మసాలా దోశ నా కిష్టమయిన రవ్వ దోశలు కానిచ్చాము.

బోర్నవిటాకు ఆర్డరిచ్చాను.

బోర్నవిటాలు బిల్లు తెచ్చి పెట్టాడు సర్వారావు. బిల్లు చూసి తలెత్తేసరికి గుండె ఆగినంత పనయింది.

తల తిరిగిపోయింది. ఖాళీగా వున్న పర్సును తలచుకొని కాదు ఎదురుగా ఖాళీగా వున్న కుర్చీలను చూసి.

ఎప్పుడు వెళ్లిపోయారో ఏమో. తినే సారస్యంలో గమనించనే లేదు.

మూర్తి మెల్లగా నవ్వుతున్నాడు. వాడి పళ్లమధ్య వున్న సొపరును లాగి కుర్చీలవేపు చూపించాను.

వాడు గతుక్కుమన్నాడు. ఈ పరిస్థితిని ఎలా ఆదుకోవాలో ఎంత ఆలోచించినా అర్థం కాలేదు.

'ఇప్పు డెలాగా?' గొంతులో ఏడుపు జీర.

'ఒక్కటే మార్గం'

'ఏమిటి!' ఆశగా చూసాడు.

'నువ్వు పప్పురుబ్బు. నేను గ్లాసులూ, పళ్లాలు కడిగేస్తాను' ఈ మాటలను పూర్తిచేయకముందే కళ్లు తేలేసి కింద పడిపోయాడు మూర్తి.

గుండె జారుమంది. వాడు పడిపోయినందుకు కాదు. వాడి పనంతా నా నెత్తిమీద పడుతుందేమో నన్న భయంతో రెండు మూడు మార్లు కదిపి చూసాను. కదల్లేదు. శ్వాశ ఆడుతుందేమో చూసాను. అమ్మయ్య బతికే వున్నాడు.

ఈ లోపల ప్రొప్రయిటరు సర్వర్లు అందరూ పరిగెత్తుకొచ్చేసారు. ఓ ఇద్దరు సర్వర్లు రెండు టేబుళ్లను దగ్గరకు లాగి మూర్తిని దానిపై పడుకోబెట్టారు.

'వెంటనే హాస్పిటల్‌కి తీసుకెళ్ళాలి. అప్పుడప్పుడు ఇలాగే వస్తూంటుంది. పైన ఈ తిండీ.' తప్పించుకో చూసాను.

'లాభం లేదు. మీరు వెళ్లటానికి వీల్లేదు.' అని అక్కడున్న సర్వర్లందరినీ పొమ్మన్నాడు.

నా పై ప్రాణాలు పైనే ఎగిరి పోయాయి.

ప్రొప్రయిటరు నా దగ్గరకొచ్చి చేతులు పట్టుకొని, 'ఎందుకొచ్చిన గొడవ చెప్పండి. పదిరోజుల క్రితం నానబోసిన పప్పు రుబ్బటానికి ఇవ్వాళిటికిగాని మనిషి దొరక లేదు...ఈ పది మీ దగ్గరుంచండి.' అంటూ జేబులోకి దిగాడు.

'అబ్బే అదేం కుదర్దు. ఈ కేసు ఇక్కడ తేలాల్సిందే. పెళ్ల బాబాయి ఒకడు ఫుడ్ ఇన్స్పెక్టరు. పిలిపిస్తాను' బెట్టు చూపించాను, ఇదే సమయం దొరికింది కదాని.

'ఈ పాతిక వుంచండి సార్. ఇక వూరుకోండి సార్' అన్నాడు బతిమలాడుతూ.

'సరే' ఒప్పుకున్నాను.

మూర్తి కాళ్ళుచేతులు కొట్టుకోవటం మొదలెట్టాడు.

వాడి కాళ్లు వచ్చి నా నడుముకు పిడిగేలా తగిలినయి. తూలిపడ్డాను.

ప్రొప్రయిటరు సర్వర్లను పిలిచి కాళ్ళు గట్టిగా పట్టుకోమన్నాడు. డబ్బులు తీసుకుంటూంటే మళ్లీ ఈసారు చేతులు డొక్కలో తగిలినయ్.

పరిస్థితి విషమిస్తుందని వెంటనే హాస్పిటల్‌కు రిక్షా మాట్లాడాడు.

కొంచెంసేపటికి కాళ్ళు చేతులు కొట్టుకోవటం మానాడు.

రిక్షా ఎక్కించి నేను గట్టిగా పట్టుకున్నాను.

రిక్షా మలుపు దాటంగానే 'నీకు బుద్ధుందా' అంటూ విరుచుకుపడ్డాడు మూర్తి.

చచ్చిన మనిషి లేచి మాటాడినా నేనంత అదిరిపడుండేవాడినికాను. 'ఏమిటిందాక అలా పడిపోయావ్. ఇప్పుడెలావుంది?' ఆదుర్దాగా అడిగాను.

'రాయిలా వున్నానుగాని. మరీ పాతికనా తీసుకోవటం. నేనయితేనా వంద గుంజేవాడిని' అన్నాడు కోపంగా.

'అయితే నువ్వు నిజంగా ఇందాక...'

'ఆ. అప్పుడూ బాగానే వున్నాను. అప్పుడలా వేషంవెయ్యకపోతే ఇప్పుడిద్దరం అంట్లు తోముతుండేవాళ్ళం' విడమరచి చెప్పాడు.

'పైగా రెండు మార్లు కాళ్లతో చేతులతో హెచ్చరించాను కూడా. నువ్వు గ్రహించలేదు.'

'బ్రతికించావ్. ఆ కోపంలో లేచి కూర్చుని వుంటే...'

'ఆమాత్రం నాకు తెలియదా గానీ, నువ్వంత తక్కువకు లొంగిపోవటం చూసే ఇవి తెచ్చాను' అంటూ జేబులోని స్వీట్ల కట్ట బయటకు తీసాడు.

'ఓరి పిడుగా' వాడి నభినందించాను.

తర్వాత డబ్బును సరిసమానంగా పంచుకున్నాము.

కానీ ఈ పద్ధతి క్షేమదాయకం కాదని సోదర నిరుద్యోగులకు హెచ్చరిక.

అమర్నాడే మా వూరికి తిరుగు ప్రయాణం కట్టాను.

'అప్పుడే ఎందుకు? కొన్నిరోజులాగి వెళ్లు' అన్నా డన్నయ్య.

అక్కడ ఇంటర్వ్యూ కార్డులు వస్తుంటాయి అని నచ్చచెప్పాను.

స్టేషనుకు మూర్తి వచ్చాడు.

ఆ భాస్కరుడు పన్నెండు గంటలు మాత్రమే వూళ్లో వుంటే ఈ భాస్కరుడు ఇరవైనాలుగు గంటలూ వూళ్లోనే తిరుగుతూంటాడు.

బండి ఖాళీగానే వుంది. తలుపుదగ్గరగా చోటు సంపాదించాను.

'త్వరలోనే నేను ఢిల్లీ వెళ్తున్నురా' అన్నాడు.

'అంతదూరం అప్లయి చేసావేమిటి?'

'తప్పేముంది? టు బర్డ్స్ అట్ వన్ షాట్. మనకొచ్చే ఉద్యోగంతో ఇండియానే పూర్తిగా చూడలేము. ఇంటర్వ్యూల ధర్మమాని నాలుగు పెద్ద వూర్లయినా చూసి రావచ్చు' జవాబిచ్చాడు.

'హైపు ఎగ్జామినేషన్‌కు వెళ్తావుగా ఏమయింది ?'

'ఏమవుతుంది? నెలానెలా ఆరు రూపాయలిచ్చి హైపు నేర్చుకోమనేవాళ్ళు. ఇదీ బానే వుందనుకొని ఒక నెల నేర్చుకోవటం ఇంకో నెల సినిమాలకు ఖర్చు పెట్టుకోవటం చేస్తున్నా. హఠాత్తుగా ఒక రోజు మా నాన్న 'పరీక్షకు డబ్బు కట్టాను పోయి కూర్చో' అన్నాడు. పరీక్షలో వాడేదో ఇచ్చి - పావుగంటలో కొట్టమన్నాడు. అలవాటు లేక ఆ ఖాళీల్లో వేళ్లు ఇరుక్కుపోయాయి. బయటకు లాక్కునేసరికి పావు గంటయిపోయింది' అన్నాడు నవ్వుతూ.

ఈ పెద్దవాళ్లమీద ఒక్కొరగాని కోపం వచ్చింది. పార్లమెంటులో ఇన్ని బిల్లులు ప్రవేశపెడుతున్నారు కదా. వాటిలో నిరుద్యోగులకు కూడా కొన్ని సదుపాయాలుండేలా బిల్లు ప్రవేశపెట్టాలి.

ఒకటి. నిరుద్యోగ సంఘాలను ప్రభుత్వం వెంటనే గుర్తించాలి.

రెండు. సంఘంలో ముఖ్యంగా ఇండ్లలో వీరికి గౌరవ ప్రపత్తులు వుండేలా శాసనం ఒకటి చేయాలి.

మూడు. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి కార్డు చూపించిన ప్రతివారికి సినిమాల్లో, బస్సుల్లో, రైళ్లలో ప్రయాణం ఉచితం చేయాలి. నాలుగవది ఉద్యోగాలకు వయసు పరిమితి ముప్పయికి పెంచటం...ఇంతలో చెవులు గింగిర్లెత్తేలా గార్డు విజిలేసుకుంటూ వెళ్లాడు. మూర్తికి కనబడేదాక చెయ్యూపి లోపలకొచ్చి కూర్చున్నాను. బండి మావూరి 'ఔటర్'లో ఆగుతే బాగుండును.

తరువాత వచ్చే ఇంటర్వ్యూవరకు ఎలా కాలం గడపాలో తెలియలేదు. గోళ్లవైపో మారు చూసుకున్నాను. రెండురోజుల్లో బాగానే పెరిగాయి.

కాయధాన్యములు - గుణాలూ :

గోధుమలు

గోధుమలు వేడిచేసి ఆర్పుతాయి. ఇవి మన శరీరానికి ఇతర ధాన్యాలన్నింటి కంటే ఎక్కువ బలాన్నియిస్తాయి. రక్తాన్ని వృద్ధి పొందిస్తాయి.

డైబిటీస్ కలవారికి మేలు చేస్తాయి. ఉబ్బరోగం గలవారికి, వాతరోగులకు, గాయాలు తగిలిన వారికి, అగ్నితప్తమయిన వారికి మిక్కిలి పథ్యంగా ఉంటాయి.

కాకతత్వం గలవారికి— గ్రహణి, కడుపుబ్బు, అగ్నిమాంద్యం అజీర్ణం కలుగ జేస్తాయి.

మనదేశంలో సాధారణంగా గోధుమ పిండితో పూరీలు, సుక్కారొట్టెలు, చపాతీలు, పరోటాలు, కొన్ని రకాల పిండివంటలు చేస్తుంటారు. గోధుమ నూకతో ఉప్మా, ప్రసాదం, అల్వా మొదలయినవి చేస్తారు. మరికొంత గోధుమ నూకతో అన్నం వండుకొని కొంతమంది తింటూంటారు.

గోధుమరొట్టె వేడిచేసి ఆర్పుతుంది. బలాన్నియిస్తుంది. వీర్యపుష్టి చేకూరుస్తుంది. రక్తాన్ని పెంపొందిస్తుంది. ఉబ్బరోగులకు మంచిది. శరీరంలోని నీటిని తీసివేయడానికి దోహదం చేస్తుంది. రాత్రి పిండి నానబెట్టి ప్రొద్దుట చేసిన రొట్టె మిక్కిలి ఆరోగ్యకరమైనది. పిండిని నానబెట్టకుండా కాల్చిన రొట్టె కడుపులో వాయువుని బంధిస్తుంది. గ్రహణి పట్టుకోవచ్చు.

నేతితో కాల్చిన లేక వేచిన గోధుమ పిండి వంటకం, వాత పైత్య రోగులకు హృద్రోగులకు పథ్యమయినది. వీర్యవృద్ధిని బలాన్ని చేకూరుస్తుంది. కాని ఆలస్యంగా జీర్ణమవుతుంది. పొట్టను, స్నేహనకు చెరుపు చేస్తుంది.

గోధుమ అన్నం మొదట వేడిచేసి ఆ తరువాత సమశీతోష్ణాన్ని కల్గిస్తుంది. డైబిటిస్ గల వారికిది మేలు చేస్తుంది. దేహపుష్టిని, శక్తిని యిస్తుంది. హృదయ దవుర్బల్యం గలవారికి, దగ్గు గలవారికి యిది మేలు చేస్తుంది. ఆలస్యంగా జీర్ణమవుతుంది.

గోధుమ నూకల జావ పథ్యమయినది. వర్తిదోషాన్ని, శీతపైత్యాన్ని హరిస్తుంది. బలాన్ని యిస్తుంది. అధికంగా పుచ్చుకుంటే ప్రేవులకు కీడు వాటిల్లుతుంది.

బాదంపప్పుతో చేసిన గోధుమజావ దగ్గును, కిడ్నీస్‌లోని నొప్పిని ఉపశమింప జేస్తుంది. హృదయానికి బలాన్ని యిస్తుంది. దీనిని తేనెతో కలిపి పుచ్చుకో కూడదు.

గోధుమనూక పాయసం లేదా ప్రసాదం మంచి రుచిగా ఉంటుంది. వాతపైత్యాన్ని పోగొడు తుంది. శక్తి నిస్తుంది.

గోధుమలు యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. దోసకాయ లేక ముల్లుదోసకాయ, 2. బెల్లం, 3. పంచదార, 4. గులకందు, 5. బూడిద గుమ్మడికాయరసం.

సేకరణ ఆకుండి నారాయణమూర్తి

సత్ఫలితాలనిచ్చిన కాఫీ పరిశోధన

రెండు దశాబ్దాల క్రితం దక్షిణాదిన కాఫీ పంట తీవ్ర సమస్య నొకదాన్ని ఎదుర్కొంది. నూలుపోగువంటి పురుగు ఈ పైరుకు సోకింది, దీనినే 'వేరును తొలిచే పురుగు' (రూట్ పేరసైట్ నెమటోడ్) అంటారు.

ఈ పురుగు బెడద నివారణకై మైసూరు రాష్ట్రంలో మూడు సంవత్సరాల క్రితం ఒక పరిశోధన పథకం ప్రారంభమైంది.

బాలెహొన్నూరు (చిక్కమగళూరు జిల్లా)లోని కాఫీ పరిశోధన కేంద్రానికి 1969లో ఈ పరిశోధనకై 1,81,000 రూపాయల అమెరికన్ ప్రభుత్వ గ్రాంటు లభించింది. ఈ అయిదేళ్ళ ప్రాజెక్టుకు పరిశోధన డైరెక్టరు డా. జి. ఐ. డిసూజా ఆధ్వర్యం వహిస్తున్నారు.

'క్రిమిసంహార ఔషధాలు, పురుగు మందులు సాధించలేని విజయాన్ని సాధించడం ఈ పథకం ప్రత్యేకత' అని డాక్టర్ డిసూజా అన్నారు.

పురుగు మందులవల్ల లాభంలేదని తేలిపోయింది అని డిసూజా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. అందువల్ల ఈ వేరుపురుగుకు తట్టుకొనగలిగే విధంగా కాఫీ మొక్కలను అంటు కట్టడం గూర్చి ఇప్పుడు పరిశీలన జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

'ఈ వేరుపురుగులు (నెమటోడ్స్) సోకడం గూర్చి శాస్త్రజ్ఞులకు రెండు దశాబ్దాల క్రితమే తెలిసి ఉన్నా 'వీటిని గూర్చిన పరిశోధన 1953 లోనే ప్రారంభమైందని డైరెక్టరు చెప్పారు. మొదట్లో ఈ పురుగును చంపేందుకై బి. హెచ్. సి. (బెంజీన్ హెక్సా క్లోరైడ్), పెరాతియాన్ వంటి మందులు వాడేవారు, 'అయితే ఫలితం అంతగా కనపడేది కాదు,' అని డిసూజా అన్నారు.

యు. ఎస్. ఐ డి. సహాయంతో 1969లో ప్రారంభమైన ఈ పరిశోధన పథకానికి పూర్వ పరిశోధకుల అనుభవాలు లాభించాయి

అరేబికా, రాబిస్టా అనేవి దక్షిణాదిన బహుళ ప్రచారంలో ఉన్న రెండు కాఫీ రకాలు. ఈ రాబస్టా రకం కాఫీ పైరుకు వేరును తినివేసే పురుగు సోకదని 1939లో జరిగిన పరిశోధన బట్టి తేలింది.

ఈ పరిశీలనల ఆధారంతో డాక్టర్ డిసూజా, ఆయన బృందం అంటుకట్టు పద్ధతిని అనుసరించారు. మొదట్లో, ఈ రెండు రకాల కాఫీ మొక్కలను ప్రక్క ప్రక్కనే పెంచి 'సమీప అంటుకట్టుడు' పద్ధతిని ప్రయత్నించి చూశారు. అయితే ఇది రైతులలో ప్రచారం పొందలేదు.

అయినా, 'ఈ పద్ధతి కొత్త పరిశోధనకు దారి తీసింది. అట్లా ప్రయోగాలు చేసి చేసి కడకు మొనలు చీల్చి అంటు కట్టే పద్ధతిని రూపొందించాము,' అని అన్నారాయన.

దీని ఫలితాలు ఇంతవరకు ప్రోత్సాహకరంగా ఉన్నాయని డిసూజా చెప్పారు ఈ కొత్త పద్ధతి గూర్చి రైతులకు నచ్చ చెప్పడంలో విస్తరణాధికారుల కృషి మూలంగా ఇది బహుళ ప్రచారంలోకి వచ్చిందని అన్నారయన.

దీని ఫలితంగా ఈనాడు, దక్షిణాదిలోని 3 లక్షల ఎకరాలలో కాఫీ పంట దిగుబడి 1,00,000 పైచిలుకు టన్నులకు చేరుకొన్నది – 15 ఏళ్ళ క్రితం కన్నా ఇది నాలుగింతలు ఎక్కువ,' అని డాక్టర్ డిసూజా చెప్పారు.

వేరు పురుగు సమస్య గూర్చి జరిగిన ఈ పరిశోధన 'కాఫీతోబాటు పెంచబడుతున్న నిమ్మ, ఏలకుల వంటి వాణిజ్య పైరులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోడానికి కూడా తోడ్పడింది,' అని ఆయన అన్నారు.

మరి భారతీయ కాఫీ పంట భవిష్యత్తేమిటి ?

'చాలా ఉజ్వలమైనది. మేలైన కాఫీ ఉత్పత్తిలో ఇండియా ఉన్నత స్థానంలో ఉన్నది,' అని డిసూజా నొక్కి చెప్పారు. అయితే, 'ముఖ్యంగా ఇన్‌స్టెంట్ కాఫీ రాకతో పెరుగుతున్న గిరాకీ దృష్ట్యా ఉత్పత్తిని పెంచవలసిన అవసరం ఉన్నది' ఆయన భావిస్తున్నారు.

(—యు. ఎస్. ఐ. ఎస్.)



బాలెహొన్నూర్‌లో కాఫీ మొక్కవేరుని పరిశీలిస్తున్న శ్రీ జి.ఐ. డిసూజా, సీనియర్ రీసర్చి అసిస్టెంటు శ్రీ ఎమ్. ఎస్. కుమార్‌లని చిత్రంలో చూడవచ్చు.



✱ ఆరోజు లాటరీ ఫలితాలు తెలిసిన రోజు. ప్రతిసారిలాగే ఆ దినమూ ఆఫీసులో విచార పర్వపారాయణ ముగిసింది.

'... కష్టాంలో ఉన్నవాడివి ... కనీసం నీకైనా వచ్చిఉంటే ఎంతో సంతోషించే వాళ్ళం మావా...' టీ కప్పు అందుకుంటూ అన్నాడు కమలాకరం.

'పోనీలే బాబు...ఆ మాత్రం అన్నావు... అదే చాలు—'

ఆ ఆఫీసులో పరమానందం జవానైనా —వయసులో అందరికన్నా పెద్ద. అతనంటే అందరికీ అభిమానం...పెద్ద కుటుంబీకు డని సానుభూతి. అందరూ తన్ని ఆప్యాయంగా 'మావా'— అని పిలుస్తుంటే అతనికి అనిర్వచనీయమైన ఆనందం.

'...సరే...ఇప్పుడొక విషయం చెప్తాను .. డబ్బులు పెట్టి, అప్పులు తీసుకొని గూడా టికెట్లు కొన్నా ఫలితం శూన్యం. అంచేత, అందరం చేరి కొంటే అదృష్టం ఉంటే అందరికీ వస్తుంది — లేకుంటే పెద్ద నష్టమూ ఉండదు ... ఏమంటారు?—'

'అవును మావా ... నీవన్నది చాల బాగుంది... మొన్న మా ఆయన ఆఫీసులో ఇలానే చేరి ఒక ప్రైజు సంపా..'

'నిజంగానా?'— కాషియర్ సదానందం నిర్ఘాంత పోయాడు

'...వ్వ్...ఏం...'లాభం...అందులో మా వారు చేరలేదు-' సరోజ పెదవి విరిచింది.

'అది ... అందుకే వచ్చినట్టుంది—' ఆనందంగా, సుందరంగా అన్నాడు సుబ్బారావ్ — సరోజతో సహా ఫక్కున అందరూ...నవ్వారు

—'అయితే ఇదంతా నువ్వే నిర్వహించాలి

మూశా—' మోహన్‌రావ్ అన్నాడు.

'అ... నాకెందుకు చదువురాని చచ్చి వోణ్ణి...బాబూ...అలా కూర్చుంటే ఎలా? మీరే వీటన్నిటికీ సరి—' అకౌంటెంటును చూపిస్తూ అన్నాడు.

పరమానందం ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు.

అకౌంటెంటు నిర్మల్‌రావు, కోదండం, చిదంబరం కలిసి ఓ 'కమిటీ'గా యేర్పడి 'సిండికేటు' ఆరంభించడానికి మంచి పెద్దలు చర్చించారు.

ఈ తొమ్మిది మంది పది సంవత్సరాల పైచిలుకు నుండి కలిసి పని చేస్తున్నారు. అందుకే అందరికి అంత చనువు. అకౌంటెంటునీ, జవానని అంతస్తులను వారే వాడో విస్మరించారు.

దాదాపు సాయంత్రం అయిదుగంటలవుతుండగా 'సిండికేటు కమిటీ' ఒక నిర్ణయాని కొచ్చింది.

కమిటీ ఒక్కొక్కరికి ఒక్కొక్క బాధ్యత అప్పగించింది. నిర్ణయ ప్రకారం వసూళ్ళు చేయటం మోహన్‌రావ్, టిక్కెట్లు కొనటం పరమానందం, ఆ టిక్కెట్ల నెంబర్లని కాపీచేసి అందరికీ పంచడం సరోజ వంతు.

రోజులు మెల్లగా గడిచాయి.

రేపే డ్రా రోజు—

ఆరోజు ముందు...

'ఏమోయ్...కమలాకరం ... వస్తుందంటావా...'

'వ... స్తుం ... ది — సాగతీస్తావేమిటోయ్—' సదానందం మాటల్ని విమర్శించాడు.

'ముందు ముడుపు చెల్లించాలోయ్—' అన్నాడు మోహన్‌రావు.

'మా యిల్లు రిపేరు చేయించాలోయ్'— చిదంబరం అన్నాడు.

'నావాటా 'చిట్ ఫండ్ కే'— మా అమ్మాయి రెడీగా...ఉం...ది —' కోదండం అన్నాడు.

'వచ్చినా ఏం లా...భం...' భార్యను గుర్తు తెచ్చుకుంటూ అన్నాడు సుబ్బారావ్;

'నామటుకు...మన ఏడుగురి వాటాల్లో మంచి వేసుకొని మావకూతురు లచ్చి పెళ్ళికి సహాయపడాలని, మన సరోజకు ఒక మంచి 'నెక్లెస్' చేయించాలని

ఉందిరా...ఏమంటారు?—'

ఆరుగురూ నిర్మల్‌రావ్ ప్రతిపాదనకు ఏక కంఠంగా 'అవు'—నన్నారు.

'ఛ...చాల్లేండర్రా ... నాకెందుకు?— మావకు సాయపడటం మంచిది—' సరోజ అంది సిగ్గుపడుతూ.

'నువ్వూరుకో వమ్మా...మా అందరికి ఒక్కగా నొక్క ఆడపడుచువి... ఆమాత్రం చేయకపోతే ఎలా?—'

సుబ్బారావ్ మాటలకు సరోజ కళ్ళు చెమ్మగిల్లాయి.

* * *

మర్నాడు అందరివీ షేక్స్పియర్ ముఖాల్లా తయారయ్యాయి. వీళ్ళు కొన్న టికెట్టు నెంబరు మొదటి బహుమతి పొందిన నెంబర్లకు దాదాపు పాతికవేల నెంబర్ల చేరువులో ఉంది—అది వీరి విచారానికి మరింత కారణం!

పదకొండు గంటలకల్లా టీ కలిపి తెచ్చే పరమానందం పది పైసల టీ లా తయారయ్యాడు.

ఈ పరిస్థితుల్లో అందర్నీ ఆదుకోటం తన కర్తవ్యంగా భావించింది సరోజ. వెంటనే 'లంచ్ రూం'లోనికెళ్ళి యించక్కా తొమ్మిది మందికి టీ చేసి, సాగదీసి బుజ్జగించి మరీ వచ్చింది.

ఆత్మారాముడి అరుపులకు ఆగలేకనేమో మెల్లగా 'లంచి' ముగించి దాదాపు మూడింటికి సంతాప సభ ప్రారంభించారు.

'.........................'

'× × × × × × ×'

'______________'

'మీరేమన్నా అనండి—రద్దు చేయటం నా కిష్టం లేదు—'

సరోజకు గట్టి మద్దత్తే ఇచ్చారు చిదంబరం కమలాకరం.

'అసలైనా, ఈసారినుండి అన్ని రాష్ట్రాలవి కొనటం మంచిదనిపిస్తోంది—'

మరి కాసేపటి తర్జన భర్జనంతో నిర్మల్‌రావ్ చెప్పినదానిని అంగీకరించారందరూ. కమిటీలో మార్పుండరాదని నిర్ణయించారు.

* * *

'రామేశ్వరం వెళ్ళినా శనేశ్వరం వదలదంటారు.

మరి కొన్ని డ్రాలు జరిగినా— 'ఎక్కడ ఉన్నావే గొంగళీ అంటే ... వేసిన చోటే ఉన్నానన్నట్టు —' వాళ్ళూ యథాస్థితికే వచ్చారు.

ఎప్పటిలాగే అందరికీ టీలు అందించి ధైర్యాలు చెప్పటం సరోజకు తప్ప లేదు

'...ఇదిగో చూడండర్రా ... మీరు ఈ 'సిండికేటు' మానవద్దండి — మా వారి ఆఫీసులోని 'సిండికేటు'లో ఆయన లేనప్పుడు ప్రైజు వచ్చింది – ఉన్నప్పుడు రాలేదు... బహుశా ఆయన గ్రహాలే నాకూ పట్టి ఉంటాయి. అంచేత నే తప్పుకుంటే దురదృష్టం తప్పుకోవచ్చునేమో!' — నవ్వు చెబుతూ అంది సరోజ.

సరోజ చెప్పినదానికి ఎవ్వరూ ఒప్పుకోలేదు.

అందర్నీ ఒప్పించడానికి 'విజయవాడ' సిటీ బస్సు ఎక్కి దిగినంత హైరాన పడింది సరోజ.

నిర్ణయించిన ప్రకారం మోహన్‌రావు వసూలు చేసాడు–సరోజ దగ్గర తప్ప. అన్ని రాష్ట్రాల టికెట్లు కొన్నాడు పరమానందం. సరోజ బాధ్యత కూడా అతనే నిర్వహించాలని అందరూ నిర్ణయించినందున ఆ ప్రకారం తలా ఓ ప్రతి వ్రాసి యిచ్చాడు.

* * *

ఉదయం ఆరుగంటల సమయం కావచ్చింది.

అప్పటికే 'హోటల్ మనోరమ'—ముందు —సరోజ, పరమానందం తప్ప మిగతావారు హాజరయ్యారు.

అందరి ముఖాల్లోనూ ఓ విధమైన, అనిర్వచనీయమైన ఆనందం తొణికిసలాడుతోంది.

అవును—ఓ లక్ష వచ్చిందంటే మరి మాటలా!

అప్పుడే వచ్చిన సరోజ చుట్టూ చేరి కృతజ్ఞతలు వెల్లడించారు.

తమ మాట నిలబెట్టుకుంటామని అన్నారందరూ!

పరమానందం కోసమై మరి కాసేపు చూచి ఆపై కాఫీలు ముగించారు.

ఆరున్నర దాటింది పరమానందం

రాలేదు!

'తమకు కలిగిన అదృష్టానికి సంతోషంలో ఇక్కడకు రావాలన్న సంగతి మర్చిపోయి ఉండవచ్చు...మనమే మావ ఇంటికి పోదాం రండి–' అంటూ నిర్మల్‌రావ్ దారి తీసాడు.

పరమానందం ఇంట్లోనే ఉన్నాడు.

ఒక్కసారిగా మిన్నువిరిగి పడ్డట్టు అందరూ తమ తమ కృతజ్ఞతలు చెప్పి అతని హస్తవాశిని కొనియాడారు.

అందరూ సద్దుకున్న తర్వాత అతనిలో అణగి ఉన్నదేదో పైకి ఉబికింది—

'నిర్మల్‌రావోయ్'—అని కౌగలించుకొని మరీ కన్నీరు కార్చాడు పరమానందం.

ఆనందం పట్టలేక కాబోలు అని అనుకున్నారందరూ...

'నేనేం చేసేది బాబూ' — మరి కాస్త గట్టిగా అన్నాడు.

'అసలింతకూ ఏం జరిగింది మావా'–కంగారుగా అన్నాడు కమలాకరం.

'లాటరీ వచ్చిందట గదా!—' పరమానందం గొంతు జీరబోయింది.

అందరికీ ఆశ్చర్యం—ఆపైన ఆదుర్దా కలిగింది.

'సంతోషించవలసిన ఈ సమయంలో ఇలా అంటావేమి మావా'—

'ఏం చెప్పేదమ్మా...ఎలా చెప్పమంటావమ్మా—'

'అంత చెప్పగూడనిదేముంది—'కోదండం విసుగ్గా అన్నాడు.

'చెప్పినా మీరు నమ్మరు బాబు—'

'కొంపదీసి టికెట్టు పోగొట్టుకోలేదు కదా!'—

'————————'

'మాట్లాడవేం...మాతో చెప్పడానికేం!'

'......................'

'నీకేం అపకారం జరగదులే–'

'......................'

'చెప్పు మావా–చెప్పు–'

'అసలు నేను టికెట్టు కొనలేదు–'

ఒక్క నిముషం ఎవ్వరిలోనూ చలనం లేదు.

'...కొన్న టికెట్టు పోగొట్టి అది చెప్పలేక ఇలా అంటున్నాడేమో! — అయినా టికెట్టు మనవద్దే ఉంచుకున్నట్లయితే బాగుండేది'–అని కొందరైనా అనుకోకపోలేదు. అయితేనేం అందరికి ఓ నమ్మకం ఉంది — 'పరమానందం అనవసరంగా అబద్ధం చెప్పడు—' అని.

'నే చెప్పేది నిజం...నా మాట నమ్మండి ...అసలు నేను టికెట్టు కొనలేదు—' పరమానందం ధోరణి మారలేదు.

ఇంతలో సుబ్బారావుకు ఏదో తోచినట్లుంది...గబ గబా చేతిలోని పత్రిక తీసి చూచాడు.

'...అవును...మావ చెప్పేది నిజం. లక్ష రూపాయలు 'మైసూరు'కు వచ్చింది—' పత్రికను మరోసారి నిశితంగా చూస్తూ అన్నాడు.

మరో నిముషం అంతా నిశ్శబ్దం.

'పోనీలే మావా...మనకే రావాలని ఉన్నదా యేం?...ఒకవేళ నీవు టికెట్టు కొని ఉన్నా ఈ లక్ష మాత్రం వచ్చి ఉండేవి కావు-' నిర్ధారణంగా అన్నాడు కోదండం.

'నన్నుమన్నించడం లేదు గదా!'—

'అంత మాట అనకు మావా...అయినా ఆ డబ్బంతా...'

'ఏదో యిబ్బంది గొంతు మీది కొచ్చి ఖర్చుపెట్టి ఉంటాడు ... ఫరవాలేదులే మావా...నీకే గదా ఉపయోగపడింది—' చిదంబరం అన్నాడు మామూలుగానే!

'కాదు బాబు.'

అసలే అదో విధంగా ఉన్న అందరూ అతని మాటకు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.


'అవును బాబూ ... మనం రూపాయ పెట్టి టికెట్టు కొని లక్షరూపాయల్లో వాటాకై ఏవేవో అనుకున్నాం...ఎంతెంతో ఆశపడ్డాం... గడవడానికి ఉన్నవాళ్ళమైనా ఈ వేదన ఎందుకో మనకు? నేనే యిచ్చాను సలహా కూడా!.. కష్టపడకుండా ఫలితం రావాలని భ్రమించాం—'

'అటు చూడండి లక్షల మంది శరణార్థులు తిండితిప్పలకై కాచుకొని ఉన్నారు ...అందుకే డబ్బంతా 'బంగ్లాదేశ్ శరణార్థుల నిధి'కి పంపాను—'

'ఇన్ని సార్లైనా మనకి అదృష్టం రానప్పుడు, ఈసారి మాత్రం వస్తుందనియేముంది?—అందుకే ఆ ముప్పై రూపాయలు ఇలా ఉపయోగించి — ఏవో కొన్ని నెంబర్లు మీకు వ్రాసి ఇచ్చాను—' గంభీరంగా అన్నాడు పరమానందం.

ఆ నిముషంఎవ్వరూ మాట్లాడలేదు.

'—ఇదిగో అందుకు నిదర్శనంగా ఆ నిధివారు పంపిన రసీదు —' అంటూ పరమానందం పెట్టెలో నుండి రసీదు తీసి చూపించాడు. ●



సినిమా

నాయకుని బాధ్యత

విరలాచార్య దర్శకత్వంలో కొత్త రావిని చూసే తేదీ దగ్గిరపడింది. ఈ చిత్రానికి విరలాచార్య తీసుకున్న శ్రద్ధ, శ్రమ ఆద్యంతం కనిపిస్తుంది సరికొత్త దర్శకుడిగా రూపొందారు, ఆయన.

విఠలాచార్య ప్రెస్టీజీని, కథానాయకుడు నాగేశ్వరరావు నిలబెట్టడానికి చేసిన ప్రయత్నం వృథా పోదు నాగేశ్వరరావు ముఖ్య నటుడిగానే గాక, చిత్రంయొక్క శ్రేయోభిలాషిగా వుండి తన స్వంత బాధ్యతగా యెంచి, 'బీదలపాట్లు' చిత్రాన్ని తయారు చేసారు. ఇక నటన ప్రస్తావన వస్తే, అక్కినేని మరోసారి వుత్తమ నటన్ని ప్రదర్శించారు ఈ పాత్ర ఆయన నట జీవితంలో మరొక మైలురాయి, కాగలదు మరొక ప్రధాన పాత్రను గుమ్మడి గంభీరంగా పోషించారు. కృష్ణకుమారి కనిపించేది కాస్సేపయినా, మనచేత కన్నీరు కార్పిస్తుంది మిగతా నటీనటులందరికీ ప్రాధాన్యత చాలా తక్కువ

సంగీతం అంటారా — వున్నవి నాలుగు పాటలే అయినా, అన్ని వినదగ్గవిగా వున్నాయి ఈ చిత్రానికి ఏన్ వెంకటరత్నం ఛాయాగ్రహణం పెద్ద ఎస్సెట్. డి వి. నరసరాజు కలం ప్రతి సన్నివేశానికీ నిండయిన బలంగా శోభిల్లింది. సర్వజనరంజకంగా నిర్మితమైన 'బీదలపాట్లు' చిత్రం మార్చి 24 న అన్నపూర్ణా ద్వారా విడుదలవుతుంది.

శ్రీరాముడిగా శోభన్‌బాబు

'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రంతో శోభన్‌బాబు దశ మారింది ఆ చిత్రంలో ఆయన నటన్ని అందరూ మెచ్చుకున్నారు. మొదట్లో ఆయనేం చేస్తాడులే అన్న పెద్దలే, చిత్రం చూసి బ్రహ్మాండంగా చేసాడు అని ప్రశంసించారు సాంఘికాల్లోనే గాక పౌరాణికాల్లో కూడా తన ప్రతిభ యేమిటో 'సంపూర్ణ రామాయణం'లో తెలియచేసాడు.

వాల్మీకి మహర్షి వూహించిన శ్రీరామచంద్రుడు యివ్వటికి దొరికాడు అన్నంతగా ఆ పాత్రలో లీనమై నటించారు శోభన్. రాముడికి కావలసిన విగ్రహం, హుందాతనం, ప్రశాంతవదనం, చిరు మందహాసం శోభన్‌బాబులో మూర్తీభవించి, ఆ పాత్రకు సరికొత్త రూపాన్ని యిచ్చాయి కళ ఒక తపస్సు; అది ఏ ఒక్కరికీ సొంతం కాదని శోభన్ నిరూపించారు. అక్కినేనిగారు అన్నట్లు మన 'తెలుగు పరిశ్రమకి పెద్ద హోప్ శోభన్'. మొత్తానికి 'సంచలన నాయకుడు' అన్న బిరుదానికి అర్హుడయ్యారు.

* * *

క్లిష్టమైన ఏ పాత్రకయినా, శోభన్ న్యాయం చేస్తాడు అన్న ధైర్యం చాలా మందికి వచ్చింది: శోభన్‌బాబు నట జీవితాన్ని పరీక్షించే మరొక పాత్ర ఆయనకు లభ్యమైంది. అదే సీతారామరాజు పాత్ర. ఈ చిత్రాన్ని నిర్మించే వ్యక్తి ధైర్య సాహసాలకు ప్రతిరూపమయిన డి ఎల్. నారాయణగారే. ఆయన 'సీతారామరాజు' చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించడానికి నిశ్చయించారు. ఈసారి ఆయనే డైరెక్షన్ను కూడా చేపట్టారు.

'దేవుడమ్మ'

శ్రీరమణచిత్ర ... ఇంటిగ్నేమెకల్ నిర్మి



'మానవుడు-దానవుడు'లో శోభన్‌బాబు, శారద

న్నున్న 'దేవుడమ్మ' చిత్రం యొక్క మొదటి షెడ్యూలు మార్చి 13 తో పూర్తయింది. చలం, లక్ష్మి పాల్గొన్న ఒక ముఖ్య సన్నివేశాన్ని, ఒక బృందగానాన్ని దర్శకుడు కె. వి నందనరావు చిత్రీకరించారు చలం సమర్పిస్తున్న యీ చిత్రానికి రాజశ్రీ రచయిత

* * *

'దేవుడమ్మ' షూటింగుతోబాటు, మరొక చిత్రాన్ని కూడా ప్రారంభించే ప్రయత్నాల్లో నిమగ్నమై యున్నారు. ఆ చిత్రం పేరు 'మట్టి బొమ్మలు'

శ్రీధర్ ప్రొడక్షన్స్

రాజమహేంద్రవరం వాస్తవ్యులు గిరిబాబు, సూర్యచంద్రరావులు స్థాపించిన సంస్థ శ్రీధర్ ప్రొడక్షన్స్. ఈ సంస్థ నిర్మించనున్న సాంఘికానికి కె. ఎస్ ప్రకాశరావు దర్శకుడు శోభన్‌బాబు నాయకుడు రచన్ను భమిడిపాటి, సంగీతాన్ని రమేష్ నాయుడు, నిర్మాణ నిర్వహణను కృష్ణారావు నిర్వహిస్తారని తెలుస్తోంది.

తాసిల్దారుగారి అమ్మాయికి ఫిలింఫేర్ అవార్డు!

సర్వారి త 'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రానికి ఫిలింఫేర్ అవార్డు వచ్చింది. మార్చి 24 న బొంబాయిలో బహుమతీ ప్రదానం జరుగుతుంది

యంగ్ టర్క్ ప్రొడక్షన్స్!

ఇద్దరు ప్రొడక్షన్ మేనేజర్లు కలిసి స్థాపించిన సంస్థ యిది ఇద్దరికీ 15 యేండ్ల అనుభవం వుంది యిక్కడ. వారి పేర్లు విట్టిబాబు, కె ఎం నాయుడు. ఈ సంస్థకి ఏలూరు వెంకట్రామ అండ్ కో అధినేత ఈదర వెంకట్రామయ్య అండదండలు దొరికాయి

ఇంతవరకు ఎవ్వరూ తలపెట్టని, వినూత్నమైన కథను యీ యువ నిర్మాతలు చేపట్టారు దాసరి గోపాలకృష్ణ రచన సాగిస్తున్నారు. మార్చి 24న మొదటి పాట రికార్డింగు జరుగుతుంది. షూటింగు ఏప్రిల్ నుండి వుంటుంది.


పై చిత్రంలో విజయలలిత, విజయచంద్ర నాయికానాయకులు ముఖ్య పాత్రలను రాజబాబు, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, త్యాగరాజు, రామదాసు, అర్జా జనార్దనరావు. జ్యోతిలక్ష్మి, విజయశ్రీ, జయకుమారి పోషిస్తారట ఈ చిత్రం ద్వారా ఒకరిద్దర్ని (కొత్తవాళ్ళను) పరిచయం చేస్తారట. ఈ చిత్రానికి దేవరాజ్ ఛాయను, పుహళేంది సంగీతాన్ని, వీరప్ప కూర్పును నిర్వహిస్తారు ఇంతకీ దర్శకుడు ఎవరో తెలుసా? 'పగసాధిస్తా,' 'మొనగాడొస్తున్నాడు జాగ్రత్త' చిత్రాలకు దర్శకత్వం వహించారే, ఆయనే. పేరు కె వి ఎస్. కుటుంబరావు.

*

పుహళేంది అంటే మహాదేవన్‌కి కుడిభుజం అన్నమాట సంగీత శాస్త్రంలో దిట్ట. ఆర్కెస్ట్రాను సరయిన మార్గంలో నడిపించగల నేర్పరి ఇదే ఆయనకి మొదటి అవకాశం. ఒక మంచి సంగీత దర్శకుడ్ని పరిచయం చేస్తున్న నిర్మాతలు అభినందనీయులు.

ప్రేమే దైవం

నాటి పసిడిమనసులలో 'నిన్నే తలచితినోయి, కన్నుల్లో దాచితినోయి' అంటూ



రాజబాబు సోదరి చి॥ సౌ॥ విజయలక్ష్మికుమారికి, చి॥ రామదాసుశర్మకు ఇటీవల వైభవంగా వివాహం జరిగింది. ఆ సందర్భంలో ... పుష్పమాలాల క్షతుల్ని చేస్తున్న రాజ్‌బాబుని చిత్రంలో చూడవచ్చు.

శోభన్ వేరటబడిన శారద నేటి 'మానవుడు —దానవుడు'లో 'పచ్చని మన కాపురం పాలవెలుగై, మణిదీపాల వెలుగై, కలకాలం నిలవాలి' అంటూ అతన్ని ఆరాధించింది. అతడు లేని క్షణం ఒక యుగం అనిపించింది; ఆమెకు.

సినిమా

ధనభోగాలను, ఆస్తి అంతస్తును వదలి నమ్మిన ప్రియుని దాపుకు చేరిన స్త్రీకి, వలచినవాడే వరుడైనప్పుడు, ఆ యువతి మనస్సు ఆడ తుంది, పాడుతుంది, అతనిలో అయిక్యమవుతుంది పొంగే కోరికలను భర్త సన్నిధిలో పండించుకొంటుంది ఆ స్త్రీ. అందుకే శారద కళ్ళల్లో ఆ తృప్తి, సంతోషం. శోభన్, శారదల దాంపత్యం నిత్యనూతనంగా విరాజిల్లింది. ఈ దాంపత్య జీవితం ఉష శ్రీ వారి 'మానవుడు — దానవుడు'లో కనిపిస్తుంది.

నిర్మాత చిన్నపరెడ్డి వ్రాసిన కథకు, మోదుకూరి జాన్సన్ మాటలను సమకూర్చారు. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వం, సుకదేవ్ ఛాయాగ్రహణం, అశ్వద్ధామ సంగీత సారధ్యం నిర్వహించిన 'మానవుడు—దానవుడు' త్వరలో అనిల్ ప్రభాస్ ద్వారా విడుదలవుతుంది.

మానవుడు, దానవుడుగా శోభన్‌బాబే నటించారు. ముఖ్య పాత్రలను శారద, కృష్ణకుమారి, సత్యనారాయణ, రాజబాబు పోషించారు.



హిందీతార సిమీగరేవాల్

మీకు తెలుసా?

నాగేశ్వరరావు నటించే చిత్రానికి వి. ఎస్. ఆర్ స్వామి ప్రప్రథమంగా ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. (భక్త తుకారాం)

అక్కినేనికి నాయికగాని, శృంగార ఘట్టం గాని, డ్యూయెట్‌గాని లేని సినిమా ఒకటి రాబోతూంది. అదే 'బీదల పాట్లు'.

దక్షిణభారత దేశానికి చెందిన నేటి బిజీ హిందీనటి, ఒకామె ప్రముఖ నటుడు దేవానంద్ తమ్ముడు విజయానంద్‌ను వివాహమాడబోతున్నదట!

'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రానికి ఫిలిం ఫేర్ అవార్డు వచ్చింది.

'సీమా' నాయిక సిమీగరేవాల్ తన సౌందర్యాన్ని కాపాడుకునేందుకు,సదా సర్వదా కళకళలాడుతూ వుండేందుకు ఏంచేస్తుందో మీకు తెలుసా? ల్యాక్ పెక్సా కాలమిన్‌ని ఉపయోగిస్తుందట!

అబ్బాయిగారు— అమ్మాయిగారు

డి. బి. నారాయణ నిర్మిస్తున్న మరొక వెరైటీ చిత్రమే 'అబ్బాయిగారు—అమ్మాయిగారు' ఇన్‌డోర్ షూటింగు పూర్తయింది. మార్చి 13న ఒక యుగళగీతాన్ని కృష్ణ—వాణిశ్రీల పై మహాబలిపురం, కోవలం ప్రాంతాల్లో చిత్రీకరించారు. ఆచార్య ఆత్రేయ వ్రాసిన ఆ పాటను కాస్త రుచి చూపిస్తాను.

తొలిచూపు చూసింది; అంటాడు కృష్ణ. హృదయాన్ని అని సమాధానమిస్తుంది వాణిశ్రీ. మరుచూపు వేసింది అంటాడు కృష్ణ. బంధాన్ని అంటూ క్రీగంట చూసింది వాణిశ్రీ. ఇద్దరి కళ్ళూ కలిసాయి. కళ్ళతో బాటు మనస్సులు మూగప్రేమను వ్యక్తం చేసాయి. కాస్సేపు యిద్దరి మధ్య మౌనం ఆవరించింది. ఇద్దరూ కలిసి 'పెళ్ళి చూపులే కలపాలి యిద్దరినీ—అంటూ పాడారు. ఈ పాటను

ఎస్. పి. బాలసుబ్రమణ్యం, సుశీల ఆలా పించారు. ప్రేమికుల యౌవ్వనోద్రేకం ఎలాగుంటుందో. యీ పాట చూస్తే తెలుస్తుంది. ఈ చిత్రానికి వి. రామ చంద్రరావు దర్శకుడు.

పై చిత్రంలో గీతాంజలి, పద్మనాభం, రమాప్రభ, అల్లురామలింగయ్య, సరోజ, సాక్షి రంగారావు, పుష్పకుమారి ముఖ్య పాత్రధారులు. గుమ్మడి ఒక ప్రధాన పాత్రను అతిధిగా పోషించారు. ముళ్ళపూడి కథకు మద్దిపట్ల సూరి మాటలను వ్రాసారు. సంగీతాన్ని మహదేవన్, ఛాయను వి. ఎస్. ఆర్. కృష్ణారావు నిర్వహిస్తున్నారు. శ్రీఫిలింస్ విడుదల.

వీనస్ కంబైన్స్!

'సుమంగళి, పెళ్ళికానుక, పవిత్ర బంధం' చిత్రాలను నిర్మించిన టి. గోవింద రాజన్ వీనస్ కంబైన్స్ పేరిట ఒక సాంఘి కాన్ని ప్రారంభించారు ఈస్ట్మన్ కలర్‌లో నిర్మింపబడే యీ చిత్రానికి వి. మధు సూదనరావు దర్శకుడు.

మార్చి 9 న షూటింగు విజయా స్టుడియోలో ప్రారంభమైంది. నాగేశ్వ రావు, కాంచన, బేబి సుమతి పాల్గొన్నారు. రెండు పాటలను కూడా చిత్రీక రించారు. ఒక పాటను అక్కినేని—కాంచ నలపై, మరొకదాన్ని నాగేశ్వరావు, బేబీ సుమతిపై చిత్రీకరణ చెయ్యబడింది. ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచయిత. కె. వి. మహదేవన్ సంగీతాన్ని, కృష్ణారావు కళను, సత్యం కూర్పును, సెల్వరాజ్ ఛాయను నిర్వహిస్తున్నారు.

పై చిత్రంలో నాగేశ్వ రావుకు యిద్దరు నాయికలు వున్నారు ఒక నాయిక వాణిశ్రీ, మరొక నాయిక కాంచన. సహాయపాత్రలను రాజబాబు, రమాప్రభ పోషిస్తున్నారు. ప్రతి నెలా మొదటి వారంలో షూటింగు వుంటుందట. అనిల్ పభాన్ రిలీజ్.

విశ్వభారతి ప్రొడక్షన్స్!

'శ్రీమంతుడు' చిత్రాన్ని నిర్మించిన విశ్వభారతి ప్రొడక్షన్స్ తమ ద్వితీయ చిత్రాన్ని త్వరలో ప్రారంభిస్తారు. నాగేశ్వ రావు నాయకుడు వి. మధుసూదనరావు దర్శకుడు. జి. రాధాకృష్ణమూర్తి నిర్మాత.

సినిమా డైరీ

● జయప్రద పిక్చర్స్ 'పండంటికాపురం' ఈస్ట్మన్ కలర్ చిత్రం యొక్క షూటింగు మార్చి 17న వాహినిలో ప్రారంభమైంది. పి. లక్ష్మీదీపక్ దర్శకుడు.

● అంజలీ పిక్చర్స్ కంబైన్స్ 'భక్తతుకారాం' ఈస్ట్మన్ కలర్ చిత్రం యొక్క మొదటి పాట రికార్డింగు ఉగాదినాడు జెమినిలో జరిగింది. ఆదినారాయణరావు సంగీత సారథ్యంలో ఘంటసాల పాడారు. వి. మధుసూదనరావు దర్శకుడు.

● సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్‌కి రెండు పాటలను మార్చి 16, 17 తేదుల్లో కోదండ పాణి విజయా గార్డెన్‌లో రికార్డు చేయించారు. సుశీల, బాలసుబ్రమణ్యం పాడారు. కే. హేమాంబధరరావు దర్శకుడు.

● విరల్ కంబైన్స్ వారి 'బీదల పాట్లు' చిత్రం మార్చి 24న 36 కేంద్రాల్లో అన్నపూర్ణా ద్వారా విడుదలవుతుంది. బి. విఠలాచార్య దర్శకుడు.

● రవి శంకర్ పిక్చర్స్ 'మేనకోడలు' షూటింగు మార్చి 7 నుండి 20 వరకు విక్రంలో జరిగింది. బి. ఎస్. నారాయణ దర్శకుడు.

● డి. బి. ఎస్. వారి 'అబ్బాయిగారు—అమ్మాయిగారు' అవుట్‌డోర్ షూటింగు మార్చి 13 నుండి 15 వరకు మహాబలిపురంలో జరిగింది. వి. రామచంద్రరావు దర్శకుడు.

మూడుకోట్లు నష్టం!

ఎవరికి? తమిళ చిత్ర పరిశ్రమకే. 1971లో 74 తమిళ చిత్రాలు విడుదలయ్యాయి. ఈ చిత్రాలపై ఏడుకోట్ల రూపాయల పెట్టుబడిని పెట్టించారట. విడుదలయిన చిత్రాల ద్వారా నాలుగుకోట్లు మాత్రమే వసూలయిందట. మిగతా 3 కోట్లు నష్టం వచ్చిందట. ఇదే పరిస్థితి మున్ముందు కొనసాగితే, పరిశ్రమలో

మునకరం బయుర్దేరుతుంది, అన్నారు దక్షిణ భారత ఫిలిం వాణిజ్య సంఘాధ్యక్షులు ఏ. ఎల్. శ్రీనివాసన్.

1972లో యిప్పటికి 11 చిత్రాలు విడుదలయితే, అందులో ఒక్కటి మాత్రమే నిర్మాతకి, పంపిణీదారునికి లాభాన్ని తెచ్చిపెట్టిందట. ఈ దారుణ పరిస్థితికి కారణం ఏమిటి? థియేటర్ల కొరతే

ప్రభుత్వం ప్రోత్సాహం

తమిళనాడు ప్రభుత్వం ఎక్కువ థియేటర్ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలి. అంతేగాక నిర్మాతలు, నటీనటులు, దర్శకులు, పంపిణీదారులు. యీ విపత్కర పరిస్థితి నుండి బయట పడేందుకు తగు మార్గాన్ని అన్వేషించాలి.

తమిళ మార్కెట్టుకు జరిగినట్లే, తెలుగు పరిశ్రమకి కూడా యిబ్బంది కలిగే సూచనలు కనిపిస్తున్నాయి. మన వాళ్ళు కూడా చిత్రాల విడుదల పట్ల శ్రద్ధ వహించక పోతే, మన సోదరులకు పట్టిన గతే మనకి...

విలన్‌గా హీరో!

ఆశ్చర్యపోతున్నారా! మన హీరోలే కాదు

సినిమా

లెండి. మరెవర్ని గురించి? అని మీకు తెలియాలిగా.

శివాజీగణేశన్ పేరు తెలియనివారుండరనుకుంటా. ఆయన అన్నిరకాల పాత్రలను పోషించి, మెప్పించగల సమర్థుడు.

ఆయనకి విలన్‌గా నటించాలనే కోరిక చాలకాలంగా వుందట. తన కోరిక యిప్పటికి నెరవేరింది.

శివాజీ పిక్చర్స్ నిర్మించనున్న 'తంగపతకం' చిత్రంలో ఆయన హీరోగా, విలన్‌గా నటిస్తారట.

శివాజీ పాత్రలో శివాజీ!

నాటకంలో ఏ పాత్ర ద్వారా శివాజీ పేరును సార్థక నామధేయం చేసుకున్నాడో, అదేపాత్రను తెలుగు 'భక్త తుకారాం' లో శివాజీగణేశన్ పోషించడం ఒక విశేషం. ఆయన ఫీ కొసేది, ఎవర్నో తెలుసా? నటసామ్రాట్ నాగేశ్వరరావునే.

—శ్రీనివాస్ ●

అవీ — ఇవీ...

విద్యార్థులు సమ్మెకు దిగరాదు తెలుగు మీడియంవల్ల చిక్కులు —హాస్యనట చక్రవర్తి శ్రీ అల్లు రామలింగయ్య

'మనరాష్ట్రంలో తెలుగుమీడియం ప్రవేశపెట్టటంలో చాలా చిక్కులు ఏర్పడుతాయి. అనేక సంవత్సరాలు మనదేశం ఆంగ్లేయుల పాలనలో వున్నందున ఆంగ్లభాష అలవాటయినది మనకు. తెలుగుమీడియం వలన యితర రాష్ట్రేతర ప్రాంతాలలో దీని వల్ల ఉపాధి కల్గటం సాధ్యపడదు.

గాంధీజీ అన్నట్లు విద్యార్థులు రాజకీయాలకు అతీయంగా వుండాలన్నది ఈనాటి కాలానికికాదు. జీవితానికి విద్య ఎంతో అవసరం. కోట్లాది ప్రజలను పరిపాలిస్తున్న మనదేశ ప్రధాని ఒక స్త్రీ, అందుచేత స్త్రీవిద్య ఎంతో అవసరం.

విద్యార్థులు సత్ప్రవర్తనగలవారు కావాలని వారి తల్లిదండ్రులు కోరుకుంటారు. విద్యతోపాటు, జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను విద్యార్థులు అవగాహన చేసుకోవాలి.

ప్రభుత్వ విధానాలను, శాసనాలను అమలు చేయటం కళాశాలల అధికారుల విధి. ఆ శాసనాల వల్ల విద్యార్థులకు యిబ్బందులుంటే శాంతియుత పద్ధతుల్లో ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలేగాని, తొందరపడి సమ్మెలకు దిగరాదు.

దేశంలో ఒకనాడు గుర్తించని, సినీ, నాటకరంగ కళలను కళాకారులను ప్రజలు అపారంగా గౌరవించి ఆదరిస్తున్నారు' అని శ్రీ అల్లు రామలింగయ్య అన్నారు. ఇటీవల బందరు ఆంధ్ర జాతీయ కళాశాల సంస్కృత్యుత్సవాలలో శ్రీ రామలింగయ్యను, కళాశాల అధ్యక్షులు శ్రీ భాగవతుల కుటుంబరావు పట్టుశాలువాతో సమర్పించి సత్కరించారు.

శ్రీ రామలింగయ్య ప్రేక్షకుల కోరికపై అనేక చిత్రాలలో తమ పాత్రలలోని సంఘటనలు ప్రదర్శించి సభను ఆనందాబ్ధిలో ముంచారు. ప్రారంభంలో శ్రీ ఎ.ఎస్. అవధాని శ్రీ రామలింగయ్య నాటక, సినీ, రాజకీయ, వైద్యరంగాల సేవను గురించి ప్రస్తావిస్తూ ప్రసంగించారు.

— పిడుగు రామలింగయ్య

కళావని సప్తమ వార్షికోత్సవం

జంటనగరాలలో ప్రముఖ సాంస్కృతిక సంస్థలలో ఒకటైన కళావని ఇటీవల రవీంద్ర భారతిలో సప్తమ వార్షికోత్సవం జరుపుకుంది. ఈ సభకు శ్రీ తజాముల్ హుస్సేన్‌గారు అధ్యక్షత వహించారు. కళావని తరఫున శ్రీ ఎస్. ఆర్. రావుగారు స్వాగతం చెప్పి నివేదిక సమర్పించారు. (ఒ. పి.)

*

ఇటీవల గోపీచంద్ క్లబ్లర్ అసోసియేషన్ (హెచ్. ఎ. ఎల్) వారిచే హైదరాబాదు రవీంద్ర భారతిలో 'శివకళ్యాణం' అను సాంఘికనాటకం నాటకంవిజయవంతంగా ప్రదర్శింపబడింది. (ఒ.పి.) ●



'అప్పాయిగారు — అమ్మాయిగారు'లో వాణిశ్రీ

పుస్తకాలు

నాలుగు నవలలు

1. **పరిధి పం**: 315 పేజీలు రూ. 6.
2. **ఆరని తెరలో మనిషి**: 204 పేజీలు రు. 4.50
3. **అనురాగాల హద్దులు**: 203 పేజీలు రూ. 5
4. **చివరి మజిలీ**: 107 పేజీలు రూ. 2.50

శ్రీమతి శిఖా (గంటి) వెంకట రమణ రచనలు. ప్రచురణ నవజ్యోతి పబ్లికేషన్స్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2.

మార్గదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో, కొంత మంది తమరచనలలో సుగుణాలు గల వ్యక్తులనే ప్రవేశ పెడుతారు. శ్రీమతి వెంకట రమణ అలాకాదు. లోకంలో వెలుగుకంటే, చీకటినే, మంచికంటె చెడుగునే ఎక్కువగా వాడుకుని తన నవలలను చిత్రిస్తారు. లోగడ ఆమె రచనల్ని సమీక్షించినప్పుడల్లా ఈ మాట చెబుతూనే వచ్చాం.

ఇప్పుడీ నాలుగింటిలో మొదటి రెండు నవలలూ ఆంధ్రసచిత్రవారపత్రికలో సీరియల్స్‌గా వచ్చినవే. వీటిని ఆసక్తితో చదివి, పాఠకులు ఎంతగానో ఆనందించారు. అయినా, నాలుగు కథల ఇతివృత్తాలనూ, ఒకే సారి ఏకబిగిని ఎదుట పెట్టినప్పుడు పాఠకులకు కొత్త కుతూహలం కలిగి తీరుతుంది.

* * *

1. జయ, సాంబశివం, కాళిదాసు, భారతి, నలుగురు మెడికల్ స్టూడెంట్స్. కాళిదాసు జయకు మేనత్త కొడుకు. భారతిని ప్రేమించి పెళ్లాడతాడు. జయ, సాంబశివం, చిన్నప్పట్నుంచి ప్రేమించుకున్నా, ఇంకా పెళ్లి కాలేదు.

'సొమ్నాంబాలిజమ్' అనే నిద్ర తప్పే ఉద్రేక వ్యాధి వస్తుంది జయకు. వచ్చినప్పుడు సాంబు గదిలోకి వెళుతుంది. ఫలితం గర్భవతి కావడం. ఆమెకు న్యాయం చేకూర్చాలని భారతీ కాళిదాసు కలగజేసుకుంటారు.

భారతి, జయ— ఇద్దరికీ ఒకేసారి ప్రసవ సమయం. భారతికి బిడ్డ దక్కడు. కాగా— జయకొడుకునే భారతి కొడుకుగా మభ్య పెట్టడంలో సమస్య పరిష్కార మవుతుంది.

భారతికి మళ్లీ కొడుకు.

ఈ పిల్లలద్వారా కథ మరింత పెరిగి, నిలకడ మీద నిజాలు బయట పడతాయి.

చివరికి అంతా ఒకటవుతారు.

* * *

2. కరణంగారమ్మాయి కనకదుర్గకి శోభన మయింది. కాని, ఎంతకాలానికీ ఆమెబిడ్డ తల్లి కాలేదు. కోడలు గొడ్రాలు అని తీర్మానం. ఆ జడ్జీగారి కుమారుడుకి గోవింద అనే పిల్లతో మారు మనువు.

మళ్లీ పెళ్లికాగానే కోడళ్లిద్దరూ నెలతప్పారు. నెలొక పిల్లవాణ్ణి కన్నారు. అయితే— పెద్దకోడలికి ఆయువు చెల్లింది. అందుకని బిడ్డలిద్దరినీ గోవిందే పెంచింది.

పిల్లవాడి తండ్రి జడ్జీగారు శుద్ధ శ్రోత్రియుడు. ఆయనకో విధవ చెల్లెలు. జడ్జీగారి ఆదర్శానికి విరుద్ధంగా ఆమె పునర్వివాహం చేసుకుంటుంది.

జడ్జీగారి ఆ చెడిపోయిన చెల్లెలి కూతురే గోవింద. ఆమెను చెరచిన ఆసామికొడుకే ఇప్పుడు జడ్జీ చెల్లెల్ని పెళ్లాడాడు. వెరసి ఇదంతా బీరకాయ పీచుగా తయారయింది.

జడ్జీ పెద్దమనమడు అత్తకూతుర్ని ప్రేమిస్తే, రెండో మనమడు కిరస్తాని పిల్లని కట్టుకుంటాడు. కాలం మార్పుతోపాటు జడ్జీగారూ మారక తప్పలేదు. కనక తన ఆదర్శాలన్నీ కట్టిపెట్టి, పరిస్థితులకు లొంగి, అన్నీ సరిపెట్టుకుని సర్దుకు పోతాడు.

* * *

3. రాధ వ్యక్తురాలు కావటంతో ఈ నవల ప్రారంభం. ఆమెకి కొడుకు పుట్టడంతో కథ కంచికి వెళుతుంది. ఈ రెండు శుభకార్యాలకి మధ్య మరెంతో తతంగం—

పూర్వాపరపరుడయిన భాస్కరం ఆ ఇంటి పెద్ద, చాలీచాలని ఆదాయంతో, తలకు మించిన తాపత్రయాలతో బరువు బాధ్యతలతో కుంగిపోయాడు. అటువంటి వ్యక్తికి ఆశయాలుంటే మట్టుకి విలువెక్కడ?

పెద్ద చెల్లెలు సుజాత తక్కువ కులపు శివరావ్‌ని పెళ్లాడింది. తమ్ముడు ప్రభాకరం చెడిపోయిన కామాక్షిని చేసుకున్నాడు.

ఇహ, రాధమాత్రం తీసిపోతుందా?—శివరావ్‌లో అనురాగం పెంచుకుని, విశ్వేశ్వర్ వ్యామోహంలో పడి, చివరికి రామ్మోహన్‌ని పెళ్లాడింది.

పాత కాలపు ఆచారాలు బూజు పట్టాయి. వాటిని పట్టుక్కూచుంటే లాభం లేదు. కాలమానాన్ని బట్టి మనుషులూ మారాలి, పరిస్థితులతో రాజీ పడాలి— అంటూ తెలియ జెపుతాయి ఈ నవలలో పాత్రలు.

* * *

4. వైదేహికి రాకరాక వచ్చిన ఒక్క సంబంధమూ పెళ్లిచూపులతోటే దూరమయింది. ఆమెతోకూడా పనిచేసే రాజారావు ప్రేమించబోతే, అతన్ని కాస్త చెంగనాడుకుంది. అనుకోకుండా విష్ణుమూర్తితో పరిచయం కావటం, పరిణయందాకా రావటం, వైదేహి జీవితంలో మరో మజిలీ.

ఈ మజిలీలో ఆమె పెట్టుకున్న ఎన్నెన్నో ఆశలన్నీ అడియాసలే అయినాయి. విష్ణుమూర్తి ఆమె నెంత అవలీలగా చేపట్టాడో, అంత సులువుగానూ అవసరం తీర్చుకుని చెయ్యిదాటి పోతాడు.

చివరి మజిలీలో స్నేహితురాలు సత్య అండను చేరి, ఆతరువాత మళ్లీ రాజారావు చెంతని చేరుతుంది వైదేహి.

ఆఖరికి ఆమె బతుకు ఎలా వెళ్లమారింది! అనే సమస్య ప్రశ్నార్థకంగానే ఉండిపోవటం ఈ నవల కొక ఆకర్షణ.

శ్రీమతి వెంకటరమణగారి రచనలను గుత్తగ ఒకే సంస్థ ప్రకటించడం ఒక ప్రత్యేకత. ఇందులో అందమూ ఆకర్షణా, ప్రత్యేకతా లేకపోలేదు.

—శివకుమా



2-3-72 నాడు మదరాసు సర్ త్యాగరాయ కళాల ఆంధ్రవిజ్ఞాన సమితి తరపున నాట్యావధానాలు జరిపిన శ్రీయుతులు ధారా రాధాకృష్ణమూర్తి రామనాథశాస్త్రి.

రెడ్ రివల్యూషన్, వైట్ రివల్యూషన్, గ్రీన్ రివల్యూషన్.

రెడ్ రివల్యూషన్, వైట్ రివల్యూషన్ గ్రీన్ రివల్యూషన్ పెంపొందించడంలో యువతరం— రచన— క్రొట్టగడ్డ నరసయ్య. పేజీలు 20. వెల లేదు. ప్రతులకు— కె. నరసయ్య, జనరల్ మేనేజరు నవయుగ ఫిలిమ్స్, విజయవాడ—3.

రివల్యూషన్ అనగానే యిది యేదో రక్తపాతంతో కూడిన వ్యవహారమని యెవరూ భయపడవలసిన అవసరం లేకుండా, రెడ్ రివల్యూషన్ అంటే మాంస పరిశ్రమలనీ, వైట్ రివల్యూషన్ అంటే పాలపరిశ్రమలనీ, గ్రీన్ రివల్యూషన్ అంటే వ్యవసాయం అనీ, ముఖపత్రం మీదనే రచయిత బ్రాకెట్లలో వివరించారు.

మధ్యతరగతి పరిశ్రమలను ప్రారంభించడానికి కావలసిన ఆర్థిక స్తోమత ఉన్న వ్యక్తులు మన రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. నిరుద్యోగులైన యింజనీర్లు, సాంకేతిక నిపుణులూ కూడా అధిక సంఖ్యలోనే ఉన్నారు. రాష్ట్రంలో వస్తువుల వాడకం కూడా రోజురోజుకు పెరుగుతూనే ఉంది. అయినా —

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా, చాలారాష్ట్రాల కంటె బాగా వెనుకపడిపోయింది. నాలిక గీచుకునే ప్లాస్టిక్ బద్దలు, సబ్బులు వంటి చిన్నవస్తువులను కూడా యితర రాష్ట్రాలనుంచీ మన రాష్ట్రం దిగుమతి చేసుకుంటున్నది.

ఈ పరిస్థితికి కారణం యేమిటి? రాష్ట్రంలో యేయే పరిశ్రమలను పెంపొందించడానికి అవకాశం ఉన్నది? అనే విషయాలను రచయిత ఈ కర పత్రంలో వివరించారు. ఈ కరపత్రంలోని అభిప్రాయాల్లో మతం గురించి చెప్పిన వాక్యాలను మినహాయిస్తే, మిగిలిన వాటితో యెవరైనా యేకీభవించక తప్పదు. ప్రతి ఆంధ్రుడూ తప్పక చదువవలసిన కరపత్రం యిది.

ఈ కరపత్రం తెలుగుభాషలోనే ఉన్నప్పటికీ, తెలుగుమాత్రమే తెలిసిన వారికి అర్థం కాని విధంగా యింగ్లీషు పదాలు వ్రాయబడ్డాయి. అందుచేత భాష విషయంలో రచయిత జాగ్రత్త తీసుకోవడం అవసరం.

ఇటువంటి అభిప్రాయాలు చాలా మందికి కలుగుతుంటాయి. కాని వాటిని అంతటితో వదిలివేయకుండా కరపత్ర రూపంలో అచ్చువేయించి ప్రజలకు అందిస్తున్న రచయిత పట్టుదల యువకులకు ఆదర్శప్రాయం. ప్రజలను కర్తవ్యోన్ముఖలను చేసే యిటువంటి కర పత్రాలను యింకా మనం యీ రచయితనుండి ఆశించవచ్చును.

ఫేక్ట్స్ ఎబౌట్ ఇజ్రాయిల్ (ఇంగ్లీషు)

కాయిల్ విదేశాంగ శాఖ సమాచార విభాగం చురణ. 192 పేజీలు. వెల: అమూ

పుస్తకాలు

ల్యం. ప్రాప్తిస్థానం : లేదు.

మానవతావాదం ప్రపంచ శాంతి పరిరక్షణవంటి ఆశయాల దృష్ట్యా తప్ప భారతీయులకు అరబ్ ఇజ్రాయిల్ యుద్ధాన్ని గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఉండవలసిన అవసరం లేదు. కాని భారతీయుల్లో చాలా మందికి ఆయుద్ధాన్ని గురించీ ప్రత్యేకంగా ఇజ్రాయిలు గురించీ తెలుసుకోవాలనే కుతూహలం అధికంగా ఉన్నది. దీనికి కారణం ఆ రెండు పక్షాల జనాభాలో ఉన్న తేడాయే.

కేవలం ముప్పైలక్షల జనాభా కలిగిన ఇజ్రాయిలు కోట్ల సంఖ్యలో జనాభా కలిగిన అరబ్బు దేశాలను ఓడించడం యెవరికైనా ఆశ్చర్యాన్నీ ఆదేశాన్ని గురించి తెలుసుకోవడానికి ఉత్సాహాన్నీ కలిగిస్తుంది. అటువంటి ఉత్సాహం కలిగిన వారికి అందరికీ యీ పుస్తకం చాలా ఉపయోగ కరంగా ఉంటుంది.

1970 సంవత్సరం ఆఖరుకు ఇజ్రాయిలు దేశంయొక్క జనాభా, రాజయ వ్యవస్థ, రాజకీయ పక్షాలు, వ్యవసాయం, పరిశ్రమలు, సాంస్కృతిక కార్యకలాపాలు మొదలైన వివరాలు యిందులో ఉన్నాయి.

ఆ దేశంలోని ప్రభుత్వోద్యోగుల యొక్క జీతాలు యిందులో ఒక చోట వివరించబడ్డాయి.

టైపిస్టు (3 సంవత్సరాల సీనియారిటీ) నెల జీతం 571 ఇజ్రాయిలు పౌన్లు
జూనియర్ యింజినీరు (3 సం.,,) 716
పెద్దపట్టణాల్లోని యిన్‌కమ్ టాక్సు ఆఫీసరు— (10సం..,) 1380
అసిస్టెంట్ డైరెక్టరు జనరల్ ఆఫ్ మినిస్ట్రీ (10 సం ,,) 1490
(ఒక ఇజ్రాయిలు పౌను రమారమి మనరూ.2 తో సమానం)

టైపిస్టుకు పెద్ద ఆఫీసరుకు జీతాల్లో తేడా 1:3 నిష్పత్తికంటే యెక్కువ లేదు.

మనదేశంలోని నాయకులందరూ అహోరాత్రాలు సోషలిజం సోషలిజం అని ఉద్ఘాటనలు చేస్తున్నా యిక్కడ ఉద్యోగుల జీతాల్లో తేడా చాలా ఉంది.

దీనిని బట్టి నిజమైన సోషలిజం యెక్కడ ఉన్నదో మనం గ్రహించవచ్చును.

అందంగా ముద్రించ బడిన యీ పుస్తకం వివిధ రంగాల్లో ఇజ్రాయిల్ సాధించిన అభివృద్ధి తెల్పు కోవడానికి అద్దం వంటిది.

—మహేష్

భర్తను లొంగదీసుకోవడం ఎలా?

రచన. శ్రీమతి పరిమళా సోమేశ్వర్. ప్రచురణ మనోజ్ పబ్లికేషన్సు, సిటీ కాలేజికి ఎదురుగా హైదరాబాద్—2. 84 పేజీలు. వెల. రూ.2.00

ఇది పది వ్యాసాల సారాంశం. ఈ పది వ్యాసాల్లోను, భర్తల దురాక్రమణల్ని వ్యంగ్యంగా ఎత్తి చూపిస్తూ స్త్రీలకి తమ పరిస్థితులకు పరిష్కారమంటూ కొన్ని చిట్కాలు చెప్పారు రచయిత్రి.

ప్రారంభంలో మునిమాణిక్యం నరసింహారావు గారి పుస్తకాన్ని చదివి ఆకర్షితులై ఈ వ్యాసాల్ని సృష్టించే నంటారు రచయిత్రి. ఆయనకే అంకితం ఇచ్చేరు. ముఖ్యంగా ఆధునికయుగంలో భర్తల అత్యాచారాలు చాలా ఇంపుగా వున్నాయి. నిజానికి బాగా కోపం తారస్థాయినందుకున్న ఏ భార్యామణి నోరుమూసుకు పూరుకోదు. ఒక వేళ నోరు మూసుకోవలసిన పరిస్థితే ఏర్పడితే (భర్తగారికి భయపడి) 'అత్తమీదకోపం దుత్త మీద' అన్నట్లు పాత్రలమీద పక్కనున్న పిల్లల మీద చూపించకేం చేస్తుంది!

ఇన్ని చిట్కాల్లోను వచ్చే శేషంచూస్తే పురుషుడికి తృప్తికలిగించేవే కనిపిస్తాయి. శాంతియుతంగానో రాజీ పరంగానో భర్తను లొంగదీసుకోటానికి ఆడదాన్నే దారికి రమ్మని కోరేరు రచయిత్రి. ఆనాటి సత్యభామలనుండి ఈనాటి ఎమ్మెస్సీ హోంసైన్సు అమ్మాయిల వరకు ఏదో ఒకరకమైన చిట్కాలు ప్రయోగిస్తూనే వున్నారనేది లోకవిదితం. చాలా మంది తెలీనివారికి వీరి చిట్కాలు అమృత గుళికలవుతాయి. రచనా పద్ధతిలో హాస్యం మితాయింపు చాలాయింపుగా వుంది ముగింపులో సొంపుస్తుంది. ప్రతి పురుషుడూ చదవదగినది (వరాలో రచయిత్రి కోరేరు చదివినా మరచిపొమ్మని)

—శిల్ప

మహాజ్వాల

శ్రీ మీసాల సూర్యనారాయణ రచించిన స్త్రీపాత్రలేనిసాంఘికనాటిక 'మహాజ్వాల' మాకార్యాలయం చేరింది. 56 పేజీలు గల ఈ పుస్తకం వెల 125 పైసలు. ప్రతులకి: రాజాబుక్‌స్టాల్, ఎ. పి.ఎస్. ఆర్. టి. సి. బస్‌స్టాండ్ విజయవాడ—2.

జీవరక్షా సందేశం

శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర గుప్త రచించిన జీవరక్షా సందేశం (బుర్రకథ) మా కార్యాలయం చేరింది. 40 పేజీలు గల ఈ పుస్తకం వెల ఒక రూపాయి. ప్రకాశకులు: ఆంధ్రప్రదేశ్ జీవరక్షా సంఘం, గుంటూరు—3.

యోగసాధన్

డాక్టర్ వి. ఎస్. రావు సంపాదకత్వంలో వెలువడుతున్న యోగ సాధన్ త్రైమాసపత్రిక జనవరి, ఫిబ్రవరి, మార్చి 1972 సంచిక మా కార్యాలయం చేరింది. 32 పేజీలు గల ఈ పత్రిక సంవత్సర చందా 5 రూపాయలు. వివరాలకి: సంపాదకుడు, యోగసాధన్, ఆలమూరు, తూ. గో. జిల్లా

Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty ...el, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3.
Editor ; S. Sambhu Prasad.



"బాంబే టు గోవా"లో అరుణాఇరాని

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

